ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 269 పేజీలు : 10+4 వెల : 8.00


ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

యుపిలో 50 దాటిన పోలీసులకు రిటైర్మెంట్

5లో

## పోల్ పోరు

## అధికారంలోకి రాగానే రెండు గంటల్లో కులగణన

### రాహుల్ సంచలన హామీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** దేశవ్యాప్తంగా వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఆలోపు అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి దేశవ్యాప్తంగా కుల గణనకు మద్దతుగా ప్రచారం చేస్తోంది. తాము అధికారంలోకి వస్తే కులసర్వే చేపడతామని ఇండియా కూటమి పార్టీలు హామీ ≫2



మధ్యప్రదేశ్ ధూల్‌కోట్ గ్రామంలో శనివారం సిఎం శివరాజ్‌సింగ్ ఎన్నికల డాన్స్

## కాంగ్రెస్‌కు అంతా మోడీ డైరెక్షనే..

### -అసదుద్దీన్ ఒవైసి



**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో సహా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పిన విధంగా నడుచుకుంటున్నారని మోడీ డైరెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు నడుస్తున్నారని, కాంగ్రెస్‌కు అమ్మ ఆర్‌ఎస్‌ఎస్ అని, కాంగ్రెస్, బిజెపిలు ఒక్కటే అని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసి ఘాటుగా విమర్శించారు. శుక్రవారం రాత్రి సంగారెడ్డి జిల్లా ≫2

## సీట్ల సర్దుబాటు బాధ్యత రాష్ట్ర కమిటీదే: ఏచూరి



**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు అంశం పార్టీ రాష్ట్ర కమిటీనే తుది నిర్ణయం తీసుకుంటుందని సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఏ యే స్థానాల్లో పోటీ చేయాలన్న అంశం కూడా రాష్ట్ర నాయకత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. శనివారం ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయం హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ≫2

## కామారెడ్డి కొత్త మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నాం

### -మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్28:** కామారెడ్డి కొత్త ప్లాన్‌ను రద్దు చేస్తున్నట్లు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. శనివారం ఆయనను కామారెడ్డి రైతు జేఏసీ బృందం కలిసింది. ఈ సందర్భంగా కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను వెంటనే రద్దు చేస్తున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఇప్పటికే రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేస్తున్నట్లు గతంలోనే మున్సిపల్ శాఖ తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. మరోసారి డీటీసీపీ అధికారులతో మాట్లాడిన కెటిఆర్... ప్రస్తుతం అమలులో ఉన్న పాతమాస్టర్ ప్లాన్ ప్రకారమే నడుచుకోవాలని ఆదేశించారు.

# కాంగ్రెస్‌లో కుర్చీల కొట్లాట..



### ఎమ్మెల్సీ టిక్కెట్లు అమ్ముకొంటున్నారు..

### బిజెపి డకౌట్, కాంగ్రెస్ రనౌట్.. బిఆర్ఎస్ సెంచరీ ఖాయం

### ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీష్‌రావు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ ప్రజా ఆశీర్వాద సభతో జిల్లా మొత్తం గులాబి రంగు సంతరించుకుంది, ఈ సభలో హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మన ఆదిలాబాద్ దశా దిశలు మారిపోయాయని అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ప్రతి పక్షాలు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని, వారి మాటలు ఎవరు నమ్మడానికి లేరని కాంగ్రెస్, బిజేపి, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటమి తప్పదన్నారు. కాంగ్రెస్, బిజేపి మాటలు నమ్మొద్దని, వారికి మాటలు చెప్పడం తప్ప చేతుల్లో చూపడం చేతకాదని, బిఆర్ఎస్ మాటలు చెప్పదు చేతల్లో అభివృద్ధి చూపిస్తుందని అన్నారు. తెలంగాణ నుంచి కాంగ్రెస్ బిజేపి వాళ్ల ఇక ముల్లె మూటా సదురుకోవడమే వాళ్ళ మాటలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. కాంగ్రెస్ బిజేపి సీఎం అభ్యర్థి ఎవరంటే చెప్పలేని పరిస్థితి అదే మన సీఎం ఎవరంటే ప్రతి ఒక్కరూ కేసిఆర్ అని గర్వంగా చెప్పగలుగుతాం. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా అమలుపరుస్తుందని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ అధినాయకుడు కేటీఆర్ చావు అంచుల దాకా వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంది తెలంగాణ అన్ని కోణాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం కోసమేనని మాయ మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేయడానికి కాదని వర్గాల వారికి అనువైన సంక్షేమ కార్యక్రమాలను యుద్ధ ప్రాదిపదికన చేస్తూ ≫2

# అసంతృప్తుల దారెటు?

### కాంగ్రెస్ రెండో జాబితాలో చోటు దొరకని కొందరు నేతలు పక్కచూపులు

### బిజెపిలోకి విష్ణువర్థన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి?

### వలవిసురుతున్న బిఆర్ఎస్, బిజెపి

### మరోవంక కొనసాగుతున్న బుజ్జగింపులు

**హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండో జాబితా చాలా మంది నేతలకు అసంతృప్తిని మిగిల్చింది. చాలా మంది నేతలు తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి, రెండు జాబితాలు కలిపి 100మంది అభ్యర్థులను ప్రకటించింది. రెండోవ జాబితాలో చాలా మంది నేతలకు సీట్లు రాలేదు. ఢిల్లీకి వెళ్లి తీవ్ర ప్రయత్నాలు చేసినా ఫలితం కనిపించడం లేదు. దీంతో అంసతృప్తికి లోనైన చాలా మంది నేతలు పార్టీ మారేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.కొందరు నేతలు తమ అనుచరులతో సమావేశాలను సైతంనిర్వహించారు. పలువురు నేతలు బిజెపిలోకి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా,మరికొందరు బిఆర్ఎస్ నేతలతో చర్చలు జరుపుతున్నారు. ఎల్లారెడ్డి టికెట్ ఆశించిన సుభాష్‌రెడ్డి, జుబ్లిహిల్స్ టికెట్ ఆశించిన విష్ణువర్ధన్‌రెడ్డి బిజెపిలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ 2వ జాబితాలో టికెట్ రాని వారికి బిజెపి, బిఆర్ఎస్ నేతలు మద్దతు ఇచ్చి పార్టీలోకి చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది నేతలను ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో పార్టీలలో చేర్చుకునేందుకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే టికెట్‌రాని నేతలు ఇతరపార్టీలకు వెళ్లిన ≫2



శనివారం గాంధీభవన్‌లో దాడిని పరిశీలిస్తున్న పోలీసులు

## నిరసనలు, కన్నీళ్లు

### ఖర్గేకు పలువురి రాజీనామాలు

### గాంధీభవన్‌ను ముట్టడించిన విష్ణువర్థన్ వర్గీయులు

### వినోద్ నాన్‌లోకల్ అంటూ బెల్లంపల్లి స్థానికుల ఆరోపణ

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అసమ్మతి స్వరం పెరుగుతున్నది. కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటించిన తరువాత భంగపాటుకు గురైన నాయకులు కొంత మంది కనీళ్ళు పెట్టుకుంటే మరికొంత మంది వీధుల్లోకి వచ్చి కాంగ్రెస్ జెండాలను తగులబెట్టి ఆగ్రహం ≫2

# కరెంటుపై తేల్చుకుందాం

### బస్సులో కర్ణాటక వెళ్లి పరిస్థితి ఆరా తీద్దాం

### రాష్ట్రంలో ఇప్పటి దాకా కరవు లేదు, కర్ఫ్యూ లేదు

### తెచ్చిన రుణాలతో సంపద సృష్టించాం

### ప్రజలను నమ్ముతున్నాం..

### పోల్ మేనేజ్‌మెంట్లను కాదు..

### 'మీట్ ది ప్రెస్'లో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్28:** వృద్ధిరేటులో తెలంగాణ ఐదో స్థానంలో ఉందని మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. శనివారంనాడు హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పులపాటు చేశారన్న ఆరోపణలు సరికాదన్నారు. రుణాలు తెచ్చి ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడులు పెట్టామని, సాగునీటి రంగం,మిషన్ భగీరథకు వినియోగించామన్నారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు, సంపద సృష్టించడం కోసం రుణాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడాదిలో 4.5 లక్షల మందికి ఉపాధి కల్పన జరిగితే... ఒక్క హైదరాబాద్ నుంచి 1.5లక్షల ఉద్యోగాలువచ్చాయని కెటిఆర్ వెల్లడించారు. దేశంలో మూడో వంతు ఉద్యోగాలు హైదరాబాద్‌నుంచే ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2.2 లక్షల ఉద్యోగ నియామకాలు చేపట్టామని.. ఇప్పటికే 1.32 లక్షల ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు.



శనివారం హైదరాబాద్‌లో 'మీట్ ది ప్రెస్'లో మంత్రి కెటిఆర్

మరో 90వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉందన్నారు. ప్రతీ జిల్లాకో మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. గతంలో మైగ్రేషన్‌కు పర్యాపదంగా పాలమూరు ఉంటే.. ఇప్పుడు ఇరిగేషన్‌కు పర్యాయపదంగా మార్చామన్నారు. ఐటీ,ఫార్మా, ధాన్యం ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నామని, గతేడాదిలో పోలిస్తే ఐటీ ఎగుమతులు రూ.57 వేల కోట్లు పెరిగాయని హర్షం వ్యక్తం చేశారు. నీళ్ల, నిధులు, నియామకాలకు సంపూర్ణ న్యాయం చేసినట్లు వివరించారు. అప్పులు మొత్తం సాగునీటి రంగం,మిషన్ భగీరథకు వినియోగించామని, దీనివల్ల ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడులు పెరిగాయని చెప్పారు. తాము ప్రజలను నమ్ముకున్నామని, పోల్ మేనేజ్‌మెంట్లను కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కరువు లేదు,కర్ఫ్యూ లేదన్నారు. ఏపీలో ఎలాగూ కాంగ్రెస్ పార్టీ కూప్పకూలిందని, తెలంగాణలోనైనా నాలుగు సీట్లు వస్తాయని కాంగ్రెస్ ఆరాటమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజలు 55 ఏళ్ల పాటు అవకాశం ఇచ్చారు. కేంద్రంలో బిజెపికి పదేళ్ల ≫2



## రూ.377 కోట్లకు చేరిన జప్తు డబ్బు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్28:** ఎన్నికల వేళ జరుగుతున్న మెరుపు తనిఖీల్లో భాగంగా పట్టుబడుతున్న ప్రలోభాలు,నగదు,బంగారం రోజురోజుకూ పెరుగుతోంది. ఈనెల నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.377 కోట్లకు పైగా స్వాధీనాల విలువ పెరిగింది. ఇందులో నగదు రూ.136 కోట్లు కాగా, రూ.28.84 కోట్ల విలువైనమ 90,999 లీటర్ల మద్యం, రూ.18.18 కోట్ల విలువైన మత్తపదార్థాలు,2238 కిలోల బంగారం, 1075 కిలోల వెండి, వజ్రాలు,ప్లాటినం వంటివి రూ.162కోట్ల విలువైనవిగా స్వాధీనాలు చేసుకున్నారు. ల్యాప్‌టాప్‌లు,కుక్కర్లు,క్రీడా సామాగ్రి వంటి ఉచితాల విలువ రూ.32 కోట్లుగా నమోదైంది.



శనివారం తాండూరు బస్సు యాత్రలో డికె శివకుమార్, రేవంత్ తదితరులు

## బస్సు పంపిస్తా.. కర్ణాటక రండి!

### కాంగ్రెస్ 'గ్యారెంటీ' పథకాల అమలు చూపిస్తా

### కెసిఆర్, కెటిఆర్‌కు డికె శివకుమార్ సవాల్

### తాండూరు, పరిగిలో విస్తృతంగా బస్సుయాత్ర

### బిజెపి, బిఆర్ఎస్ ఒకేతాను ముక్కలు: రేవంత్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు చూసేందుకు తెలంగాణ సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ సిద్ధమా అంటూ ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సవాలువిసిరారు. వీలు చూసుకుని వస్తే బస్సు పంపిస్తానని, దగ్గరుండి పథకాల అమలును చూపిస్తానని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తాండూరు, పరిగిలో నిర్వహించిన బస్సు యాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కలిసి వచ్చి ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పదేండ్ల క్రితం డిసెంబరు 9న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఇస్తామని ప్రకటన చేసి మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్‌కు ప్రజలే బలమని అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సర్వ జనులూ, విభాగాలు బలోపేతం అవుతాయని తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేండ్లలో ఎన్ని హామీలు ఇచ్చి, ఎన్ని విస్మరించారో గుర్తించాలని అన్నారు. బసవణ్ణ పుట్టిన కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నామని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా మే అధికారంలోకి వచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. గృహాజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్న విషయం పక్కనే ఉన్న గ్రామాలను చూసి రావాలని సూచించారు. గృహలక్ష్మీ పథకం, మహాలక్ష్మీ పథకాల ≫2

# ఆ '66' కోసం ఇంకా కసరత్తు!

**హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** బిజెపి నేతలు మూడో జాబితాపై కసరత్తును ముమ్మరం చేశారు. మరో రెండు మూడు రోజులలో ఈ జాబితాను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ జాబితాను విడుదల చేశారు. ఈ క్రమంలో వీలైనంత త్వరగా జాబితా విడుదల చేయాలంటూ రాష్ట్ర నేతలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ క్రమంలోనే రాష్ట్ర నాయకత్వం మూడో జాబితాపై కసరత్తును ముమ్మరం చేసింది. 52 మందితో మొదటి జాబితా, ఒక్క అభ్యర్థితో రెండో జాబితా విడుదల చేసింది. ఇంకా 66 స్థానాలకు ఖరారు చేయాల్సి ఉంది. జనసేనకు 10 నుంచి 12 కేటాయించాలంటూ డిమాండ్ వస్తున్న తరుణంలో ఎన్ని సీట్లు ఇవ్వాలన్న అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. శనివారం కాచిగూడాలోని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నివాసంలో ప్రకాష్ జావడేకర్, సునీల్ బన్సాల్, తరున్‌చుగ్, బండి సంజయ్, ఈటల రాజేందర్, డికె అరుణలు సమావేశం అయ్యారు. ప్రధానంగా జిహెచ్‌ఎంసి పరిధిలోని సీట్లపై చర్చ జరిగినట్లు సమాచారం. కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లలో టికెట్‌ల కోసం పోటీ ఉంది. ఒక్కో సీటు కోసం ఇద్దరి నుంచి నలుగురు పోటీ పడుతున్నారన్నారు. వారిలో గెలుపు అవకాశాలున్న అభ్యర్థి ఎవరు? ఎవరికి టికెట్ కేటాయించాలన్న అంశంపై చర్చించారు. సికింద్రాబాద్ నుంచి సారంగపాణి, బండకార్తీక రెడ్డి టికెట్‌ఆశిస్తుండగా, శేరిలింగంపల్లి నుంచి యోగానంద్‌లు టికెట్‌లు ఆశిస్తుండగా, ఈ సీట్లను పొత్తులో భాగంగా జనసేకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు కుకట్‌పల్లి, జుబ్లిహిల్స్ స్థానాల్లో నుంచి కూడా పోటీతీవ్రంగా ఉంది. ఈక్రమంలో నగరంలో గెలిచే అభ్యర్థులపై నేతలు తీవ్ర కసరత్తును చేశారు. జిహెచ్‌ఎంసి పరిధిలో గెలిచే అభ్యర్థులతో పాటు రాష్ట్రంలో జనసేకు సంబందించిన సీట్ల అంశంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రెండు రోజుల కేంద్రహోంమంత్రి అమిత్ షాతో పవన్‌కళ్యాణ్, కిషన్‌రెడ్డి భేటి అయిన సంగతి తెలిసిందే. జనసేన 20 సీట్లు అడుగుతుండగా, 10 నుంచి 12 సీట్లు ఇస్తామని హామి ఇచ్చినట్లు సమాచారం. అయితే ఏయే సీట్లు ఇవ్వాలన్న అంశంపై కూడా చర్చజరిగింది. జిహెచ్‌ఎంసి పరిధిలో ఎన్ని సీట్లు, మిగిలిన ప్రాంతాలలో సీట్లు తదితర అంశాలపై కూడా చర్చించారు. గెలిచే అవకాశం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అంతేకాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చే నేతల విషయంలో ఆచితూచి వ్యవహారించి సీట్లు కేటాయింపులు చేయాలని నిర్ణయించారు.

బిజెపిని గెలిపిస్తే బిసిని సిఎం చేస్తామన్న హోంమంత్రి అమిత్ షా ప్రకటనను మరింతా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని నిర్ణయించారు.

థర్డ్ జాబితాను కోసం తీవ్ర కసరత్తు చేస్తున్న నాయకులు ఆదివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఒక్కోస్థానానికి ఇద్దరు పేర్లతో జాబితాను తయారు చేసినట్లు తెలిసింది. జాతీయ నాయకత్వంతో చర్చించి త్వరలోనే జాబితాను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఆదివారం సాయంత్రానికి మూడవ జాబితాపై క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



### కిషన్‌రెడ్డి నివాసంలో ముఖ్యనేతల భేటీ

### బిసి నినాదంతో ముందుకు వెళ్లాలని నిర్ణయం

### నేడు ఢిల్లీకి రాష్ట్ర నేతలు

## 'మేడిగడ్డ'పై సర్కార్ దాగుడు మూతలు!

### దస్తావేజుల దాపరికంపై కేంద్ర మంత్రిత్వశాఖ అల్టిమేటం

**హైదరాబాద్, అక్టోబర్28ప్రభాతవార్త:** మేడిగడ్డ ప్రాజెక్టు బ్యారేజి పిల్లరు కుంగుబాటుపై తెలంగాణ ప్రభుత్వం జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో కూడా దాగుడుమూతలు ఆడుతోన్నది. మేడిగడ్డ బ్యారేజి పరిశీలించి వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని జాతీయ డ్యామ్‌సేఫ్టీ అథారిటిని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను ఆదేశించడంతో జాతీయ డ్యామ్ సేఫ్టీ బృందం చైర్మన్ అనిల్ జైన్ నాయకత్వంలో మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి సందర్శించింది.ఆరుగురు నిపుణులతో కూడిన కేంద్రకమిటి 20వ పిల్లర్ వద్ద పగుళ్ళకు గల కారణాలతో పాటు బ్యారేజ్ పటిష్ఠత, జరిగిన నష్టంపై కమిటీఅంచనావేసింది. ≫2



న్యూఢిల్లీలో గురువారం రోజ్‌గార్‌మేళా కార్యక్రమంలో అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్. చిత్రంలో కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి

# కాంగ్రెస్‌లో కుర్చీల కొట్లాట..

>> దేశానికి దిశ నిర్దేశం చేసే స్థాయికి బిఆర్ఎస్ పార్టీ ఎదిగిందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను చూసి ప్రతిపక్షాలకు దిమ్మ మన పార్టీ పథకాలని కాపీ కొట్టి ప్రతిపక్షాలు వాళ్ల మేనిఫెస్టోలుగా చెప్పుకు తిరుగుతున్నారు. మిషన్ భగీరథతో ప్రజల దాహార్తిని తీర్చాం. రైతుబంధుతో రైతుల కష్టాలను తీర్చారు. వృద్ధులకు వితంతువులకు అంగవైకల్యం ఉన్నవారికి పెన్షన్లు ఇచ్చి ఆదుకున్నాం. తెలంగాణ ఆడపడుచులకు ఇబ్బంది కలగకుండా కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్‌తో వారి కష్టాలను తీర్చారు. విద్యా వైద్యంలో ఎంతో పురోభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం సాధించింది. వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా జిల్లాకు మెడికల్ కాలేజీని కట్టించిన ఘనత బిఆర్ఎస్‌ది రైతు బీమా ఇచ్చి రైతులను పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, గృహలక్ష్మీ పథకం కింద మూడు లక్షల రూపాయలను దళిత బంధుతో దళితుల అభ్యున్నతి కృషి చేసిన ఘనత కేసీఆర్‌ది రాష్ట్రంలో ఇప్పటివరకు పోడు భూముల పట్టాలు లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. మిగిలిన వారికి కూడా త్వరలో ఇస్తామని హామీ ఇచ్చారు. బిజెపికి ఓటు అడిగే హక్కు లేదు ఎందుకంటే సీపీఎని అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోట్ల రూపాయలు ముడుపులు టికెట్లు సంపాదించుకున్నారు. జలాంటి వారు దోచుకోవడానికి తప్ప ప్రజా సేవకు పనికిరారు. మరోసారి బి బిఆర్‌ఎస్‌ను గెలిపించి ఆదిలాబాద్ అభివృద్ధిని నంబర్ వన్‌లో ఉంచుదాం. నిన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థుల లిస్ట్ చూశాక 100% బిఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మనమే పూర్తిస్థాయి మెజార్టీని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, మన గెలుపును ఎవరు ఆపలేరని మనం చేసిన అభివృద్ధి మనల్ని పూర్తిస్థానిలో గెలిపించి అగ్రభాగన నిలబెడుతుందని మంత్రి హరీష్ రావు అన్నారు. మరోసారి పార్టీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించేలా విజయాన్ని అందించాలని కార్యకర్తలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అంతా మోడీ డైరెక్షనే..

>> నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అసదుద్దీన్ ఒవైసి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆర్‌ఎస్ఎస్ నుంచి వచ్చాడని, తర్వాత టిడిపిని భూస్థాపితం చేసి చివరకు కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీని సైతం బిజెపికి అప్పచెబుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు బిజెపి నుంచి వచ్చిన వారేనని, వారిని ప్రధాని మోదీ కాంగ్రెస్‌లోకి పంపుతున్నారని అన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో సిఎం యోగి ప్రభుత్వం మైనార్టీలను టార్గెట్ చేసి మదర్సాలపై దాడులు నిర్వహిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీని సీఎం చేస్తానని చెప్పిన మోడి ఓబిసి, బిసి కుల గణన దేశంలో ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో బిల్లు విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి రాహుల్, అమిత్‌షాలు ఒక్కటయ్యారని విమర్శించారు. మైనార్టీలను అభివృద్ధి చేస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం... తెలంగాణలో సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా మైనార్టీలకు వేలాది కోట్లను ఖర్చు చేస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. మైనార్టీల బాల, బాలికల సంక్షేమ కోసం వందలాది గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి మైనార్టీలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా నిరుపేదలైన మైనార్టీలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో మరో మారు బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని వినతి చేశారు. గాజూ పట్టణంపై ఇజ్రాయిల్ దళాలు బాంబులు విసురుతూ మారణహోమం సృష్టిస్తున్నారని, దాడులు ఆపేందుకు ప్రధాని వెడీ ప్రత్యేక చొరవ చూపాలని ఎంపి అసదుద్దీన్ ఒవైసి వినతి చేశారు.

# అసంతృప్తుల దారెటు?

>> సంగతి తెలిసిందే. ఉప్పల్ టికెట్ ఆశించి భంగపడిన రాగిడి లక్ష్మారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. జూబ్లీహిల్స్ టికెట్ ఆశించిన టికెట్ రాకపోవడంతో నిరసన తెలుపుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి బిజెపిలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈక్రమంలో బిజెపి నేత మర్రిశశిధర్‌రెడ్డి విష్ణుతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇబ్రహీంపట్నంకు చెందిన దండె రాంరెడ్డి తన కార్యాచరణను రెండు రోజుల్లో ప్రకటిస్తానని వెల్లడించారు. మునుగోడు టికెట్ ఆశించి నిరుత్సాహపడిన చల్లమల్ల కృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తన అనుచరులతో సమావేశమైన త్వరలోనే నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మరోవైపు ఎల్లారెడ్డి టికెట్ ఆశించిన సుభాష్‌రెడ్డి నిరుత్సాహంలో ఉండగా, నాగిరెడ్డిపేట యూత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటిచుకునే ప్రయత్నం చేశారు. మరోవైపు నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించిన నిరుత్సాహంలో ఉన్న నాగం జనార్దన్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ రెండవ జాబితాతో చాలా మంది నేతలు నిరుత్సాహం ఉన్నారు. మొదటి జాబితాలో నిరుత్సాహంలో ఉన్న నేతల బుజ్జగింపులు ఇంకా కొనసాగుతూనే ఉండగా, రెండవ జాబితా కూడా తోడవ్వ డంతో చాలా మంది నేతలు పార్టీపై అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. అయితే అసంతృప్తితో ఉన్న నేతలను మాజీ మంత్రి జానారెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ అసంతృప్తులను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదు. కీలక నేతలు రెబెల్స్‌గా బరిలోకి దిగినా, ప్రత్య పార్టీలో చేరినా విజయావకాశాలు దెబ్బతింటాయని ఏఐసిసి నేతలు అంటున్నారు. అందుకే వారిని స్వయం గా పిలిపించుకుని మాట్లాడాలంటూ అగ్రనేతలకు ఏఐసిసి సూచిస్తుంది. మరోవైపు అసంతృప్తితో ఉన్న నేతలకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు గాలం వేస్తున్నాయి. వారిని పార్టీలోకి ఆహ్వానించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికంగా ప్రభావం ఉన్న నేతలతో బిఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో చర్చలు జరుపుతున్నారు. వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. మరోవైపు బిజెపి నేతలు అదే దారిలో వెళ్తున్నారు. కానీ అసంతృప్తితో ఉన్న నేతలు కారెక్కుతారా? లేదంటే కమలంలో చేరుతారా? అన్నది మరో రెండు రోజుల్లో స్పష్టత రానుంది. 2వ లిస్టులో టికెట్ ఆశించిన వారిలో జడ్చర్ల/నారాయణపేట నుంచి ఎర్రశేఖర్, ఎల్లారెడ్డి నుంచి సుభాష్‌రెడ్డి, నర్సాపూర్ నుంచి గాలి అనిల్‌కుమార్, హుజూరాబాద్ నుంచి బల్మూరి వెంకట్, హుస్నాబాద్ నుంచి ప్రవీణ్‌రెడ్డి, మహబూబాబాద్ బలరాంనాయక్/బెల్లయ్యనాయక్, పాలకుర్తి నుంచి తిరుపతిరెడ్డి, జుక్కల్ నుంచి తిరుపతిరెడ్డి, జూబ్లీహిల్స్ నుంచి విష్ణువర్ధన్‌రెడ్డి, అంబర్‌పేట నుంచి నూతి శ్రీకాంత్, మెతె రోహిత్, మహేశ్వరం నుంచి పారిజాత నర్సింహారెడ్డి, దేవరకొండ రమేష్‌నాయక్, వరకాల నుంచి వెంకటరామిరెడ్డి, శేరిలింగంపల్లి నుంచి జైపాల్/రఘునాథ్‌యాదవ్, ఇబ్రహీంపట్నం దండెం రామిరెడ్డి, మునుగోడు చల్లమల్ల కృష్ణారెడ్డి, కంటోన్మెంట్ నుంచి సర్వేసత్యనారాయణ/పిడమర్తి రవిలు ఉన్నారు. కాగా కేంద్ర మాజీ మంత్రులకు కూడా ఈ సారి అవకాశం లభించలేదు. అందులో సర్వేసత్యనా రాయణ, బలరాం నాయక్‌లు ఉన్నారు.

# నిరసనలు, కన్నీళ్లు

>> వ్యక్తంచేశారు. టిక్కెట్లు రాని నాయకులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ముషీరాబాద్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పార్టీ జెండాలు ఫ్లెక్సీలు తగులబెట్టి నిరసన చేశారు. జూబ్లీహిల్స్ టికెట్ తనకే వస్తుందని భావించిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డికి కాకుండా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ టికెట్టు ఇవ్వడం గాంధీభవన్ ముట్టడికి బయలుదేరారు. గాంధీభవన్‌కు తాళం వేసి పుండటంతో జెబులలో పగులగొట్టే ప్రయత్నం చేశారు. గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. దోమలగూడలో ఆయన అనుచరులతో సమావేశమై తదనంతర కార్యచరణను ప్రకటిస్తామన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం టికెట్టు ఆశించి భంగపడిన వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు.ఆయన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసుకొని బాధతో కాంగ్రెస్ వీడుతున్నాని అన్నారు. కాంగ్రెస్ ఐటి సెల్ అధినేత మదన్‌మోహన్‌రావుకు టిక్కెట్టు ఇవ్వడం తో సుభాష్ ఆవేదన చెందారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేశారు. కూకట్‌పల్లి నుంచి టికెట్ ఆశించి భంగపడిన గొట్టిముక్కల వెంగళరావు కన్నీటి పర్యంతమైనారు, ఆయన కాంగ్రెస్‌కు రాజీనామాచేశారు, పార్టీని వీడాలంటే బాధగా వుంది,ఆసిఫాబాద్ టికెట్టు ఆశించిన మర్సుకోల సరస్వతి టికెట్టు రాలేదని కన్నీళ్లు పెట్టుకున్నారు. టిపిసిసి రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు,. డిసిసి విశ్వప్రసాద్ మోసం చేశారని దుయ్యబట్టారు. శ్యామ్ ఎలాగెలుస్తారో చూస్తా అని హెచ్చరించారు.తాను ఇంద్రవెల్లి సభకు 50లక్షల రూపాయలు ఖర్చుచేశానని గణేష్‌రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్‌లో టికెట్టు ఆశించిభంగపడిన బొర్రజ్ఞానేశ్వర్ ముదిరాజ్ వేణుగోపాల్ గౌరి సతీష్ ఐక కాంగ్రెస్‌లో కొనసాగలేమని సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు.శేరిలింగంపల్లిలో జైపాల్‌యాదవ్ పార్టీకి రాజీనామాచేస్తామని తెలిపారు.ఎల్‌బినగర్‌లో రాంమోహన్‌గౌడ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. టికెట్టు ఆశించిన మల్‌రెడ్డి రాంరెడ్డి జెక్కిడి ప్రభాకర్ రెడ్డిలు రెబెల్ గా రంగంలో దిగనున్నారు. మహేశ్వరంలో పారిజాత నర్సింహారెడ్డి నిరాశకు గురైనారు. రంగారెడ్డిలో కస్సిరెడ్డి చల్లానర్సింహారెడ్డి దేప్పభాస్కర్‌రెడ్డి ఆమరేందర్‌రెడ్డి లు ప్యారాషూట్ నేత కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఏమేరకు సహకరిస్తారనేది కష్టం. బెల్లంపల్లిలో స్థానికులకు టిక్కెట్టు ఇవ్వాలని మరోవైపు లోకల్ నాన్‌లోకల్ ఫీలింగ్ తీసుకొచ్చి సమావేశం ఆయినారు. మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్‌అబ్దుల్లా సోహైల్ రాజీనామాచేస్తూ ఏఐజీసీ కాంగ్రెస్ ను రేవంత్ రెడ్డి పంపిణీ చేసేవారి ఎనిమిది పేజీల లేఖ మల్లికార్జునఖర్గేకు రాసినారు. మునుగోడులో పాల్వాయిస్రవంతి, కృష్ణారెడ్డి టికెట్టు ఆశించి భంగపడ్డారు. వారు అనుచరులతో సమావేశమైనారు. తదుపరి కార్యచరణను ప్రకటించనున్నామని తెలిపారు.వరంగల్ పశ్చిమలో టికెట్టు ఆశించి భంగపడిన జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్‌లో యుద్ధానికి ఆయుధంతో సిద్ధంగా వున్న నాకు వినయ్ భాస్కర్‌కు మధ్యపోటీ వుంటది అని ప్రకటించారు.నాయిని రాజేందర్‌రెడ్డి ఒక బ్రోకర్ అనుచరులు తెలుపు భూములు అమ్ముకున్న నాయునికి టికెట్టు ఇచ్చారు. సర్వే సర్వే అంటూ మాట్లాడితే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీద ఏం సర్వేచేసి టికెట్టు ఇచ్చారని ఆయన నిలదీశారు.కాంగ్రెస్‌కు ఓటేయడానికి సిద్ధంగా వున్నా బోకర్లకు జోకర్లకు టికెట్టు ఇవ్వడంతో ప్రజలు పునరాలోచనలో పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ టికెట్టు ఆశించిన నియోజకవర్గాల్లో నాకు అనుచరులు వున్నారని కాంగ్రెస్‌కు మినహా ఏదైనా పార్టీకి వారి మద్దతు ఇవ్వేలా చేస్తానని శపథం చేశారు.

## సీట్ల సర్దుబాటు బాధ్యత రాష్ట్ర కమిటీదే: ఏచూరి

>> పాలస్తీనా, గాజా వ్యవహారంలో భారత ప్రభుత్వ వైఖరిని ఏచూరి ఖండించారు. ఐక్యరాజ్యసమితి వేదికలో పాలస్తీనాను ఆదుకునే వ్యవహారంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉండటం సరికాదన్నారు. భారత్ మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. భారత వైఖరిని ఖండిస్తూ రేపు మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.



మధ్యప్రదేశ్‌లోని దమోశ్ జిల్లాలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక

# కరెంటుపై తేల్చుకుందాం

>> అవకాశం ఇచ్చారు. వారికి ఏళ్ల తరబడి అవకాశం ఇచ్చినా అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధి ఆధారంగా మేము ఓట్లు అడుగుతున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని బిజెపి హామీ ఏమైంది? 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామన్నారు. ఏమైంది? అని ప్రశ్నించారు. కర్ణాటకను మోడల్‌గా కాంగ్రెస్ నేతలు చూపుతున్నారని, కర్ణాటక రైతులు రాష్ట్రానికి వచ్చి ఆందోళన చేస్తున్నారని, వారికి మేము డబ్బులు ఇచ్చి తీసుకొచ్చామని ఆరోపిస్తున్నారు. కర్ణాటకకు వెళ్లి రైతుల పరిస్థితి ఆరా తీద్దాం... సిద్ధమా? అని కెటిఆర్ సవాల్ విసిరారు. కలిసి బస్సులో వెళ్దాం కర్ణాటకలోనే కరెంట్‌పై తేల్చుకుందామన్నారు. నరేంద్రమోడీ ఓబీసీకి చెందినవారు. గత తొమ్మిదిన్నరేళ్లలో ఈ దేశంలో బీసీల పరిస్థితి మారిందా? ప్రజాస్వామ్యంలో ఒకరు ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి అయితే మొత్తం సమాజానికి మేలు జరుగుతుందని భావించడం సరికాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి జీ ఒక గిరిజన (ఎస్టీ) మహిళ, ఇది దేశంలోని ఎస్టీలు, మహిళలందరికీ ప్రయోజనం చేకూర్చిందా? అని ఆయన ప్రశ్నించారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పటి నుంచి ఓబీసీల కోసం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను బిఆర్ఎస్ లేవనెత్తిందని గుర్తు చేశారు. దీనికి సంబంధించిన తెలంగాణ శాసనసభ తీర్మానం చేసిందని, బిఆర్ఎస్ ప్లీనరీలో ఈ డిమాండ్ చేసిందని తెలిపారు. బీసీల జనాభా గణనను కేంద్రం నిర్వహించడం లేదని ఆరోపించిన కెటిఆర్... తెలంగాణ ప్రభుత్వం 2014లో నిర్వహించిన 'సమగ్ర కుటుంబ సర్వే' దృష్టా తెలంగాణ ప్రభుత్వం వద్ద లెక్కలు (బీసీ జనాభా) ఉన్నాయని తెలిపారు.

అలాగే మేడిగడ్డ బ్యారేజ్ ఘటనపై మంత్రి కెటిఆర్ స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కట్టి పదేళ్లు పూర్తయిందని, గత ఏడాది వచ్చిన అత్యధిక వరదలను బ్యారేజీ విజయవంతంగా ఎదుర్కొందని మంత్రి వివరించారు. 28లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని బ్యారేజ్ నిలబడిందని వివరించారు. బ్యారేజీకి ఎలాంటి నష్టం వాటిల్లినా రాష్ట్ర ఖజానాపై ఎలాంటి భారం ఉండదని వివరించారు. ప్రజలకు సంబంధించి ఒక్కపైసా వృధా కాదని, సంబంధిత ఏజెన్సీ వ్యయాన్ని భరించి పునరుద్ధరిస్తుందని కెటిఆర్ తెలిపారు. గతంలో పంపులు మునిగినప్పుడు ఒక్కపైసా భారం పడకుండా ఏజెన్సీనే పూర్తి చేసిందన్నారు. ఇప్పుడు కాళేశ్వరం చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందుతున్నాయని తెలిపారు.

# సర్కార్ దాగుడు మూతలు!

>> ప్రాజెక్టుకు సంబందించిన 20 వేర్వేరు డాక్యుమెంట్లను జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కోరింది. వాటిలో మూడు దస్తావేజు పత్రాలు మాత్రమే ఇచ్చారు. మరో దస్తావేజు ప్రత్నాని పాక్షికంగానే తెలంగాణ ప్రభుత్వం అందించింది. దస్తావేజు పత్రాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖతో కూడా దాపరికంగా వ్యవహరిస్తుండటంతో తీవ్రంగా హెచ్చరికలు జారీచేశారు. ఆదివారంలోగా దస్తావేజులు ఇవ్వాలని లేదంటే అవి లేవని భావిస్తామని తదుపరి తీవ్రచర్యలు చేపడుతామని రాతపూర్వకంగా హెచ్చరిస్తూ మెమో జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు ఘటన వెలుగులోకి రాగానే ఈనెల 23 నుంచి 26వరకు జాతీయన డ్యామ్ భద్రతా కేంద్రకమిటి ప్రాజెక్టును సందర్శించారు. సందర్శన సమయంలో తెలంగాణ ప్రభుత్వం సమాచార ఇవ్వడంలో పూర్తిగా సహకరించకపోవడంతో వారు అసంతృప్తిని వ్యక్తంచేశారు. తెలంగాణ ఇచ్చిన అరకొర సమాచారంతో మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు కారణాలు సంరక్షణకు తీసుకోవాల్సిన విధానాలను మదింపు చేయలేమని నిపుణులు గట్టిగా ఇక్కడి అధికారులకు తలంటూ పోశారు. అయినా దాపరిక ధోరణి వీడలేదు.

ఇక రాష్ట్రప్రభుత్వంకు జాతీయ డ్యామ్ భద్రతా అథారిటి తాము కోరిన సమాచారం వవెంటే ఇవ్వాలని అది కూడా మేం తిరుగు ప్రయాణం అయ్యేలోగా ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో ఏలాంటి లోపాలు లేవని తెలంగాణ నీటిపారుదల శాఖ జనరల్ ఈఎన్‌సి మురళీధరన్ చెపుతున్నారు. ఏడోబ్లాక్‌లో ఏర్పడన సమస్యవల్ల సెంటర పియర్ కుంగిందని ఇనుక మేటలు కొట్టుకొని ఎపోవడంతో ఇది జరిగి వుండవచ్చని ఆయన అన్నారు. వరద తగ్గినాక కాపర్ డ్యామ్ కట్టి సమగ్ర పరిశీలన చేస్తామని అంటున్నారు. క్వాల్టీ ఆఫ్ సాండ్, క్వాల్టీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అనుమతులు వున్నాయన ఆయన పేర్కొన్నారు. బ్యారేజిలలో ఏలాంటి నాణ్యతా లోపంలేదని మురళీధర్ కితాబు ఇస్తూ ధృవీకరణ చేస్తున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:28/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 573546
2nd Prize Rs.7000/- 31513
3rd Prize Rs.3500/-
04452 22289 56426 59757 61518
69376 72587 74998 75043 83576
4th Prize Rs.200/-
1703 2357 2390 3744 4505 5173 6450
7706 9364 9714
5th Prize Rs.100/-
0117 3843 4209 4859 5386 5832 6326
7304 8566 9476
6th Prize Rs.50/-
0188 1341 2280 4749 6471 7457 9395
0467 1425 2312 4779 6571 7569 9505
0478 1593 2539 4996 6718 7635 9599
0645 1665 2677 5049 6823 7661 9679
0697 1706 3003 5177 7035 7684 9785
0747 1716 3023 5248 7037 7745 9826
0793 1723 3044 5573 7047 7856 9832
0818 1758 3160 5641 7106 7962 9844
0876 2045 3235 5699 7114 8277 9859
0891 2090 3514 5822 7134 8406 9867
0925 2091 3575 5917 7183 8561
1122 2144 3994 5950 7254 8673
1137 2184 4254 6057 7301 8860
1168 2185 4596 6398 7316 8876
1202 2267 4693 6442 7414 9195

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 786279
2nd Prize Rs.7000/- 35418
3rd Prize Rs.3500/-
16629 23003 31619 59340 60902
61731 72212 75192 94519 96968
4th Prize Rs.200/-
1356 1642 1753 2361 3782 4789 5036
5269 7260 9052
5th Prize Rs.100/-
0795 1058 2358 4178 5158 6526 8315
8842 9068 9446
6th Prize Rs.50/-
0002 1552 2591 4041 4931 7297 9061
0327 1667 2732 4146 5509 7367 9146
0343 1813 2931 4147 5590 7389 9339
0514 1829 3000 4270 5659 7426 9565
0520 1909 3126 4288 5736 7477 9622
0642 1967 3203 4309 5847 7715 9751
0856 1968 3256 4337 5963 8078 9755
0997 2054 3287 4395 6177 8101 9804
1011 2122 3423 4513 6337 8335 9897
1048 2223 3531 4549 6441 8529 9934
1203 2229 3596 4577 6575 8547
1235 2365 3809 4629 6617 8707
1286 2379 3997 4645 6682 8724
1360 2409 3999 4680 6701 8873
1409 2417 4017 4829 6970 8964

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:28/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 539892
2nd Prize Rs.7000/- 99278
3rd Prize Rs.3500/-
05995 12692 14845 19305 23260
43765 50135 50936 70041 75208
4th Prize Rs.200/-
0138 1161 3247 4525 4526 5221 6594
7757 9093 9715
5th Prize Rs.100/-
1532 1777 1967 2737 3582 4667 4789
6255 6517 9833
6th Prize Rs.50/-
0012 1265 2382 4130 6310 7664 8789
0120 1308 2414 4354 6312 7789 8976
0346 1362 2459 4651 6457 7864 9098
0422 1407 2549 5173 6519 7911 9193
0459 1549 2664 5190 6662 7951 9308
0486 1556 2749 5275 6732 8151 9367
0516 1574 2750 5500 6836 8184 9435
0701 1621 2995 5522 6960 8260 9670
0755 1901 3268 6027 7037 8264 9841
0852 1931 3327 6126 7061 8403 9957
0962 1952 3411 6137 7205 8434
0969 1972 3604 6171 7210 8436
1063 2084 3834 6198 7367 8558
1081 2108 3842 6231 7378 8646
1221 2206 3934 6275 7394 8731

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 726263
2nd Prize Rs.7000/- 94005
3rd Prize Rs.3500/-
06869 11038 18713 33360 35998
37145 46140 53934 81751 88799
4th Prize Rs.200/-
1212 2867 3840 4351 5340 5423 5576
8400 9484 9645
5th Prize Rs.100/-
2580 2984 3598 3618 4616 5398 5833
6559 7916 9667
6th Prize Rs.50/-
0013 1332 2693 4094 5713 7099 8315
0270 1546 3008 4164 5730 7155 8421
0284 1556 3010 4234 5770 7181 8697
0302 1589 3267 4431 5859 7229 8709
0309 1665 3424 4497 5907 7254 9071
0537 1979 3464 4652 6029 7291 9620
0618 2179 3559 4708 6222 7317 9627
0745 2215 3564 4739 6353 7328 9692
0847 2334 3608 4815 6443 7403 9823
0856 2422 3617 5107 6456 7801 9984
0931 2448 3645 5117 6810 7824
1096 2498 3682 5373 6814 8027
1186 2520 3690 5416 6845 8074
1256 2611 3913 5537 6851 8191
1263 2659 4089 5569 6917 8282

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:28/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 425500
2nd Prize Rs.7000/- 35397
3rd Prize Rs.3500/-
20293 24046 42042 59321 71339
72182 93591 94203 94830 99079
4th Prize Rs.200/-
1476 2337 2500 3393 5078 7766 7774
8477 8603 9171
5th Prize Rs.100/-
2755 3231 3326 3598 6095 6161 6576
8883 8985 9722
6th Prize Rs.50/-
0051 1199 2442 4542 6003 7699 9115
0128 1257 2572 4634 6011 7709 9254
0208 1302 2797 4766 6030 7784 9258
0400 1424 3112 4770 6607 7808 9559
0715 1574 3183 4807 6647 7960 9614
0822 1677 3190 4832 6719 8055 9794
0837 1689 3401 4848 6779 8090 9833
0869 1725 3409 4937 6793 8401 9843
0966 1860 3433 5462 6896 8647 9981
0992 1892 3475 5490 7190 8657 9992
1000 1894 3579 5540 7354 8658
1012 2044 3587 5560 7394 8822
1034 2197 3679 5563 7438 8882
1120 2223 3781 5639 7519 8983
1125 2254 4146 5702 7620 9013

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 859181
2nd Prize Rs.7000/- 24337
3rd Prize Rs.3500/-
04394 12126 16433 29912 42640
67467 67741 73169 76440 97385
4th Prize Rs.200/-
3749 3991 4506 4987 5410 6649 7022
7074 9443 9733
5th Prize Rs.100/-
0455 2290 2665 2825 2911 3938 4228
4734 7284 8525
6th Prize Rs.50/-
0002 1451 2722 4320 5564 7047 8595
0191 1533 2864 4366 5827 7058 8651
0279 1746 3006 4378 5834 7064 8750
0465 1781 3185 4577 5887 7085 8872
0491 1912 3260 4633 5930 7140 9154
0577 2067 3425 4655 6036 7358 9427
0648 2079 3545 4894 6039 7434 9719
0788 2204 3686 4970 6201 7686 9791
0994 2228 3744 4989 6236 7694 9806
1030 2393 3950 5027 6349 7816 9926
1053 2471 3970 5048 6491 7857
1086 2491 4170 5064 6637 7892
1174 2498 4294 5121 6698 8094
1411 2574 4316 5356 6926 8305
1420 2610 4318 5470 7036 8415

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:28/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 454790
2nd Prize Rs.7000/- 95962
3rd Prize Rs.3500/-
06213 36210 45579 52293 54726
55198 71622 74992 80714 87282
4th Prize Rs.200/-
0526 0702 3142 3852 4614 5870 6544
7921 8151 9828
5th Prize Rs.100/-
0645 2458 3764 4908 7755 8466 9183
9272 9574 9755
6th Prize Rs.50/-
0198 1223 2522 3889 5006 7414 9058
0288 1371 2644 3922 5029 7445 9082
0348 1697 2713 3998 5041 7826 9350
0429 1823 2992 4092 5444 7871 9391
0447 1852 3041 4459 5702 7992 9481
0593 1881 3263 4468 5946 8029 9803
0606 1894 3269 4585 6129 8084 9931
0627 1951 3357 4650 6246 8177 9943
0677 2039 3407 4653 6345 8204 9988
1089 2067 3445 4688 6407 8212 9996
1102 2266 3488 4719 6676 8241
1120 2304 3513 4733 6832 8707
1163 2331 3635 4788 6926 8880
1195 2386 3771 4792 7194 9011
1206 2484 3828 4841 7406 9037

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494946
2nd Prize Rs.7000/- 32818
3rd Prize Rs.3500/-
01887 03690 05474 18436 43351
44487 64587 73590 78556 85881
4th Prize Rs.200/-
0381 0855 2103 2803 5410 6039 7211
8282 8883 9556
5th Prize Rs.100/-
0191 1226 1799 6072 7601 8309 8319
8459 9291 9796
6th Prize Rs.50/-
0050 1463 3064 4818 6041 7843 9323
0082 1513 3093 4934 6203 7899 9473
0198 1797 3175 4977 6513 7917 9504
0229 1847 3255 5235 6556 8092 9583
0412 1935 3391 5333 6620 8103 9656
0613 1975 3480 5388 6709 8191 9734
0669 2033 4096 5390 6786 8226 9825
0849 2040 4128 5431 6874 8267 9852
0938 2163 4262 5432 6986 8268 9909
0957 2196 4346 5448 7005 8635 9954
1017 2480 4395 5521 7071 8681
1027 2528 4468 5544 7165 8718
1222 2780 4506 5623 7179 8815
1250 2789 4520 5751 7245 8953
1300 3057 4625 5797 7390 9219

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:28/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 827185
2nd Prize Rs.7000/- 76220
3rd Prize Rs.3500/-
13163 25564 32169 39851 43583
56981 72751 81374 83868 97659
4th Prize Rs.200/-
2257 2822 4376 4599 4740 4837 5247
6891 7473 8514
5th Prize Rs.100/-
1312 2391 2392 3291 6003 6526 6769
7641 8045 9252
6th Prize Rs.50/-
0096 1816 2744 3907 6110 7353 8716
0310 1853 2818 4469 6199 7406 8851
0353 1914 3015 4502 6345 7411 9027
0374 1956 3053 4535 6467 7501 9112
0612 1992 3251 5039 6610 7547 9382
0632 2053 3361 5113 6712 7606 9570
0716 2054 3389 5200 6728 7720 9631
0774 2165 3598 5209 6815 7766 9679
0962 2208 3606 5277 6842 7891 9881
1048 2298 3708 5323 6917 7904 9992
1075 2322 3752 5356 6980 7955
1126 2587 3758 5819 7062 8239
1395 2608 3770 5893 7130 8280
1414 2618 3875 5931 7140 8436
1460 2699 3889 6099 7298 8592

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 156800
2nd Prize Rs.7000/- 36661
3rd Prize Rs.3500/-
02121 09870 11975 20344 36901
45229 72398 87405 93169 93575
4th Prize Rs.200/-
0659 1081 1756 2187 4573 6078 6091
6416 9182 9303
5th Prize Rs.100/-
0696 0711 1326 1458 1512 3014 3945
5846 7210 9976
6th Prize Rs.50/-
0343 2097 3610 5236 6893 8311 9414
0485 2105 3822 5409 7011 8365 9546
0598 2154 3893 5412 7164 8565 9612
0864 2155 3966 5468 7208 8570 9684
0898 2265 4206 5486 7269 8632 9701
0972 2387 4239 5513 7347 8802 9814
1132 2635 4355 5669 7375 9015 9826
1138 2708 4492 5713 7452 9036 9962
1180 2759 4701 5898 7767 9079 9968
1314 2813 4761 5929 7815 9128 9974
1504 2836 4763 6391 7849 9214
1535 2874 4853 6414 7860 9299
1747 2892 4912 6592 7998 9318
1785 2978 5027 6723 8109 9379
1937 3464 5113 6812 8267 9380

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:28/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 262839
2nd Prize Rs.7000/- 95997
3rd Prize Rs.3500/-
16129 16514 27826 38230 49946
51756 73988 84302 84649 95153
4th Prize Rs.200/-
0034 1619 3143 3437 3875 5774 5915
6183 9467 9793
5th Prize Rs.100/-
1086 5490 6613 8033 8040 8228 8547
8596 9607 9861
6th Prize Rs.50/-
0022 0855 2324 3619 5144 6851 7981
0024 0918 2551 3642 5194 6857 8185
0060 0957 2574 3708 5439 6887 8218
0073 1045 2616 4080 5498 6967 8466
0167 1222 2728 4108 5540 7187 8648
0208 1341 2793 4118 5562 7461 8888
0214 1346 2917 4128 5592 7462 9089
0275 1501 3100 4281 5701 7481 9227
0456 1913 3163 4292 5890 7544 9393
0462 1920 3216 4324 5984 7623 9522
0468 1962 3232 4516 6016 7696
0510 1964 3308 4523 6297 7701
0621 1979 3315 4667 6388 7723
0683 2123 3417 4847 6725 7833
0771 2183 3581 5043 6759 7979

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494440
2nd Prize Rs.7000/- 59136
3rd Prize Rs.3500/-
15588 15776 26540 37115 37941
48749 59573 61388 72614 83252
4th Prize Rs.200/-
0314 1817 1891 1973 3317 4548 4865
5689 7229 9950
5th Prize Rs.100/-
0586 1489 1610 2608 2887 3532 4705
6665 7147 7441
6th Prize Rs.50/-
0134 1381 3309 4883 6825 8153 9111
0151 1472 3380 5282 6864 8167 9400
0247 1608 3523 5316 6883 8285 9513
0251 1633 3697 5351 7156 8324 9526
0316 1755 3761 5452 7199 8368 9625
0322 1813 3939 5470 7207 8370 9631
0596 1832 4005 5527 7311 8465 9744
0645 2142 4008 5730 7528 8490 9814
0723 2342 4102 6136 7545 8563 9915
0812 2413 4272 6166 7602 8669 9925
0992 2438 4441 6239 7640 8720
1023 2449 4469 6479 7895 8801
1197 2853 4660 6735 7901 8816
1270 3022 4665 6771 8055 8861
1303 3306 4868 6813 8144 8927

## వారం - వర్జ్యం

తేది : 29-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.11.53, అశ్విని ఉ.8.02,
వ.మ.3.01-4.32,
దు.సా.4.05-4.51
శుభసమయం ఉ.6.00-7.00, స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** బంధుమిత్రులపై మీ అభిప్రాయం మార్చుకోవడం మంచిది. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** చేపట్టిన పనులలో విజయం కలుగుతుంది. నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

**మిథునం:** ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలి. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**కర్కాటకం:** ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి. చేపట్టిన పనులలో అవరోధాలు పోతాయి.

**సింహం:** ఉద్యోగంలో అధికారుల సహాయంతో వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కన్య:** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రాని బాకీలు వసూలవుతాయి.

**తుల:** వృత్తి, వ్యాపారాలు అంతంతమాత్రంగా వుంటాయి. నిరాశ, నిస్పృహ ఉంటుంది.

**వృశ్చికం:** గతంలో వ్యాపారపరంగా తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఉపయోగపడతాయి.

**ధనుస్సు:** చేపట్టిన పనులలో అవాంతరాలు కలుగుతాయి. దైవచింతన కలిగి ఉంటారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలు లాభాల బాటలో ఉంటాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. మానసిక ప్రశాంతతను కలిగి ఉంటారు.

**మీనం:** చేపట్టిన పనులలో కష్టానికి తగిన ప్రతిఫలం కనిపించదు. వస్తు లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రెండు గంటల్లో కులగణన

>> ఇస్తున్నాయి. ఇదే క్రమంలో ఇవాళ ఛత్తీస్ గఢ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ తాము అధికాంలోకి రాగానే రెండు గంటల్లో కులగణన చేపడతామన్నారు. అలాగే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో కూడా గెలవబోతున్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢలోని ప్రతి ఒక్కరికి కిండర్ గార్డెన్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను అందిస్తామన్నారు. రాష్ట్రంలో 2018లో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ చేసిన మూడు పెద్ద వాగ్దానాలు, అలాగే ఎన్నికల్లో గెలిచిన వెంటనే వాటిని ఎలా నెరవేర్చారో ఓటర్లకు గుర్తుచేస్తూ రాహుల్‌గాంధీ ఇవాళ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. బియ్యం సేకరణ గురించి మాట్లాడుతూ రేపు ఇది కాంగ్రెస్‌కు పెద్ద విజయంగా మారుతుందన్నారు. కులగణనతో పాటు పేద, వెనుకబడిన ప్రజల కంటే పారిశ్రామికవేత్తలకు కేంద్రం సహాయం చేయడాన్ని రాహుల్‌గాంధీ ఇవాళ టార్గెట్ చేశారు. ఏ ప్రభుత్వమైనా రెండు విధాలుగా పనిచేస్తుందని, అందులో ఒక మార్గం రాష్ట్రంలోని ధనవంతులకు సహాయం చేయడం, రెండవది రాష్ట్రంలోని పేద ప్రజలకు సహాయం చేయడం అన్నారు. పేదలు, కూలీలు, రైతులు, నిరుద్యోగులు, గిరిజనులు, దళితులు, వెనుకబడిన వారికి తాము సహాయం చేస్తున్నామని రాహుల్ తెలిపారు. వారి ప్రభుత్వం పెద్ద హామీలు ఇచ్చి చివరికి అదానీ జీకి సహాయం చేస్తుందన్నారు.

# కర్ణాటక రండి!

>> ద్వారా తెలంగాణలో లబ్దిదారులకు మేలు జరుగుతుందన్నారు.కర్ణాటకలో 10కిలోల సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రానున్న డిసెంబరు 9న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, పథకాలు పగడ్బంధీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో లోపాయికారిగా బీజేపీయే తెలంగాణ ప్రభుత్వం అవినీతివంతమైనదని వ్యాఖ్యానించిందని గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణలో పర్యటించిన పీఎం నరేంద్రమోడీ ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. త్వరలో ఇక్కడ అధికారం చేపట్టిన తర్వాత కర్ణాటక మాదిరిగా ప్రభుత్వ పథకాలను రేవంత్‌రెడ్డి అమలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఓటమి ఖాయమని సీఎం కేసీఆర్ అంగీకరించారని అన్నారు. ఫాంహౌజ్‌లో రెస్ట్ తీసుకుంటే సరిపోదని, పదేండ్లలో తిన్నదంతా కక్కిస్తానని రేవంత్ హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి, డాక్టర్ సంపత్, ధారాసింగ్, రాకేష్ ముల్కుడ్, పీ. లక్ష్మారెడ్డి, బీ.శ్రీనివాస్‌రెడ్డి, సునీతాసంపత్, కల్వ సుజాత పాల్గొన్నారు.

# 20 రోజుల్లో రూ. 125 కోట్లు జప్తు

## ఎన్నికల వేళ పెరిగిన సోదాలు
## హవాలారాయుళ్లపై చర్యలకు సర్కారీ విభాగాల మధ్య కొరవడిన సమన్వయం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండంతో రాజకీయ పార్టీలు తమ అవసరాల కోసం డబ్బులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తుండడం, పోలీసు శాఖ ఎక్కడికక్కడ దాడులు చేస్తూ భారీగా నగదు జప్తు చేస్తున్న వేళ 20 రోజుల వ్యవధిలో రూ. 125 కోట్లకుపైగా హవాలా నగదు పట్టుబడింది. ఇంత తక్కువ సమయంలో పెద్దమొత్తంలో నగదు పట్టుబడడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారిగా పోలీసులు చెబుతున్నారు. మరోవైపు హవాలారాయుళ్ల భరతం పట్టడంలో కేంద్ర, రాష్ట్ర పోలీసు విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిందనే విమర్శలు ఉన్నాయి. హవాలా రాకెట్‌పై ఉక్కుపాదం మోపాల్సిన సిబిఐ, ఈడి, ఐటి విభాగాలు నాంకేవాస్తేగా మారగా, పోలీసు శాఖలో సిబ్బంది కొరత సమస్యగా మారింది. హవాలా రాకెట్‌లో కీలకంగా వున్న వ్యక్తులంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారు కావడం, ఎన్నికల వేళ వారంతా ప్రస్తుతం హైదరాబాద్‌లో తిష్ట వేయడం కొసమెరుపు.

రాష్ట్రంలో ఎన్నికల వేళ హవాలారాయుళ్ల హల్‌చల్ ఒక్కసారిగా పెరిగిపోయింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న అక్రమ డబ్బు తరలింపు విధానమే ఈ హవాలా రాకెట్‌గా చెప్పాలి. ఉదాహరణకు ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్‌లో వున్న తన కుటుంబీకులకు పది లక్షల రూపాయలు అరగంట లేదా గంట వ్యవధిలో పంపాలంటే పోస్టాఫీస్, స్పీడ్ పోస్టు లేదా బ్యాంకుల ద్వారా లావాదేవీ నిర్వహణ అంటే సవాలక్ష నిబంధనలు, అంతకు మించిన నియమాలు వుంటాయి. బ్యాంకు ద్వారా ఇంత పెద్ద మొత్తం డబ్బు పంపాలంటే అధికారులు అడిగే యక్ష ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్పడంతోపాటు ఐటి రిటర్న్ వివరాలు, పాన్ కార్డుతో పాటు అనేకానేక ఆధారాలు, రుజువులు ఇవ్వాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలోనే నగదుబదలాయింపులో చాలామంది హవాలా మార్గాన్ని ఆశ్రయిస్తున్నారు. తమకు చెందిన నగదును పలానా ప్రాంతానికి చేర వేయాలని హవాలారాయుళ్లను కోరితే నిర్వాహకులు వెంటనే రంగంలో దిగి ఢిల్లీకి చెందిన వ్యక్తి నుంచి అంత మొత్తాన్ని తీసుకుని ఒక రసీదు ఇస్తారు. అనంతరం హవాలా రాయుళ్లు ఒక కోడ్‌ను డబ్బులు ఇచ్చిన వారికి ఇస్తారు. దీని తరువాత హవాలారాయుళ్లు తాము ఎవరికైతే డబ్బులు అందజేయాలో వారికి వీటిని ముందుగా ఇచ్చిన హామీ మేరకు అరగంట లేదా గంట వ్యవధిలో సంబంధీలకు చేరవేస్తారు. ఢిల్లీలోని హవాలారాయుళ్లు ఇక్కడి తమ ఏజెంట్లకు సమాచారం ఇచ్చి ఇక్కడి వారి వద్ద అంతకు ముందే వున్న డబ్బులను సంబంధీకులకు అందజేస్తుంటారు.

ఇందులో ఏదైనా తేడా వస్తే హవాలా రాకెట్ నిర్వాహకులు బాధ్యత తీసుకుని సంబంధీకులకు డబ్బులు అందజేస్తుంటారు. ఒక్క ఢిల్లీ, హైదరాబాదే కాదు. దేశవ్యాప్తంగా ఏ నగరం నుంచి మరే నగరానికైనా, ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా నిమిషాల వ్యవధిలో కోరినంత డబ్బులు హవాలా ద్వారా చేరిపోవడం గమనార్హం. సాధారణ సమయాలతో పోలిస్తే ఎన్నికల వేళ హవాలారాయుళ్లకు డిమాండ్ ఎక్కువగా వుంటుంది. రాజకీయ పార్టీలు తమకు కావాల్సిన డబ్బులను తరలించడం కష్టం అవడంతో చాలా మంది హవాలారాయుళ్లను ఆశ్రయిస్తూ పనులు కానిస్తుంటారు. ఈ క్రమంలోనే ఎన్నికల సమయంలో హవాలారాయుళ్లు కమీషన్ కొంత ఎక్కువ తీసుకుని నగదును తరలిస్తుంటారు. హవాలా రాకెట్ వల్ల వ్యాపార, రాజకీయ వర్గాలతోపాటు ఇంకొన్ని వర్గాల వారికి ప్రయోజనం కలుగుతున్నా దీనివల్ల కేంద్రానికి పన్నుల రూపంలో అందాల్సిన కోట్లాది రూపాయలు అందకుండా పోతోంది. ఈ నేపథ్యంలో హవాలారాయుళ్ల భరతం పట్టేందుకు కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చాలా కాలం క్రితమే చట్టాలు తీసుకు వచ్చినా ఇవేవి హవాలా రాకెట్‌ను కట్టడి చేయలేకపోతున్నాయి. హవాలారాయుళ్ల భరతం పట్టడంలో కేంద్రం ఆధ్వర్యంలో పనిచేసే సిబిఐ, ఇడి, ఐటి విభాగాలు పెద్దన్న పాత్ర వహించాల్సి వుంది. హవాలా రాయుళ్ల కార్యకలాపాలు ప్రపంచవ్యాప్తంగా వుండడంతో ఈ మూడు విభాగాలు సమన్వయంగా పనిచేసి రాష్ట్ర పోలీసు విభాగాలకు సమాచారం అందించి చర్యలకు ఆదేశించాల్సి వుంది. కానీ వాస్తవంలో జరుగుతున్నది మాత్రం దీనికి భిన్నంగా వుందని చెప్పాలి. హవాలా రాకెట్ నిర్వాహకులపై సిబిఐ, ఈడి, ఐటి విభాగాలు నేరుగా దాడులు చేసిన సందర్భాలు చాలా తక్కువేనని చెప్పాలి. స్థానిక పోలీసులు హవాలారాయుళ్లను పట్టుకుని నగదుతో సహా నిందితులను ఐటి విభాగానికి అప్పగిస్తుండడం తప్పించి కేంద్ర విభాగాలు నేరుగా వీరిపై చర్యలు తీసుకుంటున్న ఘటనలు లేవు. ఈ నేపథ్యంలోనే హవాలారాయుళ్లు రెచ్చిపోతూ పదుల కోట్ల రూపాయలను అక్రమంగా తరలిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా నష్టం చేకూరుస్తున్నారు.



# బిజెపి బిసి పక్షపాతి

## బిసి సిఎం ప్రకటన హర్షణీయం
## బిసిని ప్రధాని చేసిన ఘనత బిజెపిదే
## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బిసి అభ్యర్థే ముఖ్యమంత్రి అవుతారంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనను స్వాగిస్తున్నామని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన ప్రధానమంత్రి నరేంద్రమోడి, అమిత్ షా, జెపి నడ్డాకు దన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చరిత్రలో అధికారం చేపట్టిన ఏ పార్టీ కూడా ఇప్పటి వరకు బిసిలకు పెద్దపీట వేసిన దాఖల్లాలేవు అన్నారు. బిసి సబ్ ప్లాన్ నిధులను కేటాయించిన చరిత్ర లేదన్నారు. అధికారంలోకి వస్తే బిసి వ్యక్తినే సిఎం చేస్తామంటూ హామి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రాన్ని పాలించిన పార్టీలు బిసిలకు ఎంతో అన్యాయం చేశారన్నారు. బిసిల్లోని సగం కులాలు నేటికి చట్ట సభల్లో అడుగు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. బిసి నాయకుడు ముఖ్యమంత్రి అయితే తెలంగాణ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. నేటికి చట్టసభల్లో అడుగుపెట్టని బిసిల్లోకి కులాల వ్యక్తులకు తగిన ప్రాధాన్యత లభించే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ప్రజానీకాకి నేత చేసే విజ్ఞప్తి ఒక్కటేనన్నారు. తెలంగాణ సబ్బండ వర్గాల పక్షాన పోరాడుతున్నదెవరో, 50లక్షల మంది నిరుద్యోగుల పక్షాన జైలుకు వెళ్లిందెవరో, ఉద్యోగుల పక్షాన ఉద్యమించి జైలుకు పోయ్యిందెవరో, రైతున్నల పక్షాన రక్తం చిందించెవరో, పోడు భూములకు పట్టా కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరో, డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం పోరుబాటు పట్టిందెవరో, గడీలకు పరిమితమైన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ధర్నాచౌక్‌కు గుంజుకొచ్చిందెవరో వాస్తవాలు ఆలోచించి ఓటేయాలన్నారు.

# తెలంగాణ మోడల్ అంటే ఏమిటి?

## ట్వీట్ చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ మోడల్ అంటే ఏమిటి? అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఓ కల్వకుంట్ల కుటుంబ సభ్యురాలు కెసిఆర్ పాలన గురించి, తెలంగాణ మోడల్ గురించి, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వేదికగా గొప్పలు చెప్పేందుకు వెళ్తున్నారని, కానీ అసలు తెలంగాణ మోడల్ అంటే ఏమిటి? అంటూ కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తరచుగా టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాలు లీక్ కావడం, పుట్టెడు అక్రమాలతో ప్రభుత్వ అసమర్ధత, వైఫల్యం కారణంగా యువతో ఆందోలన నెలకొనడం, వారు ఆత్మహత్యలతో పాల్పడు తుండటమే తెలంగాణ మోడలా? సాగునీటి పారుదల ప్రాజెక్టుల అంచనాలను పెంచి, డబ్బులు దండుకోవడం, ఆ తరువాత పిల్లర్లు కుంగిపోవడం, పంప్‌హౌజ్‌లు మునిగిపోవడం, మోటార్లు ఈత కొట్టడమే తెలంగాణ మోడలా? అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచుకునేందుకు మద్యం విధానంపై ఆధారపడటమే తెలంగాణ మోడలా? అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదిన జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకురావడమే తెలంగాణ మోడలా? అంటూ ట్వీట్‌చేశారు.

# రాజభోగాలు అనుభవిస్తున్న సిఎం కెసిఆర్

## లిక్కర్ కేసులో కవిత ఎందుకు అరెస్ట్ కాలేదు?
## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**గజ్వేల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మాదిగ జాతికి రుణపడి ఉంటారని, తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపడితే నేను స్వయంగా దీక్ష విరమణకు నిమ్మరసం ఇచ్చానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల విశ్వరూప మహాసభ యాత్ర శనివారం ప్రజ్ఞాపూర్‌కు చేరుకోగా చౌరస్తా నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు డప్పుచప్పుళ్ళతో, మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా నల్లపోచమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రెండుసార్లు ముఖమంత్రి కావడంతో అతని కుటుంబం రాజభోగాలు అనుభవిస్తుందని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని, గతంలో ఎబిసిడి వర్గీకరణకు మద్దతిస్తానని చెప్పి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌కు పంపలేదని విమర్శించారు. మనం బిఆర్ఎస్ కోసం కష్టపడితే ఏమౌతది... దొర కొడుకును ముఖ్యమంత్రిగా చూసిన వారమవుతాము... కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి లేదా బట్టి విక్రమార్క అవుతాడు... ఎవరు గెలిచినా ఎవరు ఓడినా వారికి పండుగలా అవుతుంది కానీ మనకు ఎస్సీ వర్గీకరణ ప్రవేశపెట్టిన వారికే మద్దతు ఇవ్వాలన్నారు.

లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ అని అన్ని పత్రికలు కోడై కూసాయని, ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ ఢిల్లీకి పోవడంతో కవిత అరెస్ట్ కాలేదు. ఇందులో మతలబు ఏమిటో తెలుసుకోవాలన్నారు. లక్ష ఓట్లతో గెలిచినా మాదిగ బిడ్డ మంత్రి అవ్వలేదని, కానీ వంద దొంగ ఓట్లతో గెలిచిన మాల సామాజిక వర్గానికి చెందిన కొప్పుల ఈశ్వర్ మంత్రి అయ్యాడన్నారు. రాజయ్యను డిప్యూటీ సిఎంగా చేసి బర్తరఫ్ చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు.

మాదిగ బిడ్డల చదువులు, ఉద్యోగాలు, భవిష్యత్తు కోసం నేను తిరుగుతున్నానని, రిజర్వేషన్లు వచ్చే వరకు మనకు ఒరిగేదేమీలేదని, నిన్న ఒక పార్టీలో ఉన్నవారు రేపు ఇంకో పార్టీలో చేరితే పదవులు వస్తున్నాయని, నేను అలా ఉద్యమం చేయాలనుకుంటే ఎన్నో పదవులు వచ్చి మాజీని కూడా అయ్యేవాడినన్నారు. జాతి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. నవంబర్ 18న హైద్రాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహా ప్రదర్శనకు మాదిగలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ విశ్వరూప మహా ప్రదర్శనకు ముఖ్య అతిథిగా దేశ ప్రధాని నరేంద్రమోడి హాజరవుతున్నారని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఎబిసిడి వర్గీకరణపై ప్రధాని మోడి తన మాటల్లోనే చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ, జిల్లా ఇన్‌ఛార్జి మల్లిగారి యాదయ్య, ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఉప్పరి నాగభూషణం, పెర్క పర్శరాం, ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు సాయిరాములు, గుండ్ర నర్సయ్య, ఈది యాదగిరి, దుర్గయ్య, డాకని చిన్న నర్సయ్య, బిక్షపతి, కుమార్, బద్రి, గుండ్ర రామచంద్రం, డాకని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

# ఈ ఎన్నికల్లో పోటీ చేయను.. ప్రచారం చేయను !

## సినీనటుడు బిజెపి నేత బాబుమోహన్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** ప్రముఖ సినీనటుడు బిజెపి నేత బాబుమోహన్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీచేయను ..ప్రచారం కూడా చేయనని ప్రకటించారు.



ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో ఐదేళ్లుగా పనిచేస్తున్నాని నిన్నటివరకు నియోజకవర్గంలో మీటింగ్‌కూడా తానే పెట్టానని అలాంటిది ఫస్ట్ లిస్ట్‌లో నాపేరు ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ఫస్ట్‌లిస్టులో పేరు లేకపోవడం, టికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్న విషయాన్ని చెప్పకపోవడం ఆవేదనకు గురి చేసిందన్నారు. పైగా తనగురించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ..తనకు, తనకొడుకు మధ్య చిచ్చు పెడుతున్నారని.. ఉన్నదే ఒక్కకొడుకు మా మధ్య ఎందుకు చిచ్చు పెడతారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఉరితీసే వాడికి కూడా చివరిసారిగా అవకాశం ఇస్తారని .. అలా కాకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా ఫోన్లు ఎత్తకుండా ఉంటే ఏమని అర్థం చేసు కోవాలని ప్రశ్నించారు. పార్టీలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాను ఎందుకు ఉండాలని బిజెపి పెద్దలతో మాట్లాడి ..వాళ్ల వైఖరిని ఆధా రంగా బిజెపిలో ఉండాలా లేదా అనేది త్వరలో నిర్ణయించుకుంటానని బాబుమోహన్ స్పష్టం చేశారు.

# బిజెపి బిసి సిఎం నిర్ణయం చరిత్రాత్మకం

## బిసి సంఘాలు ఆహ్వానిస్తున్నాయి
## బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** బిజెపి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తినే సిఎం పీఠంపై పెడ్తామని ప్రకటించడం చారిత్రాత్మకమని బీసీ సంఘాలు హర్షించాయి. నిన్న సూర్యాపేట సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన చేయడం బీసీ సంఘాలు ఆహ్వానిస్తున్నాయని బీసీ కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి అన్నారు. బీసీ ముఖ్యమంత్రి ప్రకటన పట్ల ప్రధానీ మోధీకి, ఇతర బిజెపి పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి పార్టీ బీసీ సిఎం ప్రకటించడాన్ని హర్షిస్తూ వివిధ బీసీ కులసంఘాల నేతలు, బీసీ సంఘాలు సంయుక్తంగా హైదరాబాద్‌లోని అంబర్‌పేటలోని మహాత్మజ్యోతిబాపూలే విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి విగ్రహం ముందు ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కుందారంగణేష్ చారి మాట్లాడుతూ బీసీ సిఎం అనేది బీసీల బలమైన ఆకాంక్ష అని, అరవై సంవత్సరాలుగా బీసీ సిఎంని చేస్తామన్న పార్టీకే బీసీ కులాలు మద్దతు ఉంటుం దని చెప్పామని, బీసీల ఆకాంక్షలను గౌరవిస్తే కొంతమంది ఎగతాళి చేసి మాట్లాడుతున్నారని, ఎగతాళి చేసిన మిగతా పార్టీలు దమ్ముంటే వారు కూడా బీసీ సిఎంని ప్రకటించాలని డిమాండ్‌చేశారు. బీసీ సిఎం అన్న బిజెపి పార్టీకి బీసీ కులాల ఆదరణ ఉంటుందని, ప్రధానిని బీసీ చేసిన బిజెపి పార్టీనే ఇప్పుడు బీసీని సిఎం చేస్తామనడం పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. అతి త్వరలోనే 136 బీసీ కులసంఘాల సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రంగౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్‌యాదవ్, బీసీ జనసైన్యం అధ్యక్షుడు సింగం నగేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సదానందం, గూడరు భాస్కర్ మేరు, వరికుప్పల మధు, కుందారం అరవింద్ కుమార్, ఇంద్రం రజక, సాయితేజ్, రాజేశ్, జంగయ్యగౌడ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టులో తనిఖీలు

## ఇద్దరి నుంచి రూ.3లక్షల36 వేలు జప్తు

**కొడంగల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తెలంగాణ, కర్ణాటక సరిహద్దు కస్తూర్‌పల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో తనిఖీలు చేపట్టగా ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇరువురు వ్యక్తల నుంచి రూ.3,36,000 వేల నగదును సీజ్ చేయడం జరిగిందని ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు సరిహద్దు చెక్‌పోస్టులో అటువైపుగా వెళ్తున్న వాహనాలను తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు వేరు వేరు వ్యక్తుల నుంచి రూ.3లక్షల36వేలు పట్టు బడినట్లు తెలిపారు. ఓ వ్యక్తి నుంచి రూ.1,36,000 పట్టబడగా మరో వ్యక్తి నుంచి రూ.2లక్షలు పట్టుకోవడం జరిగిందన్నారు.పట్టబడిన నగదును సీజ్ చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించడం జరిగిందని ఎస్సై చెప్పారు.కాగా ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీల్లో కొడంగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తంగా రూ.7,76,000 పట్టు బడినట్లు ఎస్సై తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటిస్తూ రూ.50వేల కంటే అధికంగా నగదును తీసుకెళ్తే అందుకు సంబందించిన సరైన ఆధారాలను పోలీసులకు చూపాల్సి ఉంటుందన్నారు.

# కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు కాంగ్రెస్ నేత స్వాగతం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** విజయభేరి రెండోవిడుత బస్సుయాత్రలో పాల్గొనేందుకు వచ్చిన కర్ణాటక ఉపముఖ్య మంత్రి డికెశివకుమార్‌కు శంషాబాద్ ఏయిర్ పోర్టులో టిపిసిసి ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ స్వాగతం పలికారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో శివకుమార్ సమావేశమై ఎన్నికల విషయంలో మార్గ నిర్దేశనం చేసినట్లు తెలిసింది. మధ్యాహ్నం రెండు గంటలకు తాండూరు, పరిగి, వికరాబాద్ నియోజకవర్గాల్లో బస్సుయాత్రలో భాగంగా వీధికూడిలో సమావేశాలు పాదయాత్రలలో శివకుమార్ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** జపాన్ సంస్కృతిని తెలియ చెప్పేందుకుగాను జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ (జెఎఫ్ఎఫ్) కు హైదరాబాద్ వేదిక కానుంది. నంబరు 2 నుండి 5వ తేదీ వరకూ ఈ ఫిల్మ్ ఫెస్టివల్ కొనసాగనుంది. ఈ ఫెస్టివల్‌లో సినీ ప్రియులు జపాన్‌కు సినిమాటిక్ ప్రయాణం అవకాశం లభించనుంది. జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్‌కు రావడం ఇదే తొలిసారి. నాలుగు రోజుల పాటు జరుగుతున్న ఈ చలన చిత్రోత్సవంలో పంజాగుట్టలోని పివిఆర్ నెక్స్ట్ గలేరియా మాల్‌లో మొత్తం 11 జపనీస్ చలన చిత్రాలు ప్రదర్శించబడతాయి. వీటికి సంబంధించిన సినిమా టికెట్ల బుకింగ్‌ను ప్రారంభించినట్లు జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహకులు వెల్లడించారు. సినిమా టికెట్ ధర 119 రూపాయలుగా నిర్ణయించబడింది. నవంబరు 2వ తేదీ సాయంత్రం 6.45 గంటలకు మాన్సర్ట్, 3వ తేదీ సాయంత్రం 5 గంటలకు అనిమే సుప్రిమసీ, రాత్రి 7.45 అసహనం, 4వ తేదీన ఉదయం 11 గంటలకు డిటెక్టివ్ కోనన్ ది మూవీ ది లాస్ట్ విజార్డ్ ఆఫ్ ది సెంచరీ, మధ్యాహ్నం 3.30 గంటలకు ఎ మ్యాన్, సాయంత్రం 6.15 గంటలకు మేం మేడ్ ఎ బ్యూటిఫుల్ బొకే, 5వ తేదీ ఉదయం 11.30 గంటలకు ది కాజిల్ ఆఫ్ కాగ్లియోస్ట్రో, మధ్యా హ్నం 1.45 గంటలకు ఫాదర్ ఆఫ్ ది మిల్కీ వే రైల్ రోడ్, సాయంత్రం 4.30 గంటలకు డిటెక్టివ్ కోనన్ ది మూవీ క్రాస్‌రోడ్ ఇన్ ఇది ఏన్షియంట్ క్యాపిటల్, రాత్రి 7 గంటలకు ఈ వారం కలుద్దాం సినిమాలను ప్రదర్శించనున్నారు.

**నవంబరు 2 నుండి 5 వరకూ సినిమాటిక్ ప్రయాణం**

# ఐఎస్‌సదన్‌లో యువతి దారుణహత్య

**హైదరాబాద్ (సైదాబాద్), అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. యువతి హత్యకు గురైన ఇంటి భవనంపై నుంచే ఒక యువకుడు కిందకు దూకి ఆత్మహత్యకు ప్రయత్నిం చాడు. అతని పరిస్థితి విషమంగా ఉంది. మిస్టరీగా మారిన ఈ కేసుకు సంబంధించిన వివరాలు పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ తండాకు చెందిన స్వప్న(21), హనుమంతు(25)లు చంపాపేట రాజిరెడ్డినగర్ లోని ఒక ఇంట్లో అద్దెకు ఉంటునా న్నరు. అన్నా చెల్లెలుగా చెబుతూ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అయితే కొద్ది రోజులుగా స్వప్న ఒక్కతే ఒంటరిగా ఉంటుంది.

హన్మంతు అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండేవాడు. శనివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో పెద్ద శబ్దం రావడంతో ఇంటి యజమాని బయటకు వచ్చి చూసే సరికి భవనంపై నుంచి ఒక వ్యక్తి కింద పడి ఉన్నాడు. అదే సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు హానుమంతు ఇంటి నుంచి కంగారుగా బయటకు వచ్చి మెట్లు దిగి వెళ్లిపోయారు. దీంతో ఇంటి యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో ఐఎస్ సదన్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు లోనికి వెళ్లి చూడగా స్వప్న రక్తపు మడుగులో కనిపింపించింది. భవనంపై నుంచి దూకడంతో తీవ్ర గాయాలపాలైన ప్రేమ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రేమ్‌కుమార్ పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తుంది. సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి రోహిత్‌రాజ్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. యువతి హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్వప్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రేమ్ కుమార్ భవనంపై నుం చి దూకి ఆత్మ హత్యకు ప్రయత్నిం చాడా లేక ప్రమాద వశాత్తు కింది పడ్డాడా లేక ఎవరైన అతడిని కిందకు తోసివేశారా అన్న కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. హత్య అనంతరం స్వప్న ఇంటి నుంచి ఎవరైనా బయటకు వచ్చారా? అనే విషయంపై కూడా పోలీసులు లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.


హత్యకు గురైన స్వప్న(ఫైల్)

### హత్య చేసి ఆత్మహత్యాయత్నం?

స్వప్నను హత్య చేసిన అనంతరం ప్రేమ్‌కుమార్ తాను కూడా భవనంపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేశాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వప్న, ప్రేమ్‌కుమార్‌ల మధ్య ఉన్న బంధం గురించి, వీరి మధ్య ఏమైనా గొడవలు ఉన్నాయా అనే విషయంపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. కాగా స్వప్న, ప్రేమ్ కుమార్‌లు భార్యాభర్తలుగా తెలుస్తుంది. మిస్టరీగా మారిన స్వప్న హత్యను చేధించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. స్థానికంగా ఉన్న సిసి కెమరాల పుటేజిలను పరిశీలిస్తున్నారు.

# పాలమూరు ప్రజాగర్జనకు కోఆర్డినేటర్ల నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** పాలమూరు ప్రజాగర్జన విజయవంతం కోసం సమన్వయ కర్తలను నియమించినట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ బి.మహేష్ కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలమూరు ప్రజాగర్జన ఈనెల 31న పాలమూరులో జరుగనున్నది. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక వధేరా ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఉమ్మడి జిల్లాకు కోఆర్డినేటర్లుగా ఏఐసిసి కార్యదర్శి ఎస్ ఏ సంపత్‌కుమార్‌స టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, చిక్కుడు వంశీకృష్ణా వ్యవహరిస్తారు. అలంపూర్ నియోజక వర్గానికి కె రవళిరెడ్డి, గద్వాల పి.రఘువీరారెడ్డి, వనపర్తి ఏ.మధు సూదన్‌రెడ్డి, నాగర్ కర్నూల్ బి కిషోర్‌రెడ్డి, అచ్చంపేట సి.మధుసూధన్‌రెడ్డి, కొల్లాపూర్ ఒబేదుల్లా కోత్వాల్ చరణ్ కౌశిక్ యాదవ్‌లను కోఆర్డినేటర్లుగా నియమించారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November 2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | HYDERABAD | MAHMOOD ALI | 4152342 | 1 | 43195.61 | 13.7 |
| 2 | SECUNDERABAD | LINGARKAR VAJRESHWARI | 7663469 | 1 | 384619.67 | 84.6 |
| 3 | SECUNDERABAD | MOHIT KUMAR | 4248535 | 14 | 1513267.54 | 360.5 |
| 4 | SECUNDERABAD | RAJ KUMAR BURMA | 3026674 | 1 | 33508.63 | 7.75 |
| 5 | SECUNDERABAD | SONIYA VYAS | 7310670 | 1 | 1098970.19 | 238.1 |
| 6 | KUKATPALLY | ALAVALA JAYANTHI | 4151243 | 1 | 361012.59 | 96.4 |
| 7 | KUKATPALLY | BELLAM RANGA BABU | 3387669 | 1 | 342097.61 | 344.7 |
| 8 | KUKATPALLY | NATHURAM CHOUDHARY | 3863449 | 29 | 3086107.82 | 797.6 |
| 9 | KUKATPALLY | REKHENDER SWETHA RAO | 3914506 | 3 | 708272.81 | 181 |
| 10 | AS RAO NAGAR | ROOP KUMAR GOUD THURAI | 7329177 | 1 | 145945.11 | 31.5 |
| 11 | AS RAO NAGAR | SABIHA FATHIMA | 7674184 | 1 | 535545.68 | 115.4 |
| 12 | AS RAO NAGAR | VUTKURI HIMABINDU | 7666382 | 1 | 1971160.74 | 426.8 |
| 13 | UPPAL | ARUNA RANI YENUKA | 7666246 | 1 | 115632.5 | 25.5 |
| 14 | UPPAL | SRINIVAS PUJARI | 7661344 | 1 | 216271.93 | 46.5 |
| 15 | SR NAGAR | VEMULA SUDHEER RAJA | 7673903 | 1 | 180491.2 | 39 |
| 16 | PRAGATHI NAGAR - HYDERABAD | MADHU SUDHAN MANNE | 7672356 | 1 | 1092554.4 | 237 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

HYDERABAD | 29 October 2023

నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లను చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినపుడు అక్కడి ప్రభుత్వాలు సమర్ధవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్ని పొందుతున్నాయి. అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్ట్‌లలో ఉన్న నీటిని సమర్ధవంతంగా వినియోగించు కుని పొలాలకు అంతరాయం లేకుండా నీటిని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్సరంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమయంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురియలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపో తున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు.ఈ తరుణంలో ప్రభుత్వం ఈ రంగం సంక్షోభాన్నిగుర్తించి తగిన ప్రణాళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్రప్రభావం చూపేఅవకాశం ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌పై కరవు మేఘాలు

**మంజుల,రఘునాథ**

అప్పులోడు అడగొచ్చే,,,, చేతికి చిప్పవచ్చే,,,అటూ ఓ కవి రాసిన కరవు పాట ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితి స్పష్టం చేస్తుంది. గతంతో సస్యశ్యామలంగా ఉన్న పలు ప్రాంతాలు ఈ ఏడాది కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. ఆంధ్రలో 679 మండలాల్లో సుమారు 315 మండలాల్లో కరవు తాండవిస్తోంది. వాస్తవానికి గత ఏడాది వర్షాకాలంలో భారీగానే వర్షాలు పడ్డాయి, దాదాపుగా అన్ని రిజయర్వాయర్లు నిండు కుండగా మారాయి. అయితే నీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో అన్నదాతగా గుర్తింపు పొందిన ఉభయ గోదావరి జిల్లాలో సైతం కరవు పరిస్థితులు కనిపి స్తున్నాయి. గత సెప్టెంబరు నెలలో వేల టిఎంసీల నీటిని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వదిలారు. తెలం గాణలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి భారీగా నీటిని వదల డంతో ఆ ప్రభావం పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యామ్‌పై పడింది. దీనితో తూర్పుగోదావరి, అల్లూరు జిల్లాలోని పలు మండలాలు ముంపునకు గురయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురయ్యారు. అయితే ఈ వరద నీటిని వడిసిపట్టు కోవడంలో అధికారం యంత్రాంగం పూర్తిగా విఫలం అయింది. ఇక రాయలసీమ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్నమయ్య ప్రాజెక్ట్ దెబ్బతిని గేట్టు కొట్టుకు పోవడంతో రైతులకు భారీ నష్టం కలిగింది. ముఖ్యంగా పలు ప్రాజెక్ట్‌ల నిర్వహణ విషయంలో శ్రద్ధ చూపించకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ విషయంలో అనంతపురంతో పాటు రాయలసీమకు చెందిన పలు మండలాల రైతులు పోరాటం చేస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ఈ ఏడాది రాయలసీమలో తీవ్ర క్షామ పరిస్థితులు కనిపిస్తున్నాయి.కరవు కరాల నృత్యం చేస్తోంది. ఆరుగాలం పంటల సాగుచేసిన అన్నదాతలు విల విలలాడుతున్నారు. వర్షాధార పంటలను సాగు చేసిన రైతు లు ఆకాశం వైపుకు ఎదురు చూస్తూన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు డెడ్ స్టోరేజికి చేరింది. కెసి కెనాల్‌లో నీటి జాడ లేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పరిస్థితి అగమ్యగోచరం. అదే విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూడా వర్షాభావ పరిస్థితులు అన్నదాతను కంటిమీద కునుకు లేకుండా చేస్తు న్నాయి. లక్షల ఎకరాలలో సాగు చేసిన పైరు చేతికందక రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూన్నారు. రిజర్వాయర్‌లు కనీస నీటి మట్టానికి పడిపోయాయి. భూగర్భ జలాలు రోజు రోజుకో అడుగంటిపోతున్నాయి. కరవు ఘంటికలు మ్రోగాయి. అన్నదాతను ఆదుకోవాలనే ఆలోచనే పాలక పక్షానికి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ వరకూ కనీస వర్షపాతం కూడా లేక



రైతులు లబోదిబోమంటున్నారు. కడప,చిత్తూరు, అనంత పురం, కర్నూలు జిల్లాలలో ఖరీప్ సాధారణ సాగుతో పోలిస్తే సగటున 50 శాతం కూడా నమోదు కాలేదు. అన్నమయ్య జిల్లాలోని ఐదు వ్యవసాయ డివిజన్లని పరిధిలో 40 శాతం కూడా పైర్లు సాగు కాలేదు. వర్షాభావ పరిస్థితులతోనే దేశం లోనే ప్రసిద్ధిమదనపల్లెలో సాగు చేసిన టమోటా పైర్లపై పెద్ద దెబ్బపడి చరిత్రలోనే అత్యంత రేటు నమోదు కావడానికి కారణం అయింది.ఈ జిల్లాలో ఖరీప్‌లో సాధరణంగా పంట విస్తీర్ణ 47,881 హెక్టర్లా కాగా కేవలం 18,339 హెక్టార్లలో మాత్రమే సాగు చేసారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఖరీఫ్‌లో వేరు శనెగ సాగు 5,740 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా కేవళం 4,303హెక్టార్లలో మాత్రమే సాగుచేసారు. ఈదారుణ పరిస్దితిలో జిల్లాలోని బుగ్గవంక,ఎగువ సగిలేరు, వానికొండ, ఎస్సార్ 1ఎస్సార్2 రిజర్వాయర్ సాగర్ ప్రాజెక్టు మైలవరం లాంటి తదితర ప్రాజెక్టులలో నీటిమట్టం పూర్తాగా డెడ్‌స్టోరేజ్‌కి చేరుకున్నాయి. అయితే బ్రహ్మంగారి మఠం, వెలుగళ్లు, పైడి పాల్లె. గండికోట రిజర్వాయర్లలో కేవలం 30శాతం మాత్రమే నీరు ఉంది, ఈ మేరకు సాగు చేసిన వరి పైరు గట్టుఎక్కే పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆవేదననువ్యక్తం చేస్తున్నా రు. కనీసం వరుణుడైనా కరుణించకపోతే తమ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందని రైతులు కలత చెందుతున్నారు. దీన్నిబట్టిచూస్తే కడప అన్నమయ్య జిల్లాలలో వర్షాబావ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.అలాగే రాయల సీమ రైతాంగానికి వరప్రసాదిని అయిన శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ కృష్ణా బేసిన్ నుంచి వరద నీరు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఆధారంగానే ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి కడప, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సాగు నీరు అందుతుండేది. ఒక్క కడప జిల్లాలోనే కేసి కాలువ కింద 90వేలఎకరాలల్లో పంటలను సాగు చేసేవారు. కృష్ణా జలాలు ఆశించినస్థాయిలో శ్రీశైలంకు చేరకపోవడంతో కేసి కాలువ కింద ఆయకట్టు వెలవెలపోతోంది. కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. సాగు చేసిన పైర్లు గట్టు ఎక్కే పరిస్థితి కనిపించడం లేదు. సత్యసాయి జిల్లాలో కరువు పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. మెత్తా నికి సీమ క్షామం ఈ ఏడాది దేశానికి పట్టేడు అన్నం పెట్టే అన్నదాతను అప్పుల ఊబిలోకి నెట్టనుంది. కడప జిల్లాలో 14 రిజర్వాయర్లు ఉండగా వాటి నీటి నిల్వసామర్థ్యం 88 టిఎంపిలు కాగా గండి కోటప్రాజేక్టు మినహా ఏ రిజర్వా యర్‌లోను కనీస నీటి మట్టం నిల్వలేదు. కేవలం 40 టిఎం సిల నీరు మాత్రమే అన్ని రిజర్వాయర్లలో నీరు నిల్వ ఉంది. ఫలితంగా అయా రిజర్వాయర్ల కింద పంటలు సాగు చేసేం దుకు రిజర్వాయర్ల కింద ఆయకట్టు రైతులు ధైర్యం చేయలేక పోతున్నారు. రాయల సీమ జిల్లాలలో ఖరీప్ సీజన్‌లో 2.75 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గిపోవడం పరిశీలిస్తే కరువు పరిస్దితులు ఎంత తీవ్రంగా ఉన్నాయే అర్థం చేసుకోవచ్చు. పాలకులు కరువు పరిస్థితులను అంచనా వేసేందకు పంట కోత ప్రయోగాలు చేపట్టి కరవు మండలాలుగా ప్రకటించి కరవు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉం దని చేప్పక తప్పదు.గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది కరవు తీవ్రరూపం దాల్చింది. కనీసం కరవు రైతుల పరిస్థితి గురించి ఇంతవరకూ పాలకులుఏమాత్రం పట్టిం చుకోకపోవడం రైతులు మరింత ఆందోళనకు గురౌతున్నారు. నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లను చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినప్పుడు అక్కడి ప్రభుత్వాలు సమర్థవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్నిపొందుతున్నాయి. అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్ట్‌లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించు కుని పొలాలకు అంతరాయం లేకుండా నీటి ని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్సరంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమ యంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురి యలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపో తున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వంఈరంగం సంక్షోభాన్ని గుర్తించి తగిన ప్రణా ళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.●

---

మధ్యప్రదేశ్

# కూటమిలో బీటలు!

**ఎ.వి.వి ప్రసాద్**

బిజెపికి జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయంగా ఏర్ప డిన 'ఇండియా' కూటమి లో అప్పుడే బీటలు మొదలయ్యా యా? అందుకు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే బాటలు వేస్తున్నాయా? అనే ప్రశ్నలకు అవుననే సమాధానమే లభి స్తుంది. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్ని కలు జరిగే ఐదు రాష్ట్రాలలో మధ్య ప్రదేశ్ ఒకటి. ఇక్కడ బిజెపి అధికారం లో ఉన్నా, ఈసారి తప్పకుండా పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఉవ్వి ళ్లూరుతోంది. ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్‌కు అదే కూటమిలోని మరో రెండు పెద్దపార్టీలైన జనతాదళ్ (యు), సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ)లు కూడా మద్దతునిస్తాయి గనుక గెలుపు ఇక నల్లేరుపై నడకలా సాగిపోతుందని కాంగ్రెస్ భావిం చింది. ఆ కూటమి ఏర్పడిన తర్వాత జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ఇవే. అందువల్ల కూటమి ఎలాంటి ప్రభావం చూపనున్నదో అనే ఆలోచన కూడా చాలా మందిలో వచ్చింది.కూటమి ప్రభావం ఈ ఎన్నికలలో బాగా కనిపిస్తే, తర్వాత నాలుగైదు నెలల్లో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కూడా అనుకూల ఫలితాలే లభి స్తాయనీ, తమకు విజయావకాశాలు మెరుగుపడతాయ నీ ఆ పార్టీల నాయకులు కూడా భావించారు. కానీ పురిట్లోనే సంధికొట్టినట్లు కూటమి ఏర్పడిన నాలుగైదు నెలల్లోనే బీటలువారే సూచనలు కూడా కనిపిస్తున్నా యి. కాంగ్రెస్ మిత్రపక్షాలలో ప్రధానమైన ఎస్పి, జెడి(యు) సీట్ల పంపకంలో తిరుగుబాటు స్వరం విని పించడంతో అసెంబ్లీ ఎన్నికలలో ఈ పార్టీలు ఉమ్మడి అభ్యర్థులను నిలిపే అవకాశం కనిపించడం లేదు. నవంబర్ 17న జరిగే ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం పూర్తి కావస్తున్నా 'మిత్ర'పక్షాల మధ్య ఏకీభావం కని పించకపోవడంతో కాంగ్రెస్ మరోసారి గట్టి దెబ్బతినే అవకాశం ఉన్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. మిత్ర పక్షాలతో సీట్లు సర్దుబాటు కాకపోవడం ఒక తలనొప్పి అయితే, పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలు పెరిగి పోవడం కాంగ్రెస్‌కు మరో పెద్దతలనొప్పిగా మారింది. చివరి నిముషం దాకా అభ్యర్థులను మార్చడాన్ని బట్టి పార్టీలో అసంతృప్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోంది. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో విని పిస్తున్న అపస్వరాలు భవిష్యత్తులో కాంగ్రెస్‌కుమరిన్ని సమస్యలు తేగలవని కూడా భావిస్తున్నారు. ఏ ఎన్ని కలు వచ్చినా కలిసి పనిచేయాలని కూటమిలోని కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు మధ్య ప్రారంభంలోనే అవగాహన కుదిరింది. అయితే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఒక్కసీటు కూడా కేటాయించకపోవ డం పట్ల ఎస్పీఅధినేత అఖిలేష్ యాదవ్ మండిపడు తున్నారు. రాష్ట్రంలోని మొత్తం 230 సీట్లలో ఒక్కటి మినహా మిగిలిన అన్ని చోట్ల కాంగ్రెస్ తన అభ్య ర్థులను ప్రకటించింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అఖిలేష్ తమ పార్టీ అభ్యర్థులను కూడా ప్రకటించారు.ఎస్పీకి ఐదు సీట్లు ఇస్తామని కాంగ్రెస్ తొలుత వాగ్దానం చేసింది. ఆ మేరకు ఆ రెండుపార్టీల



కమల్‌నాథ్

మధ్య ఒక అవగాహన కుదిరింది కూడా. కానీ చివరికి 229 సీట్లలో కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటిచింది. ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెస్‌లోని నేతల ఒత్తి డులే. ఏ సీటు విషయంలోను నేతల నుంచి రాజీ ధోరణి కనిపించకపోవడంతో చివరికి వారికే టిక్కెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ అగ్రనేతలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్‌లు తమపార్టీ నేతలను చివరివరకు చుట్టూతిప్పు కొని చివరికి మొండిచేయి చూపారంటూ అఖిలేష్ చేసిన వ్యాఖ్య సంచలనం సృష్టించింది. ముందు ముందు ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని అప్పుడే హెచ్చరిక కూడా ఆయన చేశారు. కాంగ్రెస్ పిసిసి చీఫ్ అయిన కమల్ నాథ్ ఇటు అభ్యర్థుల నుంచి, అటు అధిష్టానం నుంచి వచ్చే ఒత్తిడులు తట్టుకోలేక తప్పించుకు తిరుగుతున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తు న్నారు. ఇక జెడి(యు) కూడా ఎస్పీ తరహాలోనే కాంగ్రెస్‌ను నిశితంగా విమర్శిస్తోంది. కాంగ్రెస్ తమకు కూడా అటువంటి అన్యాయమే చేసిందనీ, అందువల్ల తాము కూడా స్వతంత్రంగా బరిలోకి దిగుతున్నామనీ ఆ పార్టీ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రకటించ దాన్ని బట్టి కూటమిలోని మరో పెద్దపార్టీ కూడా కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నదనే అభిప్రాయమే వినిపిస్తోంది. కాంగ్రెస్‌కు మిత్రపక్షం కారణంగా మధ్యప్రదేశ్‌లో తన ఉనికిని చాటుకోవాలని భావించి కనీసం ఐదు సీట్లివ్వాలని జెడి(యు) కోరింది. తొలుత ఆ డిమాండ్‌ను కూడా కమల్‌నాథ్ ఆమోదించారు గాని, చివరికి జెడియుకు ఒక్క సీటు కూడా కేటా యించలేకపోయారు. దానితో తాము కూడా ఒంట రిగా పోటీ చేస్తామని నితీష్ ప్రకటించారు. అయితే ఎస్పీకి ఉన్న బలం మధ్యప్రదేశ్‌లో జెడి(యు)కు లేకపోవడంతో ఒంటరి పోటీవల్ల ఆపార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని పరిశీలకులు భావిస్తున్నారు. ఎస్పీకి మధ్య ప్రదేశ్‌లోని కొన్ని నియోజకవర్గాలలో బలమైన ఓటు బ్యాంకు ఉండడంతో రెండు,మూడు స్థానాల వరకు గెలుపొందే అవకాశాలున్నాయి. ఎస్పీ తొమ్మిది మంది అభ్యర్థులతో తొలుత జాబితా విడు దల చేసింది. తర్వాత మరో 24 స్థానాలకూ అభ్యర్థు లను ప్రకటించింది. వాటిలో చాలా చోట్ల కాంగ్రెస్, ఎస్పీ అభ్యర్థులు ముఖాముఖి తలపడుతున్నారు. ఎస్పీ చీల్చే ఓట్ల వల్ల బిజెపికి మేలు జరుగుతుందనీ, కాంగ్రెస్ మరింత నష్టపోతుందనీ వినిపిస్తోంది. కూటమి వైఫల్యాలు ఇలా పెరిగితే జాతీయ ఎన్నికల్లో 'ఇండియా' ఏం ప్రభావం చూపుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆ పార్టీల తీరు ఇలాగే ఉంటే, లోక్‌సభ ఎన్నికల్లో కూడా 'ఇండియా' కూటమి ఏమీ ప్రభావం చూపకపోవచ్చనే అభిప్రాయమే వినిపి స్తోంది. జెడియు, ఎస్పీ కూటమిలో లేనట్లయితే మిగిలిన పార్టీలు ఉన్నా ఎక్కువ ప్రభావం ఉండదనే అంటు న్నారు. ముందు ముందు ఈ పార్టీల వైఖరి ఎలా ఉంటుందో చూడాలి. ●


---

పాకిస్థాన్

# దశ తిరిగిందా!

**గన్ని మోహన్**

మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ గతవారం తిరిగి పాక్‌లోకి ప్రవేశించడం తో రాజకీయ కార్యకలాపాలలో ఒక్క సారిగా 'చురుకుదనం' వచ్చింది. నాలు గేళ్ల 'అజ్ఞాతవాసం' తర్వాత ఆయన మళ్లీ స్వదేశానికి రావడంతో ఆశ్చర్యమే మీ లేకపోయినా అప్పుడు ఎందుకు వెళ్లారు? ఇప్పుడెందుకొచ్చారు? అనే ప్రశ్నలే అందరిలో తలెత్తుతున్నాయి. ఎందుకంటే నాలుగేళ్ల క్రితం ఆయన లండన్ వెళ్లిపోయి చికిత్స కోసమంటూ చాలాకాలం ఉన్నారు. తర్వాత స్వస్థత చేకూరినా తిరిగిరాలేదు. లండన్‌లోనే ఉన్నారో, ఇంకెక్కడైనా వెళ్లారో కుటుంబ సభ్యులు, అంతరంగిక మిత్రులకూ మాత్రమే తెలిసి ఉండవచ్చు.దానికి ప్రధాన కారణం ఆయన బలవం తంగా అప్పుడు పాక్ నుంచి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడడమే. గతంలో మూడుసార్లు ప్రధానమంత్రిగా ఉన్నా,దాని వెనుక సైన్యం మద్దతు బలంగా ఉండడం తో మళ్లీమళ్లీ అధికారంలోకి రాగలిగారు. చివరికి పద విని కోల్పోయింది కూడా ఆ సైన్యం వల్లనే. అయితే, గతవారం తిరిగి లాహోర్‌కు వచ్చినపుడు కనిపించిన జనస్పందనను చూస్తే,ప్రజలలో ఆయనకు గలఆదరణ ఎంతమాత్రం తగ్గలేదనే అనిపిస్తుంది.ఆయన పునరాగ మనంలో కూడా 'సైనికపాత్ర' ఉండవచ్చు. ప్రస్తుతం జైలులో ఉన్న తాజా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు దీటైన నేత అవసరం ఉన్నందునే నవాజ్‌ను సైన్యం మళ్లీ రప్పించి ఉంటుందనే అభిప్రాయం అందుకే వినిపిస్తోంది. ఆయన వచ్చిన మూడురోజుల్లోనే కోర్టు నుంచి బెయిల్ లభించడం కూడా నాటకీయంగానే జరిగింది.'లయన్ ఆఫ్ పంజాబ్'గా పేరు తెచ్చుకున్న నవాజ్ షరీఫ్ రాజకీయాలలో 'ఎదురులేని మనిషి' అనిపించుకొన్నా, కొన్ని సందర్భాలలో సైనిక పాలకు లకు తలొగ్గక తప్పలేదు. 2017లో సైన్యం ఆగ్రహా నికి గురై ప్రధాని పదవిని కోల్పోవడం, తర్వాత అవి నీతి కేసుల్లో శిక్షపడి లండన్‌కు వెళ్లిపోవడం బాహ్యం గా కనిపించే అంశాలే అయినా,తల్లి, భార్య చనిపోయి నా ఆయన స్వదేశానికి రాలేకపోయారంటేనే అంతకు మించిన బలమైన కారణాలు ఇంకా ఏవో ఉంటాయనే అనిపిస్తుంది. ఆయన స్థాపించిన 'పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్' (పిఎంఎల్ఎన్) పార్టీ కూడా ఈనాలుగేళ్ల గా స్తబ్దుగానే ఉండిపోయింది. మూడుసార్లు ప్రధాని అయినా ఒక్కసారి కూడా పదవీకాలాన్ని పూర్తి చేయ లేకపోయారు.ఆయన సోదరుడు షహబాజ్ ఒక సంద ర్భంలో సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వంవహించినా, ఆయన కూడా పదవిని నిలుపుకొనలేకపోయారు. బెన జీర్ భుట్టో, హత్య తర్వాత ఆమె పార్టీ కూడా రాణిం చకపోవడం,మరో పెద్దపార్టీ లేకపోవడంతో పాక్ రాజ కీయరంగంలో 'పెద్ద వెలితి' ఏర్పడింది.ఇప్పుడునవాజ్ తిరిగిరావడంతో ఆ వెలితి భర్తీ కావచ్చనే పరిశీలకులు భావిస్తున్నారు.సైన్యం2017 లో నవాజ్‌ను పదవీచ్యుతిని చేసిన తర్వాత గత ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రుల య్యారు. క్రికెట్‌స్టార్‌గా ఒక ప్పుడు రాణించిన ఇమ్రాన్ ఖాన్ కూడా రాజకీయాల్లోకి వచ్చి ఓ కుదుపు కుదిపినా



నవాజ్ షరీఫ్

అవినీతి కుంభకోణాల ఊబిలో చిక్కుకొని ప్రస్తుతం జైలుశిక్ష అనుభస్తున్నాడు. తర్వాత సైన్యంతో నవాజ్ రాజీపడడం వల్లనే అతని తమ్ముడు షహబాజ్‌కు అధి కారం లభించిందని భావించారు. రెండు తీవ్రమైన అవినీతి కేసుల్లో అరెస్టయిన నవాజ్ చికిత్స నిమిత్తం లండన్ వెళ్లిపోయినా,సైన్యంతో మంతనాలు సాగిస్తూ నే ఉన్నారని, రాజీ కుదరడం వల్లనే తిరిగి సొంత గడ్డపైకి రాగలిగారనీ అంటున్నారు.గతంలో అల్-అజీజియా కేసులో ఆయనకు పడిన ఏడుసంవత్సరాల జైలుశిక్షను పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసిం ది. మరో రెండు అవినీతి కేసుల్లో ప్రత్యేక కోర్టులు ఆయనకు బెయిలు మంజూరు చేశాయి. దానితో ఆయన ఎన్నికల పోటీకి ఇక అడ్డులేదని పరిశీలకులు భావిస్తున్నారు. జనవరిలో జరిగే సాధారణ ఎన్నికల్లో మళ్లీ నవాజ్ ప్రభుత్వాన్ని రప్పించి ఇమ్రాన్‌ను శాశ్వతంగా జైలులో ఉంచడం సైన్యం ఎత్తుగడ అయి ఉండవచ్చు. ప్రస్తుతం అటువంటి సంకేతాలే కనిపి స్తున్నాయి. అధికారిక రహస్యాల వెల్లడి కేసులో కూడా ఇమ్రాన్ అరెస్టవడంతో ఆయనను విడుదల చేయడంగాని, బెయిలు ఇవ్వడంగాని జరగకపోవచ్చనే తెలుస్తోంది.తన నిర్బంధంపై ఆయన గత బుధవారం ఇస్లామాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారుగాని, ఆయ నకు ఎలాంటి ఊరట లభించే అవకాశాలు లేకపోవ చ్చు.గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మాణం ద్వారా ఇమ్రాన్ ప్రభుత్వాన్ని తొలగించడం, తర్వాత ఆయనకు జైలుశిక్ష విధించడంలో పాక్‌లో తీవ్ర అని శ్చిత పరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. ఆపద్ధర్మ ప్రభు త్వం ఏర్పాటైన, షెహబాజ్‌ను నాయకత్వ పటిమ లేకపోవడం వల్ల అంతర్జాతీయంగా పాక్ మరికొన్ని సమస్యలు ఎదుర్కొనవలసిన పరిస్థితి కూడా ఏర్ప డింది. ఈ దశలో నవాజ్ సైన్యంతో రాజీపడడం, ఎన్నికల కమిషన్ జనరి చివరిలోగా సాధారణ ఎన్నికలు జరుపుతామని ప్రకటిండంతో మళ్లీ రాజకీయ వాతావరణం వేడెక్కింది. అమెరికా కూడా నవాజ్ పట్ల సానుభూతితో ఉందని అంటున్నారు. ఇమ్రాన్ కంటే నవాజ్ ప్రధానిగా ఉంటేనే తనకు మేలని అమెరికా భావిస్తున్నట్లు న్యూయార్క్ పత్రికలు పేర్కొంటున్నాయి. ఈ కారణాలన్నింటిని వల్లనే నవాజ్ కోర్టు శిక్షల నుంచి తేలికగా బయటపడ్డారనీ, గతవారం ఆయనను హైకోర్టులో హాజరుపరచినప్పుడు కొద్ది నిమిషాలలోనే తేలికగా స్వేచ్ఛ లభించిందనీ తెలుస్తోంది. రెండు అవినీతి కేసులలో ఆయనకు పడిన శిక్షను కూడా హైకోర్టు సస్పెండ్ చేయడంతో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. వచ్చే ఎన్నికల్లో నవాజ్‌పార్టీ పిఎంఎల్(ఎన్) విజయం సాధిస్తే సైన్యం చెప్పినమాట నవాజ్ వింటారో, లేక ఆయన చెప్పిన మాటను సైన్యమే వింటుందో చూడాలి. నాలుగోసారి ప్రధాని అయిన తర్వాతనైనా ఆయన పూర్తికాలం పదవిలో కొనసాగగలిగితే పాక్ రాజకీయం మారినట్లే అనుకోవాలి. ●


---

# ఆధిపత్య భావజాలం అంతరించడం అవసరం



సుంకవల్లి సత్తిరాజు

స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాయ డం, కోట్లాది మంది విధిరాతలను తామే నిర్ణయించ డం,తమ దురహంకారానికి, ఉన్మా దానికి, ఉద్వేగానికి అమాయకుల ప్రాణాలను బలిపెట్టడం, మానవ ప్రపంచంలో చోటు చేసుకుంటున్న వికృత నైజానికి పరాకాష్ఠ.నాగరిక ప్రపంచంలో ఆధిపత్యం కోసం ప్రజలను హింసించడం అత్యంత అనాగరికం.ఇప్పటికే ఈ ప్రపంచంలో ఎన్నోయుద్ధాలు జరిగాయి. రెండు మహాప్రపంచ సంగ్రామాలు మిగిల్చిన చేదు అనుభవాల ఫలితాలను ఇంకా మనం చవిచూస్తూనే ఉన్నాం. అయినా ఈ యుద్ధాల నుండి గుణపాఠాలు నేర్చుకోలేకపోయాం.మానవ కళే బరాల గుట్టల్లో విజయంకోసం శ్రమిస్తున్న యుద్ధోన్మాదులు వాస్త వం గ్రహించాలి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత ప్రచ్ఛన్న యుద్ధం పరిసమాప్తమైందని,ప్రపంచ శాంతి నెలకొం టుందని ఊహించాం.కానీ అమెరికా, రష్యాల ఆధిపత్య భావజా లం అంతరించలేదు. ప్రపంచానికి యుద్ధోన్మాద ముప్పు తొలగ లేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్యకొనసాగుతున్న యుద్ధం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం గత ఇరవై నెలలుగా అప్రతిహతంగా కొనసాగుతున్నది. ఇప్పటికే ఈ యుద్ధంలో వేలాది మంది సైనికులు హతులయ్యారు. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.ఎంతో మంది క్షతగాత్రులయ్యారు.ఇరువైపులా భారీనష్టం సంభవించింది. ఎక్కడ చూసినా ఆక్రందనలు.ఎక్కడ చూసినా పీనుగుల గుట్టలు, ఎక్కడ చూసినా కన్నీటి సుడిగుండాలు.మానవ రక్తం ఏరులైపారుతున్న ది. అయినా చలనం లేని ప్రపంచం చోద్యం చూస్తున్నది. మా వరకూ రాదులే అనుకుంటూ మొద్దునిద్దుర నటిస్తున్నది. అమెరికా సారథ్యంలోని నాటో హుంకరింపులు, అణ్వాయుధ బలిమితో రష్యా కవ్వింపులు వెరసి ఉక్రెయిన్ రణక్షేత్రంలో రక్తపుటేరులను పారిస్తున్నది. ఎవరి ప్రయోజనాలు వారికి ముఖ్యం. యుద్ధాల వలన వినాశనమే తప్ప ప్రపంచానికి ఒరిగేదేమీ లేదు. గతించిన చరిత్ర మిగిల్చిన గాయాల నుండి గుణపాఠాలు నేర్వకుండావివిధ దేశాలు అహంకారంతో యుద్ధమేఘాలను సృష్టించి ప్రజలను భయోత్పాతానికి గురి చేయడం క్షంతవ్యం కాదు. చిరుచినుకులే పెనువానగా మారి, మహాప్రళయానికి దారితీసినట్టు వివిధ దేశాల మధ్యనెలకొన్న చిన్నచిన్న తగాదాలు యుద్ధానికి దారితీసే పరిస్థి తులు ఏర్పడడం ఆందోళనకరం. గతమంతా రుధిరంతో తడిసిన నేలంతా యుద్ధాల వలనకలిగే విలయాలకు సాక్షీభూతం. అయిన ప్పటికీ యుద్ధంవైపే మానవ పయనం మరుభూమికి మరో దగ్గర దారిలా అగుపిస్తున్నది.అమెరికా దురహంకారానికి అప్పటి సోవి యెట్ యూనియన్ అడుగడుగునా అడ్డుపడేది. ప్రపంచ దేశాల మెప్పుకోసం ప్రజాస్వామ్యంవైపు పరిపాలన అంటూ అప్పటిసోవి యెట్ సారథి మిఖాయిల్ గోర్బచేవ్ తీసుకొచ్చిన సంస్కరణలు సోవియెట్ యూనియన్‌ను విచ్ఛిన్నం చేశాయి. బైపోలార్ వరల్డ్ విచ్ఛిన్నమై అమెరికా నాయకత్వంలో యూనిపోలార్ వరల్డ్ ఆవి ర్భవించింది. అయినా అమెరికా,రష్యాల మధ్య విభేదాలు అంతం కాలేదు.ఆధిపత్యపోకడలు అంతరించలేదు.ఒకప్పటి తన భూభాగ మైన ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలని నిర్ణయించుకోవడాన్ని రష్యా జీర్ణించుకోలేకపోయింది. అమెరికా కుటీలనీతిని పరిపాలనా అనుభవం లేని జెలెన్‌స్కీ అర్థంచేసుకోలేదు.ప్రస్తుతంజరుగుతున్న ఉక్రెయిన్, రష్యాయుద్ధ బీభత్సం.ఈ యుద్ధంలో ఎవరు గెలిచినా నిజంగా ఓడింది ఉక్రెయిన్ మాత్రమే అవుతుంది. కుప్పకూలిన ఆర్థికవ్యవస్థ శిథిలమైన ఆకాశహార్మ్యాలు దెబ్బతిన్న ప్రజాజీవనం, ఇలా ఎటు చూసినా ఉక్రెయిన్ భారీమూల్యమే చెల్లించింది. ఉక్రె యిన్ పునర్నిర్మాణం ఇప్పట్లో సాధ్యంకాని పని. ఇకనైనా ప్రపం చం ఈ యుద్ధాలను నివారించాలి. నడుస్తున్నచరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలి. ఉగ్రవాదం పేరుతో సామ్రాజ్య వాదకాంక్షతో ప్రస్తుతం ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమ నించి అప్రమత్తంగా మెలగాలి. ప్రపంచంలో మరోబలమైన దేశం చైనా కూడా సామ్రాజ్యవాద కాంక్షతో చెలరేగిపోతున్నది.ప్రస్తుతం భారత్‌పట్ల చైనా ప్రదర్శిస్తున్న మొండివైఖరి ఆక్షేపణీయం. ఇరు దేశాల నడుమ యుద్ధం కనుక సంభవిస్తే కలగబోయే విపత్కర



పరిణామాలు కేవలం ఇరుదేశాలకే కాదు యావత్ ప్రపంచ మాన వాళి మనుగడకే శరాఘాతం.1956 నుంచి భారత్ చైనాల మధ్య సంబంధాలు క్షీణించడం ప్రారంభించాయి. భారత్,చైనా, మయ న్మార్‌ల మధ్య కుదిరిన పంచశీల ఒప్పందానికి ఆరున్నరదశాబ్దాలు దాటింది.చైనాతో సత్సంబంధాలు మాత్రం నెలకొనలేదు. భారత్, చైనాల మధ్య సరిహద్దురేఖ వాస్తవాధీన రేఖను చైనా గౌరవిం చదు. చైనా కన్ను సియాచిన్ గ్లేసియర్‌పై ఉంది. లడఖ్‌లో చైనా కవ్వింపులు దేనికి సంకేతం? భారత ఈశాన్య రాష్ట్రాలపై చైనా కన్నుపడడం ఆక్షేపణీయం. అందువలనే భారత్ చైనా పట్ల కఠిన వైఖరి అవలంభిస్తున్నది. చైనా-మయన్మార్, ఇండియా, చైనాల మధ్య సంబంధాలు క్షీణించాయి. భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసం ఉన్నది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారతదేశ శాంతి వచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితేక్రమేపీ భారతదేశం కూడా ఈవాస్తవాన్ని గ్రహించి, దూకు డుగా ముందుకు సాగడం హర్షదాయకం.భారతదేశానికి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇతర దేశాలవల్ల పీడించబడ్డ వారికి ఆశ్రయం కల్పించిన నేపథ్యం ఉంది. బంగ్లాదేశ్ విమోచనలో కీలక భూమిక పోషించడంలోనూ,టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ఆశ్ర యం కల్పించడంలోను, అప్పటి పాలస్తీనా నాయకుడు దివంగత యాసర్ అరాఫత్‌కు మద్దతు నివ్వడంలోను,ఎల్.టి.టి.ఇ దాడుల నుండి శ్రీలంకను కాపాడటంలోనూ భారతదేశం పోషించిన పాత్ర శ్లాఘనీయం. అయితే ఈ చర్య వలన భారత్‌కు జరిగిన నష్టం భర్తీ చేయలేనిది. ఇటీవల ఇజ్రాయిల్‌పై హమాస్ జరిపిన దాడి అమానుషం.ఈ విషయంలో భారత్‌తోసహా పలుదేశాలు ఇజ్రాయి ల్‌కు అండగా నిలబడ్డాయి.మనదేశ ప్రయోజనాలను సైతంపక్కన పెట్టి, బలహీన దేశాల పట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. చైనా అండ చూసుకుని, రెచ్చిపోయిన నేపాల్, పాకిస్థాన్‌లు ఇప్పుడు భారతదేశాన్ని స్తుతిం చడం 'అందితే జుట్టు అందకపోతే కాళ్లు' అన్న చందంగా ఉంది. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏదేశం పైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయనియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడు గునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది.పాక్ పాలకులు అన్ని ఒప్పం దాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురిచేశారు. పంజాబ్ కాశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరువరాదు. కాశ్మీర్ యువతను రెచ్చగొట్టి భారత్‌పై విద్వేషాలను రెచ్చగొట్టడం,జీహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి, ప్రజల ధన,మాన ప్రాణా లతో చెలగాటమాడిన పాక్ ప్రస్తుత పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంది. దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. పాక్ తాను నాశనమైనప్పటికీ భారత్‌ను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టాలనిప్రయత్నించింది. ఇప్పుడు ఆ దేశ ప్రజలే పాకి స్థాన్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేయడం గమ నార్హం.కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టుగా పాక్ ప్రజలే భారత్ వైపు నిలబడుతున్నారు. భారతదేశానికి పొరుగున ఉన్న శ్రీలంక లోకి అడుగుపెట్టాలని చైనా ప్రయత్నించింది. హిందూ సముద్ర జలాల్లో తిష్టవేసి భారత్ సమగ్రతను దెబ్బతీయాలని చైనా విశ్వ ప్రయత్నం చేసింది. శ్రీలంకను అప్పట్లో ముంచింది గతంలో ఎల్ టిటిఇని అదుపుచేయాలనే నెపంతో శ్రీలంకలోకి అడుగుపెట్టడానికి యత్నించిన చైనాకు అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. రెండవ ప్రపంచ సంగ్రామం చివరిదశలో జపాన్ నగ రాలైన హిరోషిమా నాగసాకి నగరాలు అణువిధ్వంసంతో అతలా కుతలమైపోయాయి. ఈనాటికీ అక్కడి ప్రజలు నాటి అణుయుద్ధ ప్రభావం నుండి కోలుకోలేదు.విధ్వంసం చేయడంసులభం. నిర్మా ణమే కష్టం.గత ప్రపంచ యుద్ధాల అనుభవ సారాంశమిదే. ప్రస్తుత ప్రపంచ మనుగడ వివిధ దేశాల ముఖ్యంగా అగ్రరాజ్యాల విజ్ఞతపైనే ఆధారపడి ఉంది.సామ్రాజ్య విస్తరణకు, యుద్ధకాంక్షకు స్వస్తిచెప్పి, శాంతియుతమైన వాతావరణంలో సమస్యల పరిష్కా రానికి నిష్పక్షపాతమైన, అరమరికలు లేని ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలి.యుద్ధతంత్రానికి స్వస్తి చెప్పి శాంతిమం త్రం జపించడమే ప్రస్తుత ప్రపంచసమస్యలకు,యుద్ధ నివారణకు ఏకైక సూత్రం. విద్వేషాలు రగిలి ఉన్మాదమే సామ్రాజ్యవాదమై గర్జిస్తే నింగినంటిన మానవఖ్యాతి మసకబారి మానవత్వం మోదు గామారుతుంది.గతకాలంలో జరిగిన యుద్ధఫలితాలు ప్రపంచానికి విషాదగేయాలను మిగిల్చాయి. చెడు ఫలితాలతో చేదు అనుభవా లను పాఠాలుగా నేర్పాయి. ఈ పాఠాలు గుణపాఠాలు కావాలి. భవిష్యత్తులో యుద్ధాలంటే భయోత్పాతం కలగాలి.ప్రపంచ శాంతి కోసం పాటుబడే మరో అంతర్జాతీయ వేదిక కావాలి. ●





# ఇజ్రాయెల్ దాడిలో హమాస్ వైమానిక దళాధిపతి హతం

## భూతలదాడులు పెరగడంతో హోరాహోరీ పోరు

**జెరుసలెం,అక్టోబరు 28:** హమాస్‌కు చెందిన వైమానిక దళ అధిపతి ఇస్సామ్ అబూ రుక్బే.. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమయ్యాడు. శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో అతను చనిపోయినట్లు ఇజ్రాయెల్ పేర్కొన్నది. హమాస్ ఉగ్రగ్రూపుకు చెందిన డ్రోన్లు, ఏరియల్ వెహికల్స్, ప్యారాగ్లైడర్లు ఏరియల్ డిటెక్షన్ సిస్టమ్స్‌ను అబూ రక్బే మేనేజ్ చేసేవాడని ఇజ్రాయెల్ మిలిటరీ పేర్కొన్నది. అక్టోబర్ 7వ తేదీన అబూ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన భీకర రాకెట్ దాడిలో అబూ రుక్బే కీలక పాత్ర పోషించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. రుక్బే ఆదేశాల ప్రకారమే హమాస్‌కు చెందిన పారాగ్లైడర్లు దక్షిణ ఇజ్రాయెల్ భూభాగంలోకి వచ్చినట్లు ఐడీఎఫ్ తెలిపింది. తమ రక్షణ దళాల పోస్టులపై డ్రోన్లతో దాడి చేసింది కూడా రుక్బేనేనని అని ఇజ్రాయెల్ పేర్కొంది. అక్టోబర్ 14వ తేదీన జరిగిన దాడిలో హమాస్ ఏరియల్ ఫోర్సెస్‌కు చెందిన మాజీచీఫ్ మురాద్ అబూ హతమైనట్లు గతంలో ఐడీఎఫ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

### 100 ఫైటర్ జెట్స్‌తో గాజాపై అటాక్


శుక్రవారం రాత్రి వంద ఫైటర్‌జెట్స్‌తో విరుచుకు పడింది. ఇజ్రాయెల్ హమాస్ టార్గెట్లను ధ్వంసం చేసింది. సుమారు 150 టార్గెట్లను పేల్చివేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడి చేసింది. శుక్రవారంరాత్రి సుమారు 100ఫైటర్ జెట్‌తో అటాక్‌చేసినట్లు తెలుస్తోంది. హమాస్‌కు చెందిన వందలాది టార్గెట్లను ధ్వంసం చేశారు. సుమారు వంద ఫైటర్ జెట్స్‌తో అటాక్ చేశామని ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్స్ బ్రిగేడర్ జనరల్ గిలాడ్ కీనన్ తెలిపారు. గాజా స్ట్రిప్‌లోఉన్న ఉత్తర భాగాన్ని ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రౌండ్ ఆపరేషన్‌కు చెందిన టెంపోను ఇజ్రాయెల్ ఆర్మీ పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది. భారీస్థాయిలో పేలుళ్లు జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వైమానిక దాడితో కమ్యూనికేషన్ వ్యవస్థలన్నీ దెబ్బతింటున్నాయి.

### 200 హెలికాప్టర్లతో ఇరాన్ యుద్ధ విన్యాసాలు!

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మధ్య ఇరాన్ సైన్యం 200 హెలికాప్టర్లతో యుద్ధ విన్యాసాలు ప్రారంభించింది. ఇరాన్ మీడియా ఈ సమాచారాన్ని ప్రపంచం ముందు వెల్లడించింది. మధ్య ప్రాచ్యంలో యుద్ధ భయాల మధ్యఅణుశక్తి బద్ధంగా ఇరాన్‌కు చెంది ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ .. ఎస్ఫహాన్‌లో రెండు రోజుల సైనిక విన్యాసాలను ప్రారంభించారు. ఇరాన్ ఆర్మీ కమాండర్ ఒకరు ఇరాన్ ప్రభుత్వ మీడియాతో మాట్లాడుతూ ఈ మాక్ డ్రిల్ వెనుక ఉన్న ఉద్దేశమయం ఇరాక్‌కున్న శత్రువులను హెచ్చరించడమేనని అన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ హమాష్ మధ్య యుద్ధంలో హమాస్‌కు ఇరాన్ బహిరంగంగా మద్దతు ఇస్తోంది.ఇరాన్ సైన్యం యుద్ధ విన్యాసాలు చేపట్టిన నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్ అబ్దుల్లా హియాన్ ఒక ప్రకటన విడుదల చేసి, ఇజ్రాయెల్‌కు బహిరంగ హెచ్చరిక జారీ చేశారు.' గాజాపై ఇజ్రాయెల్ తన యుద్ధ నేరాలను ఆపకపోతే, ఆ దేశం ఇతర కూటములతో కూడా పోరాడవలసిన దుస్థితికిచేరుకుంటుందని, అప్పుడు ఆదేశం ఎదుర్కొబోయే పరిస్థితులను ఆపడం అసాధ్యమని హెచ్చరించారు. కాగా ఇరాన్ హెచ్చరికలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా ఉన్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అతిపెద్ద ఆస్పత్రి కాదు.. హమాస్ ప్రధాన కార్యాలయమూ అదే: ఇజ్రాయెల్ ఆరోపణ**

గాజాలోని అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి.. హమాస్ ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయం గానూ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఉగ్రసంస్థ హమాస్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులకు పాల్పడుతోంది. పూర్తిస్థాయి భూతల దాడులకు సన్నాహకంగా కొన్ని రోజులుగా గాజాలోని లక్షిత ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎఫ్ కీలక విషయం వెల్లడించింది. గాజాలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి అయిన 'అల్-షిఫా' కేవలం హాస్పిటల్ మాత్రమే కాదని, అది హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయంగా కూడా ఉందని ఆరోపించింది. దీనికి సంబంధించి నిఘా వర్గాల ఆధారిత ఓ యానిమేటెడ్ విడియోను ఎక్స్' వేదికగా విడుదల చేసింది.




ఆస్పత్రి భవనం కింద భూగర్భంలో ఓ నివాసం ఉన్నట్లు వీడియోలో ఐడిఎఫ్ చూపించింది. గాజాలోని రహస్య ఉగ్రవాద స్థావరాలను బట్టబయలు చేస్తామని హెచ్చరించింది. మరోవైపు శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ ఉగ్రవాది అబు రకాబా హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. హమాస్ యువివిలు, డ్రోన్లు పారాగ్లైడర్లు, ఏరియల్ డిటెక్షన్, డిఫెన్స్‌కు అతడే బాధ్యత వహించినట్లు తెలిపింది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడి ప్రణాళికలో అబురకాబా పాలుపంచుకున్నాడని, పారాగ్లైడర్‌లతో ఇజ్రాయెల్‌లోకి చొరబడిన ఉగ్రవాదులకు సూచనలు ఇచ్చాడని పేర్కొంది. ఇజ్రాయెల్ పోస్టులపై డ్రోన్ దాడులకూ బాధ్యత వహించినట్లు ఆరోపించింది.

ఇదిలా ఉండగా ఇంధనం, ఆహారం, విద్యుత్ కొరతతో అల్-షిఫా ఆస్పత్రిలో పరిస్థితులు దయనీయంగా మారాయి. వైమానిక దాడుల నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు గానూ పౌరులు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఆస్పత్రి కిక్కిరిసి పోయింది. ఇక్కడి ఇంక్యుబేటర్లలో ఉన్న శిశువుల విషయంలో ఎన్‌జిఓలు వైద్యులు ఆందోళన చెందుతున్నారు. ఇంక్యుబేటర్లకు విద్యుత్ సరఫరా నిలిచి పోతే అనేకమంది శిశువుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. వెంటనే అవసరమైన వైద్య సామగ్రిని పంపించాలని, లేదా భారీ విపత్తు ఎదురవుతుందని అల్-షిఫా ఆస్పత్రి వైద్యుడు నాసర్ బుల్బుల్ అన్నారు.

**ఇజ్రాయెల్‌తో భూతల పోరుకు సిద్ధమే : హమాస్**

గాజాపై భూతల దాడులకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్న ఇజ్రాయెల్.. ఆ దిశగా క్రమంగా ముందడుగేస్తోంది. కొన్ని లక్ష్యాలపై ఇప్పటికే దాడిచేసింది. అయితే, ఇజ్రాయెల్ దాడులను తిప్పికొట్టేందుకు తాము కూడా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని హమాస్ తాజా ప్రకటించింది. 'హమాస్ మిలిటరి విభాగంలోని అల్ కస్సామ్ బ్రిగేడ్లు, ఇతర బలగాలు.. ఇజ్రాయెల్ దూకుడును ఎదుర్కొనేందుకు, ఆ దేశ చొరబాట్లను భగ్నం చేసేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. నెతన్యాహు, అతడి సైన్యం గాజాలో ఎటువంటి విజయాన్ని సాధించలేరు' అని పేర్కొంది.

## గాజాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా ఓటింగ్.. భారత్ దూరం



**న్యూయార్క్,అక్టోబరు 28:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడికి వ్యతిరేకంగా ఐరాసలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. హమాస్ ఉగ్రదాడితో ఇజ్రాయెల్ గాజాపై ప్రతిదాడులు చేస్తోంది. ఈ తీవ్ర ఘర్షణ వేళ మానవతా దృక్పథంతో తక్షణమే ఇరువర్గాల మధ్య సంధికి పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఎలాంటి అవరోధం లేకుండా గాజాకు మానవతా సాయం అందాలని అందులో పేర్కొన్నారు. అయితే ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. దానిలో హమాస్ దాడి గురించి ప్రస్తావన లేకపోవడమే భారత్ గైర్హాజరీకి కారణంగా కనిపిస్తోంది. మొత్తం 40 దేశాల మద్దతుతో జోర్డాన్ ఐరాస అత్యవసర ప్రత్యేక సెషన్‌లో ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.పౌరుల రక్షణ చట్టపరమైన మానవతా బాధ్యతలను సమర్థించడయ పేరిట తీసుకువచ్చిన ఈ తీర్మానం ఆమోదం పొందింది. 120 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా, 14 దేశాలు వ్యతిరేకించారు.45 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, ఉక్రేయిన్,యూకే,ఓటింగ్‌కు దూరంగా ఉన్న దేశాల జాబితాలో ఉన్నాయి.జోర్డాన్ ప్రవేశపెట్టిన ఈ తీర్మాణంలో మిలిటెంట్ గ్రూప్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీనిని అమెరికా తీవ్రంగా ఖండించింది. చెడును విస్మరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటింగ్‌కు ముందు అమెరికా మద్దతుతో కెనడా ఈ తీర్మానానికి సవరణ ప్రతిపాదించింది. ఆ పేరాను తీర్మానంలో చొప్పించాలని కోరింది.' అక్టోబర్7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిని, పౌరులను బందీలుగా చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలకులోబడి ఎటువంటి షరతులు లేకుండా బందీలను తక్షణమే విడుదల చేయాలి అని సవరణలో పేర్కొంది. ఆ ప్రతిపాదనకు భారత్‌తో సహా 87 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. 55 దేశాలు వ్యతిరేకించగా.. 23 దేశాలు దూరంగా ఉన్నాయి. అయతే ఆ సవరణకు మెజార్టీ రాకపోవడంతో దానిని తీర్మానంలోకి తీసుకోవడం వీలుపడలేదు. ఈ మేరకు ఐరాస 78వ సాధారణ అసెంబ్లీ అధ్యక్షుడు డాన్నిస్ ఫ్రాన్సిస్ వెల్లడించారు.

అక్టోబర్ 7న జరిగిన ఉగ్రదాడి దిగ్భ్రాంది కలిగించింది. దానిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మా ఆలోచనంతా బందీలుగామారి వారి గురించే ఎటువంటి షరతులు విధించకుండా ఆ తక్షణమ వాని విడుదల చేయాలని పిలుపునిస్తు న్నాం. ఉగ్రవాదం ప్రాణాంతకరమైంది. దానికి ఎలాంటి హద్దులు లేవు. ఇలాంటి ఉగ్రవాద చర్యలకు ఎలాంతి సమర్థన ఉండకూడదు. విభేదాలు పక్కన పెడదాం.ఉగ్రవాదాన్ని ఎమాత్రం సహించం అతాగే మానవతా సాయాన్ని స్వాగతిస్తున్నాం. దీనిని భారత్ కూడా తనవంతుసాయం అందించింది. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావారణాన్ని సృష్టించే దిశగా కృషి చేయాలని కోరుతున్నాం. ఈ దిశగా సభ స్పష్టమైన సందేశాన్ని పంపుతుందని ఆశిసిస్తున్నాం అని ఐరాసలో భారత్ స్పష్టం చేసింది.

## గీతాప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ కన్నుమూత

**లక్నో,అక్టోబరు 28:**గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ (90)కన్ను మూశారు. ఆయన 1950లో ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌లోని గల గీతా ప్రెస్‌లో ట్రస్ట్‌లో చేరారు. నగరంలోని సివిల్ లైన్స్‌లో గల హరిఓమ్‌నగర్ నివాసముంటున్న బైజ్‌నాథ్ అగర్వాల్ శుక్రవారం తుది శ్వాస విడిచారు. బైజ్‌నాథ్ అగర్వాల్ మృతిపై యూపీ సీంఎ యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తన



ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో ఇలా రాశారు. గోరఖ్‌పూర్‌లోని గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ మరణం విచారకరం. గత 40 సంవత్సరాలుగా గీతా ప్రెస్‌కు ధర్మకర్తగా బైజ్‌నాథ్ వ్యవహరించారు. ఆయన జీవితం ప్రజా సంక్షేమానికే అంకితమయ్యింది. శ్రీరాముడు తన పాదాల చెంత ఆయన ఆత్మకు చోటు కల్పించాలని వేడుకుంటున్నానని' అన్నారు.

## యుపిలో 50యేళ్లు దాటిన పోలీసులకు రిటైర్మెంట్



**లక్నో,అక్టోబరు 28:**పోలీసుల రిటైర్మెంట్ యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50ఏళ్లు దాటిన పోలీసుల నిర్బంధ పదవీ విరమణ కోసం స్క్రీనింగ్‌కు సంబంధిం ఉత్తర్వులు వెలువడ్డాయి. 50 ఏళ్లు నిండిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించి, తప్పనిసరి పదవీ విరమణ చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పోలీసుల జాబితాను నవంబర్ 30లోగా ఇవ్వాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.2023, మార్చి 31నాటికి 50 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సిబ్బందికి తప్పని సరిగా పదవీ విరమణ కోసం స్క్రీనింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం తన ఆదేశాలలో పేర్కొంది. 50ఏళ్లు పైబడిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించిన తర్వాత, నిర్ణీత తేదీలోగా నిర్బంధ పదవీ విరమణ చేయాల్సిన పోలీసుల జాబితాను అధికారులు ప్రధానకార్యాలయానికి పంపించనున్నారు.తమ సర్వీసులో అవినీతికి పాల్పడినట్లు లేదా చెడు ప్రవర్తన ఉన్నట్లు తేలితే అతనిని రిటైర్ చేయనున్నారు. పోలీసుల స్క్రీనింగ్‌లో వారి వార్షిక కాన్ఫిడెన్సియల్ రిపోర్టును పరిశీలించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను మెరుగు పరిచే లక్ష్యంతో యోగి ప్రభుత్వం పని చేస్తోంది. కొన్నిరోజుల క్రితం పోలీసుశాఖ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం లేని అధికారులు, ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో సమర్థవంతులైన వారికి బాధ్యతలు అప్పగించాలని సీఎం యోగి ఆదేశించారు.

## మాఫియా నేత ముక్తార్‌కు పదేళ్ల జైలు, రూ. 5 లక్షల జరిమానా

**ఘాజీపూర్ /లక్నో, అక్టోబరు 28:** మాఫియా నాయకుడి రాజకీయ నేతగా మారిన ముక్తార్ అన్సారీకి ఘాజీపూర్‌లోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు శుక్రవారం పదేళ్ల కారాగార శిక్ష విధించింది. దీంతోపాటు రూ. 5 లక్షల జరిమానాను అదనపు జిల్లా, సెషన్సు న్యాయమూర్తి అరవిందికుమార్ విధించారు. అలాగే అన్సారీ ముఠా సభ్యుడైన సోనుయాదవ్‌కు అయిదేళ్ల జైలుశిక్షతోపాటు రూ. 2 లక్షల జరిమానా వేశారు. ఈ మేరకు ఘాజీపూర్ జిల్లా అదనపు ప్రభుత్వ న్యాయవాది నీరజ్ శ్రీవాస్తవ వెల్లడించారు. ఉపాధ్యాయుడైన కపిల్‌దేవ్‌సింగ్ హత్య, వ్యాపారి మీర్ హసన్‌పై హత్యాయత్నం ఘటనల్లో అన్సారీపై 2010లో కరంద పోలీసు స్టేషన్‌లో గ్యాంగ్‌స్టర్ల చట్టం కింద కేసు నమోదయింది.

## 18 మంది ప్రాణాలు తీసిన నరహంతకుడి మృతి

### 2రోజుల తర్వాత ఊపిరి పీల్చుకున్న స్థానికులు



**న్యూయార్క్,అక్టోబరు 28:** అమెరికాలో రెండు రోజుల క్రితం కాల్పుల ఘటనలో నిందితుడు రాబర్డ్ మృతి చెందాడు. అతడు ఆత్మహత్యచేసుకుని ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని మైన్ రాష్ట్రంలో ఇటీవ చోటుచేసుకున్న భీకర కాల్పుల ఘటన నిందుతుడు రెండు రోజుల తర్వాత శవమై కన్పించాడు. శుక్రవారం రాత్రి అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించి ధ్రువీకరించారు. దీంతో రెండు రోజుల గాలింపు ఆపరేషన్‌ను పోలీసు ముగించగా.. నిందితుడి మృతితో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి మైన్ రాష్ట్రంలోని లెవిస్‌టన్ కాల్పుల ఘటన చోటుచేసుకు విషయం తెలిసిందే. స్థానికంగా ఓ రెస్టారెంట్లో, టెన్‌పిన్ బౌలింగ్ వేదిక వద్ద జరిపిన కాల్పుల్లో కనీసం 18 మంది ప్రాణాలు కోల్పోయారు.13 గాయపడ్డారు. నిందితుడిని 40 ఏళ్ల రాబర్డ్‌కార్డ్‌గా గుర్తించారు. ఘటన తర్వాత రాబర్ట్ అక్కడి పరారయ్యాడు.దీంతో పోలీసులు అతడి కోసం గాలింపు చేపట్టారు. నిందితుడి వద్ద ఆయుధం ఉండటంతో మళ్లీ కాల్పులకు తెగబడే అవకాశం ఉందని పోలీసులు అనుమానించారు. లివిస్టన్ నుంచి లిస్బన్ వరకు ప్రజలు, వ్యాపారులు ఇళ్ల నుంచి బటయకు రావొద్దని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కాల్పుల సమయంలో నిందితుడి ఫోటోను విడుదల చేశారు. అతడు తుపాకీతో కన్పించాడు. దీంతో లెవిస్టన్, లిస్బన్ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రెండు రోజులు నిద్ర లేని రాత్రులు గడిపారు. ఈ క్రమంలోనే శుక్రవాం రాత్రి లిస్బన్‌లో ఓ రీస్లైకింగ్ సెంటర్ సమీపంలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు అతడు రాబర్డ్ కార్డ్ అని గుర్తిం బుల్లెట్ గాయాలతో మరణించనట్లు పోలీసులు తెలిపారు. అయితే, రాబర్ట్ అతహత్య చేసుకున్నాడా? అని మాత్రం స్పష్టత నివ్వలేదు. గతంలో కార్డ్ ఇదే రీసైక్లింగ్ సెంటర్‌లో కొంతకాలం పని చేసినట్లు పోలీసులు తెలిపారు. తాజా పరిణామాలపై మైన గవర్నర్ జానెత్ మిల్స్ స్పందిస్తూ రాబర్డ్ కార్డ్‌తో ఇక ఎవరికీ ముప్పు ఉండదని తెలిసి ఊపిరి పీల్చుకున్నాం అని అన్నారు. రాబర్డ్ గతంలో ఆర్మీ రిజర్వాయర్లు ఒక శిక్షణ కేంద్రలో ఆయుధ వినియోగ శిక్షకునిగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇంతకు ముందు గృహహింస కేసులో అరెస్టయి విడుదలయ్యాడని, మానసిక సమస్యలతో వేసవిలో రెండు వారాలపాటు చికిత్స పొందాడని తెలిపారు.

## ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

### సూరత్‌లో విషాదం.., ముగ్గురు చిన్నారులు సైతం మృతి

### ఆర్థిక సమస్యలవల్లేనంటున్న పోలీసులు

**గాంధీనగర్, అక్టోబరు 28:** ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఆత్మహత్య చేసుకున్నారు. మృతుల్లో ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఆ ఇంటిలో సూసైడ్ నోట్ లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక సమస్యల వల్ల ఈ కఠిన నిర్ణయం తీసుకుని ఉంటారని అనుమా నిస్తున్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం అడాజన్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నుంచి దుర్వాసన రావడాన్ని పొరుగువారు గమనించారు. తలుపుతట్టి బెల్ మోగించినప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, అక్కడకు చేరుకున్న పోలీసులు ఇంటి డోర్‌ను పగుల గొట్టి లోనికి వెళ్లి చూశారు. అందులో నివసిస్తున్న కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రహించారు. మృతులను 35 ఏళ్ల మనీష్ సోలంకి, 32 ఏళ్ల భార్య రీటా, పిల్లలు ఏడేళ్ల దిశ, అయిదేళ్ల కావ్య, మూడేళ్ల ఖుషాల్, మనీష్ తల్లిదండ్రులైన 65 యేళ్ల కాంతిలాల్ సోలంకి, 60యేళ్ల శోభనగా గుర్తించారు. కుటుంబంలోని ఆరుగురు వ్యక్తులు విషం తాగి చనిపోగా మనీష్ ఉరివేసుకున్నాడు. ఆర్థికసమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లుగా రాసి ఉన్న నోట్, విషం బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఫర్నీచర్ వ్యాపారంతోపాటు కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న సోలంకి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో నాలుగు ఫ్లాట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చాలా కాలంగా కుటుంబంతో కలిసి ఉంటున్న అతడు చాలా మందికి డబ్బులు అప్పుగా ఇచ్చినట్లు చెప్పారు. దీపావళి పండుగ సమీపిస్తున్నందున డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశాడని, వారు ఇవ్వకపోవడంతో తన కుటుంబ సభ్యులకు విషం ఇచ్చి తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. అయితే ఆ ఫ్యామిలీ సామూహిక సూసైడ్‌కు కారణం ఏమిటన్నదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఈజిప్టులో ఘోరం.. ఒకదాన్నొకటి ఢీకొన్న కార్లు, బస్సులు: 32 మంది మృతి





**కైరో,అక్టోబర్ 28:** ఈజిప్టులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాజధాని కైరోనుంచి అలెగ్జాండ్రియా నగరాన్ని కలిపే హైవేపై పలు కార్లు ఒకదాన్నినొకటి ఢీకొన్నాయి. ఈఘటనలో కనీసం 32 మంది మృతి చెందగా మరో 63 మంది గాయపడినట్లు ఈజిప్టు ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం. శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. రహదారిపై మూడు ప్యాసింజ్ బస్సులు, 10కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ఓ కారు నుంచి ఆయిల్ లీక్ అయి మంటలు చెలరేగాయి. చూస్తుండగానే అవి మిగతా వాహనాలకు వ్యాపించనట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో పలువురు వాహనాల్లోనే సజీవదహనమైనట్లు తెలిపారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయం చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషయమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు ఆందోళ వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.



## 51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ,అక్టోబరు 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి తీసుకున్న51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. శనివారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వాఆర ఈ నియామక పత్రాలను ఆయన పంపిణీ చేశారు. రోజ్‌గార్ మేళా కింద ఇంత వరకు లక్షలాది మంది యువకులకు నియామక పత్రాలను అందజేసినట్లు ప్రధాని మోడీ ఈ సందర్భంగా మాట్లాడతూ అన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో తీసుకున్న వారికి అభినందనలు తెలిపారు.కొత్తగా రిక్రూట్ అయిన వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని సంభాషించారు. గత ఏడాది అక్టోబర్‌లో రోజ్‌గార్ మేళా ప్రారంభమైంది. కేంద్రం, ఎన్డీయే, బేజేపీ పాలిత రాష్ట్రాల్లో వీటిని ఆర్గనైజ్ చేస్తున్నారు. ఇంతవకు లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

ఈ రోజు 50,000 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చాం. ఏటాదీపావళి పండుగ వస్తుంటుంది. ఈరోజు 50 వేలకుపైగా కుటుంబాల వారు ఈ నియామకపత్రాలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగకు ఏమాత్రం తక్కువ కాద్ను అని ప్రధాని అన్నారు.

## గురుద్వారాలో చోరీ చేశాడని వ్యక్తిని కొట్టిచంపిన స్థానికులు

**చండీగఢ్, అక్టోబర్ 28:** ఒక వ్యక్తి గురుద్వారాలో దొంగతనం చేసినట్లు జనం ఆరోపించారు. ఈ నేపథ్యంలో అతడిని కట్టేసి కొట్టి చంపారు. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 16న గురుసర్ మడి గ్రామానికి చెందిన కరమ్‌సింగ్‌ను కొందరు గ్రామస్తులు ఆసుపత్రిలో చేర్చారు. స్థానిక గురుద్వారాలో చోరీకి పాల్పడి పారిపోతుండగా తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. ఆ యువకుడు చికిత్స పొందుతూ మరణించాడు. అయితే గ్రామపెద్దలు, స్థానికుల ఒత్తిడితో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, కరమ్‌సింగ్ మరణించిన పది రోజుల తర్వాత అతడిని కట్టేసి దారుణంగా కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్థానికంగా ఇది కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఆ యువకుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీంతో ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మరో 16 మంది పేర్లను కూడా చేర్చి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## రాజస్థాన్‌లో రూ.200కోట్లకు పైగా ఎన్నికల ఉచితాలు స్వాధీనం



**జైపూర్, అక్టోబరు 28:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 25న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మురం చేశారు. మూడు వారాల్లో సుమారు రూ.200 కోట్లకుపైగా ఎనఇనకల ఉచితాలకు సంబంధించిన డబ్బు, మద్యం, బంగారు ఆభరాణాలు వంటి వాటి స్వాధీనం చేసుకున్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన అక్టోబర్ 9నుంచి రాజస్థాన్ పోలీ సులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఐటీ వికాస్ కుమార్ నేతృత్వంలో 12 మంది అధికారుల బృందాలతో స్టోర్మ్ క్లబ్‌ను' ఏర్పాటు చేశారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ బిసి వ్యతిరేక పార్టీలు

● బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ● బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబలోని వ్యక్తే సిఎం!

● బిసిని సిఎం చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర కార్యాలయం వద్ద సంబురాలు చేసిన నేతలు



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సంబురాల్లో పాల్గొన్న ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, కాంగ్రెస్ బిసి వ్యతిరేక పార్టీలని ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో బిజెపిని గెలిపిస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ బిజెపి చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించిందన్నారు. ఇన్ని రోజులు రాజకీయ పార్టీలు బిసిలను ఓటర్లుగానే చూశాయని, లీడర్లుగా చేసిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసి మంత్రులుగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ బిసి వ్యతిరేక పార్టీ అన్నారు.

రాష్ట్రంలో 54శాతం బిసిలు ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముగ్గురే మంత్రులు ఉన్నారన్నారు. ఐదుశాతం జనాభా లేని సిఎం సామాజిక వర్గానికి ఐదు మంత్రి పదవులు ఇవ్వడంపై లక్ష్మణ్ మండిపడ్డారు. మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ బిజెపిని గెలిపించేందుకు బిసిలంతా ఒక్కతాటిపైకి రావాలంటూ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మూడు కోట్ల మంది ఓటర్లలో కోటి 65లక్షల మంది బిసిలేనన్నారు. మనం అనుకుంటే బిసి ముఖ్యమంత్రి కావడం సులభం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబంలోని వ్యక్తే సిఎం అవుతారన్నారు.

ఇతర వర్గాలకు చెందిన వ్యక్తి సిఎం కారనేది వాస్తవం అన్నారు. పార్టీ అధ్యక్ష పదవిలోనూ కల్వకుంట్ల కుటుంబ సభ్యులే ఉంటారన్నారు. ఇతర రాష్ట్రాల బిఆర్ఎస్ ఇంచార్జ్‌లు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులే ఉంటారన్నారు. ఇతర వర్గం, ఇతర కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వరన్నారు. తెలంగాణ వస్తే బడుగులకు అధికారం, జీవితాల్లో వెలుగు వస్తుందన్నారు. కానీ ఒక్క కుటుంబంలోనే మాత్రం వెలుగు వచ్చిందన్నారు. దేశానికి ఓబిసి ప్రధానిని అందించిన ఘనతే బిజెపిది అన్నారు. గిరిజన బిడ్డను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. కేంద్రంలో 70శాతానికిపైగా అణగారిన వర్గాలకు చోటు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ రాజ్‌లు పాల్గొన్నారు.

# టిఎస్‌సెట్ పరీక్షలకు 75 శాతం హాజరు

30 వరకు రెండు సెషన్‌ల్లో కొనసాగనున్న పరీక్షలు

40,838 మంది దరఖాస్తు

సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మేనేజ్‌మెంట్, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ మరియు లైఫ్ సైన్సెస్ రంగాల్లో శనివారం పరీక్షలు జరిగాయని టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి రోజు 35 కేంద్రాల్లో జరిగిన మొదటి సెషన్‌కు 76.85 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కు 81.20 శాతం మంది హాజరయ్యారు. మూడు రోజులపాటు జరగనున్న పరీక్షలు మరో రెండు రోజులపాటు జరగనున్నాయి. రోజుకు 2 సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వ హించనున్నారు. హైదరబాద్, రంగా రెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీం నగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొం డతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

# పెరిగిన బొగ్గు ఉత్పత్తి, పంపిణీ

రెండు క్వార్టర్లలో 428.25 మిలియన్ టన్నుల ఉత్పత్తి

విద్యుత్ ప్లాంట్లలో ఆందోళనకరంగా నిల్వలు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దేశంలో బొగ్గు ఉత్పత్తి క్రమేపీ పెరుగుతోంది. ఇదే సమయంలో పంపిణీ కూడా పెరుగుదల చోటు చేసుకుంటోంది. అయితే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల వద్ద బొగ్గు నిల్వలు తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలోని రెండు త్రైమాసికాలకు సంబంధించి 428.25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. గత ఏడాది ఇదే సమయానికి 382.16 మిలియన్ టన్నులు ఉత్పత్తి కాగా, ఈ సారి దాని కంటే 12.06 శాతం పెరుగుదల నమోదైంది. ఈ మేరకు కోల్ ఇండియా తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం గత నెలలో బొగ్గు ఉత్పత్తి 15.8 శాతం పెరిగింది. కోల్ ఇండియా బొగ్గు ఉత్పత్తి గత ఏడాది సెప్టెంబరులో 45.87 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరగ్గా, ఈ ఏడాది ఇదే నెలకు 12.6 శాతం పెరిగి 51.44 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇదే సమయంలో విద్యుత్ ఉత్పత్తి తదితర సంస్థలకు బొగ్గు పంపిణీ గత ఏడాది 67.21 మిలియన్ టన్నులు కాగా, ఈ ఏడాది సెప్టెంబరు నెలలో 15.2 శాతం పెరిగి 70.33 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇదే నెలవారీ ప్రాతిపదికన బొగ్గు ఉత్పత్తి చూస్తే 2 శాతం సెప్టెంబరు నెల్లో తగ్గుదల చోటు చేసుకుంది.

ఉత్పత్తి, పంపిణీ, నిల్వల స్థాయి చెప్పుకోదగ్గ స్థాయికి పెరగడంతో బొగ్గు రంగంలో అసాధారణ వృద్ధి రేటు సాధించినట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కాగా రాబోయే నెల్లో బొగ్గు లభ్యత కీలకంగా కోల్ ఇండియా భావిస్తోంది. మరోపక్క విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో బొగ్గు నిల్వల విషయంలో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది. సెప్టెంబరులో వార్షిక ప్రాతిపదికన బొగ్గు ఉత్పత్తి, పంపిణీ మెరుగుపడినప్పటికీ విద్యుత్ ప్లాంట్లలో మాత్రం నిల్వలు క్షీణించాయి. అంతర్జాతీయ విద్యుత్ పోర్టల్ ప్రకారం దేశీయ బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలోని బొగ్గు నిల్వలు సెప్టెంబరు నెలాఖరుకు 21.7 మిలియన్ టన్నులు ఉండగా, రోజువారీ అవసరాలకు 2.6 మిలియన్ టన్నుల అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విద్యుత్ ప్లాంట్ల వద్ద ఉన్న బొగ్గు నిల్వలు సాధారణ నిల్వలతో పోలిస్తే 46 శాతంగా ఉంది. అయితే ప్రమాదకర స్థాయిలో బొగ్గులు నిల్వలు ఉన్న విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల సంఖ్య 54కు చేరింది. కాగా ఈ అక్టోబరులో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ దాదాపు 7 మిలియన్ టన్నుల లోటును అంచనా వేసింది. బొగ్గు కొరతను దృష్టిలో ఉంచుకుని 2024 మార్చి నెలాఖరు వరకూ 4 శాతం బొగ్గును దిగుమతి చేసుకోవాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల జెన్‌కోలను ఆదేశించింది.

# హెడ్‌కానిస్టేబుల్‌పై లైంగిక వేధింపుల కేసు

**వికారాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ప్రజల ధన, మాన ప్రాణాలు కాపాడాల్సిన పోలీసే..కీచకుడిలా వ్యవహరించాడు. ఓ మైనర్ బాలికపై లైంగిక వేదింపులకు పాల్పడటంతో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత పోలీసు అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా నర్సిములు విధులు నిర్వహిస్తున్నాడు. నర్సిములు వికారాబాద్ మండలంలోని ఓ గ్రామం కావడంతో ప్రతినిత్యం విధులు పూర్తి చేసుకుని స్వగ్రామానికి వెళ్లివచ్చేవాడు. అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను లైంగికంగా వేదించడంతో కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వెంటనే స్పందించి సంబంధిత హెడ్ కానిస్టేబుల్ పై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ సీఐ టంగుటూరు శ్రీనును ఆదేశించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, ఎవరు తప్పు చేసినా..చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

# కాంగ్రెస్ రెండు జాబితాల్లో బిసిలకు అన్యాయం

బిసినే ముఖ్యమంత్రి.. బిజెపి ప్రకటనను స్వాగతిస్తున్నాం

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ రెండు జాబితాలలో బీసీలకు అన్యాయం చేసిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. శనివారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీ వాదం బలంగా ఉందని గుర్తించిన బీజేపీ బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించటమే కాకుండా అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్య మంత్రిని చేస్తామని ప్రకటించటం అభినందనీయమని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలను గుర్తించక పోవటం, బీసీలకు కేవలం 20శాతం సీట్లు కేటాయించటం శోచనీయమని మండి పడ్డారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు సీట్లు బీసీలకు కేటాయిస్తామని ఊరించిన కాంగ్రెస్ చివరకు ఆశాభంగం కలిగించిందని, బీసీలకు అన్యాయం చేసిన పార్టీలన్నీ అగ్రకుల పార్టీలుగా ముద్ర వేసుకున్నాయని విమర్శించారు. బీజేపీ పార్టీ బీసీ సిఎంతో సరిపెట్టకుండా బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని, అప్పుడే బీసీలకు 50 శాతం రిజర్వు అవుతాయని, బీసీలు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే అవసరం ఉండదని స్పష్టం చేశారు. మహిళా బిల్లు పార్ల మెంటులో పాస్ అయిందని, అదే విధంగా బీసీ మహిళలకు సబ్‌కోటా పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీలందరూ రాజకీయాలకు అతీతంగా బీసీ బిల్లుకై పోరాడాలని పిలుపు నిచ్చారు. బీసీ బిల్లు వస్తేనే ఎస్సీ ఎస్టీలకు నియో జకవర్గాలు ఎలా కేటాయించారో అదేవిధంగా బీసీలకు కేటాయి స్తారని, బీసీ బిల్లే అన్ని సమస్యలకు పరిష్కార మని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ సత్యం, రాజ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

# బిసిలకు 60 సీట్లు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

● జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 28, ప్రభాత వార్త:** రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బిసిలకు 60 సీట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ కమిటీ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలను డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిసిని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ, అమిత్‌షా, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి కమిటి ధన్యవాదాలు తెలిపింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి అభ్యర్థిని సిఎంగా ప్రకటించిన పార్టీకే బిసిల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దశాబ్దాలు తరబడి బిసిలు జెండాలు మోయడానికి, జిందాబాద్‌లు కోట్టడానికి కాదని రాజ్యాధికారంలో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ 119 స్థానాల్లో బిసిలకు కేవలం 23 సీట్లు కేటాయించి, అగ్రకులాలకు 60 సీట్లు కేటాయించిందని, బిసిలను మోసం చేసిందని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో 34 సీట్లు కేటాయిస్తామని ప్రకటించి ఇప్పటి వరకు 20 సీట్లు మాత్రమే కేటాయించిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రెడ్ల పార్టీగా మారిందని ధ్వజమెత్తారు. ఎఐసిసి నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ చేతులు ఊపుకుంటూ వచ్చేరే తప్పా సామాజిక తెలంగాణ అంటే తెలియదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు దమ్ముంటే సిఎం అభ్యర్థిగా బిసిని ప్రకటించాలని, అర శాతం ఉన్న వెలమ కులస్తుడైన కెసిఆర్ పార్టీ అధ్యక్షుడిగా 14 సార్లు ఎన్నికైనారని, బిసి అభ్యర్థికి పార్టీ అధ్యక్షుడిగా, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిసి నాయకులు కుందారం గణేషాచారి, విక్రమ్‌గౌడ్, దుర్గయ్యగౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మొద్దు

బిఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇచ్చే మోసపూరిత వాగ్ధానాలకు మోసపోవద్దని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూర్తి వాగ్ధానాలను ఇస్తున్న అధికార బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్లు వేయవద్దన్నారు. రాష్ట్రంలో 9 ఏళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేవలం ఓట్ల కోసమే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, పార్టీలు మోసపూరిత హామీలతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నాయని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కేసీఆర్ ఇచ్చే ఆచరణ సాధ్యం కాని, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామన్న అమిత్ షా వ్యాఖ్యలపై స్పందించారు ప్రవీణ్ కుమార్. బీసీ కులానికి చెందిన బండి సంజయ్‌ని పార్టీ అధ్యక్షుడిగా ఉంటే ఓర్వలేని బీజేపీ బీసీని ముఖ్యమంత్రిని చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో బీసీ వ్యక్తి దేశ ప్రధానిగా ఉన్నప్పటికీ బీసీ కులగణన ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలోలన తాము బీసీలకు 60 సీట్లు కేటాయిస్తామని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు.

# దెబ్బతిన్న మెట్ట పంటలు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** వానాకాలంతో వేసిన వర్షాధారిత మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ సంవత్సరం వానాకాలం సీజనులో సాగు చేసిన పలు పంటలు పాడయ్యాయి. సకాలంలో వర్షాలు కురియకపోవడంతో రాష్ట్రంలో వేసిన మొక్కజొన్న పంట పలు ప్రాంతాల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఇక కంది, జొన్న తదితర పంటలు అరకొరగా చేతికొచ్చాయి. ఈ విధంగానే మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొనన పంట ఏపుగా ఎదిగి రైతులకు సిరులు కురిపించాల్సింది పోయి, పూర్తిగా ఎండిపోయి పశువుల పాలయ్యిందని రైతులు వాపోతున్నారు.

పంట సాగు చేసినప్పటి నుండి దాని ఎదుగుదలకు అవసరమైనంత మేర వర్షం కురియకపోవడంతో అది ఎదుగూబొదుగూ లేకుండా పూర్తిగా ఎండిపోయింది. దీంతో మొక్కజొన్న పంటను పశువులకు మేతగా ఉపయోగిస్తున్నారు.

మరోపక్క జిల్లాలోని రైతులకు ప్రధాన ఆర్థిక వనరులగా ఉన్న పత్తి పంట సైతం ఎదుగు బొదుగు లేకుండా రైతులను కన్నీటి పర్యంతం చేసింది. పత్తి మొక్కల నుండి కొంత పత్తి లభించినా అది రైతులకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చ లేదు. అలాగే వర్షాకాలం ప్రారంభంలో సాగు చేసిన జొన్న పంట అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కొంత మేర చేతికొచ్చింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 300 ఎకరాల్లో సాగు చేసిన కంది పంట కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో దిగుబడిని ఇవ్వ లేదు.

జిల్లాలో సుమారు దశాబ్ద కాలం తర్వాత ఈ సీజన్‌లో మెట్ట పంటు పెద్ద ఎత్తున దెబ్బతినడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

# అత్యల్ప బకాయిలు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఫస్ట్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యల్పంగా బకాయిలు ఉన్న ఐదు ప్రధాన రాష్ట్రాల్లోన తెలంగాణ నిలిచింది. వివిధ ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్ల రుణాలతో సహా తెలంగాణ మొత్తం బకాయిలు 5.17 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం రాష్ట్ర యాజమాన్యంలోని కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పొందిన రుణాలతో సహా అన్ని బకాయిలు కలిపి 5.17 లక్షల కోట్ల రూపాయలుగా వెల్లడైంది.

మార్చి 2023 నా టికి తమిళనాడులో అత్యధికంగారూ. 7.53 లక్షల కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ. 7.1 లక్షల కోట్లు, మహారాష్ట్ర రూ.6.08 లక్షల కోట్లు, పశ్చిమ బెంగాల్ రూ. 5.37 లక్షల కోట్లు, కర్ణాటక రూ. 5.35 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ. 4.42 లక్షల కోట్లు, గుజరాత్ రూ. 4.23 లక్షల కోట్లు, కేరళ రూ. 3.9 లక్షల కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 3.78 లక్షల కోట్ల మేర రుణాలు ఉన్నాయి.

# సుంకరి ఇస్సాదారులను వంతులవారీగా కొనసాగించాలి

● ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నక్కా హారీశ్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** నిజాం కాలం నుంచి వందల సంవత్సరాలుగా మనుగడలో ఉన్న ఇస్సాదారుల వ్యవస్థను జీవో 81,82 ద్వారా మొత్తం ఇస్సాదారుల కటుంబాల్లో చిచ్చుపెట్టారని ఇస్సాదారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నక్కా హారీష్ మండిపడ్డారు. గతంలో లాగా వంతులవారీగానే పని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడఉతూ తెలంగాణలో రాష్ట్రంలో సుంకరి, మస్కురి, నిరటి దారులుగా పలుచోట్ల పిలవబడే వ్యవస్థ నాటి నిజాం కాలం నుంచి వందల సంవత్సరాలుగా కొనసాగుతుందన్నారు. తాతలు, ముత్తాతలు వెట్టిచాకిరి చేస్తూ జీతాలు లేని వ్యవస్థను నాటి కాలం వెల్లదీశారన్నారు. కాల క్రమేణా ప్రభుత్వాలకు వెసులుబాటు తీసుకురాగా సుంకరలలో ఒకరికి పట్టాచేసి మిగతా కుటుంబసభ్యులందరూ వంతుల వారీగా పనిచేసుకుంటూ పట్టాదారుమీద జీతం తీసుకునేవారన్నారు.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నక్కా హారీష్, జంగం నరేష్, సంపత్‌కుమార్ తదితరులు

అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంతసున్నితమైన అంశాన్ని ,ఇస్సాదారుల జీవన మనుగడను పక్కన పెట్టి ..కేవలం పట్టాదారున్నే ప్రభుత్వ ఉద్యోగిగా క్రమబద్దీకరించడం పట్ల ఒకేవ్యక్తికి లబ్ధి చేకూరుతుందన్నారు. తద్వారా ఇతరకుటుంబాల్లో పనిదొరకక ప్రస్తుతం పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అందరికీ న్యాయం చేయాలని లేకుంటే సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డితోపాటు 50అసెంబ్లీస్థానాల్లో పోటీ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగం నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్థ సంపత్‌కుమార్, కార్యదర్శి మంచవేని అశోక్, బత్తుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నెలకు 4 వేల రూపాయల

# నిరుద్యోగ భృతి ఇస్తాం



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి సెక్రటరీ, సిడబ్ల్యుసి సభ్యుడు వంశీచంద్‌రెడ్డి

టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేస్తాం

ఎఐసిసి సెక్రటరీ వంశీచంద్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెలకు నాలుగు వేల రూపాయలు నిరుద్యోగభృతి ఇస్తామని ఎఐసిసి సెక్రటరీ సిడబ్ల్యుసి సభ్యుడు వంశీచంద్‌రెడ్డి తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జూన్ 2 నుంచి సెప్టెంబర్ 17వరకు ప్రతి ప్రభుత్వశాఖలో ఖాళీలను గుర్తించి క్యాలెండర్ రూపొందించి వాటిని ప్రతి ఏటా భర్తీ చేస్తాం అని తెలిపారు. టిఎస్ పిఎస్‌సిని ప్రక్షాళన చేసి నూతన బోర్డును నియమిస్తాం. ఎల్‌బి స్టేడియంలో ప్రియాంక చేసిన యూత్ డిక్లరేషన్ మేరకు బిస్వాల్ కమిటి నివేదికను అనుసరించి నియామకాలు జరుగుతాయని వంశీచంద్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో 3607 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నా రని కెసిఆర్ కుటుంబ పాలన అంతమైతేనే వారి ఆత్మశాంతిస్తుంది. బంగారు తెలంగాణ కాకుండా నిరుద్యోగ తెలంగాణ ఏర్పాటు చేసిన కెసిఆర్‌ను బిఆర్ఎస్‌పార్టీని రానున్న ఎన్నికలలో ఓడించి బుద్ధిచెప్పాలని ఆయన కోరారు. బిస్వాల్ కమిటి నివేదిక ప్రకారం 1.91 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. ఉన్నత విద్యలో 12857 ఖాళీలు వున్నాయి. 22లక్షల మంది టిఎస్‌పిఎస్‌సిలో నమోదు చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని తెలంగాణ నిరుద్యోగ రేట్ 15.1శాతం వుందని ఆయన ఆవేదన చెందారు. బిఆర్ఎస్ విధానంతో 65లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కోల్పోయే అవకాశాలు ఏర్పడినాయని ఆయన అన్నారు,. తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చామని కెటిఆర్ చెబుతున్నారని అదే నిజమైతే బహిరంగ చర్చకు రావాలని వంశీ, కిరణ్‌కుమార్ రియాజ్‌లు కెటిఆర్‌ను సవాల్ చేశారు. మధ్యాహ్నం రెండుగంటలకు చర్చను ఆర్ట్స్ కళాశాల వద్ద జరుపుతామని చెప్పి వారు బయలుదేరి వెళ్ళారుకానీ అధికార పార్టీ నుంచి ఉలుకు పలుకు లేదు. ప్రెస్‌మీట్‌లో టిపిసిసి ఉపాధ్యక్షుడు చామలకిరణ్‌కుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధులు రియాజ్ కమాలాకర్ రాంశెట్టి వచన్ పాల్గొన్నారు,



# కాంగ్రెస్‌లో లంబడాలను అణిచివేసే కుట్ర

## బెల్లయ్య నాయక్‌కు టికెట్ ఇవ్వకుంటే 40 స్థానాల్లో పోటీచేస్తాం

### లంబాడీ హక్కుల పోరాట సమితి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీలో లంబాడీలను అనచివేసే కుట్ర జరుగుతుందని అందులోభాగంగానే విద్యావంతులు, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించి మహబూబాబాద్ టికెట్ ఆశించిన బెల్లయ్యనాయక్‌కు టికెట్ ఇవ్వకుండా మోసం చేశారని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొట్య నాయక్, ప్రధాన కార్యదర్శి భీమా నాయక్‌లు విమర్శించారు. ఈమేరకు శనివారంసోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లంబాడీ జాతి నాశనం కోరుకునే రేవంత్‌రెడ్డికి లంబాడీల సత్తా ఏంటో ఈఎన్నికల్లో చూపిస్తామన్నారు. బెల్లయ్యనాయక్‌కు టికెట్ ఇవ్వకుంటే రాష్ట్రంలోని 40స్థానాల్లో పోటీ చేసి కాంగ్రెస్‌ను ఓడిస్తామన్నారు. ముఖ్యంగా లంబాడీల ఎదుగుదలను ఓర్వని రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను లంబాడీల ఓట్లు వేయకుండా ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధిచెబుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తీసుసే ప్రయత్నం, ఎమ్మెల్యే సీట్లు కేటాయించడంలో రేవంత్‌రెడ్డి ముఖ్యపాత్ర పోషిస్తున్నాడన్నారు. అందుకే లంబాడాలు ఉన్న ప్రాంతాల్లో ఓడిపోయేవారికి టికెట్లు ఇస్తున్నారని మండిపడ్డారు. కావున కాంగ్రెస్ అధిష్టానం అలోచించి గిరిజన జాతి అభివృద్ధికి పనిచేస్తున్న బెల్లయ్యనాయక్‌కు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎల్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌నాయక్, గిరిజశక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్‌నాయక్, బిక్షం నాయక్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రికవరీ ఏజెంట్ల ఆగడాలకు చెక్

## లోన్ వసూళ్లకు ఎప్పుడుపడితే అప్పుడు కాల్ చేయొద్దు

### ముసాయిదాపై రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయ సేకరణ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** లోను బకాయిల వసూళ్ల విషయంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు చెందిన రికవరీ ఏజెంట్ల ఆగడాలకు రిజర్వ్ బ్యాంక్ చెక్ పెట్టనుంది. రుణాలను వసూలు చేసే సమయంలో బ్యాంకులు, వారి రికవరీ ఏజెంట్ల వ్యవహారాన్ని సంబంధించి కఠిన నిబంధనలను ప్రతిపాదించి వాటి ముసాయిదాపై అభిప్రాయాలను కోరింది. ఖాతాదారుల నుండి లోన్ బకాయిలను వసూలు చేయడానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు చెందిన రికవరీ ఏజెంట్లు, ఉద్యోగులు ఉదయం 8 గంటల లోపు, సాయంత్రం 7 గంటల తర్వాత వారి ఫోన్లకు కాల్ చేయకూడదని స్పష్టం చేసింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మొదలైనవి రుణాలకు సంబంధించిన మేనేజ్‌మెంట్ విధులను, కేవైసీ వంటి వాటిని అవుట్ సోర్సింగ్ చేయకూడదని తెలిపింది. డైరెక్ట్ సేల్స్ ఏజెంటు, మార్కెటింగ్ ఏజెంట్లు, రికవరీ ఏజెంట్లు తాము ప్రతిపాదించిన నిబంధనలు విధిగా పాటించాలని తేల్చిచెప్పింది.

అంతేకాకుండా బకాయిదారులతో మాట్లాడే సమయంలో ప్రవర్తన గురితంచి ఏజెంట్లకు తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపింది. అదేవిధంగా బకాయిదారులపై దాడి చేయడం, నలుగురిలో అవమానపరచడం, బెదిరించడం, వేధించడం లాంటివాటిని అసలు చేయవద్దని రిజర్వ్ బ్యాంక్ తన ముసాయిదాలో పేర్కొంది.

అలాగే కస్టమర్లకు కాల్ చేసే సమయంలో కూడా వారితో ఏజెంట్లు మంచి ప్రవర్తనతో మాట్లాడాలని, కంపెనీ నిబంధనలు వారికి అర్థమయ్యేలా చెప్పడం చేయాలని మార్గనిర్దేశకం చేసింది. లోన్ బకాయిల చెల్లింపులకు సంబంధించి ఫోన్‌కి లేదా సోషల్ మీడియా ద్వారా అనుచితమైన మెసేజ్‌లను పంపించ కూడదని పేర్కొంది. ఈ నిబంధనలపై బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ అభిప్రాయాలను నవంబరు 28వ తేదీ వరకూ స్వీకరించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది.

# చంద్రబాబుకు అలా జరగడం దురదృష్టకరం

## నెటిజన్ల ప్రశ్నలకు ఎమ్మెల్సీ కవిత సమాధానాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** సర్వేలలో కాంగ్రెస్,ఇతర పార్టీలు గెలిసే, ఎన్నికల మాత్రం బిఆర్ఎస్ గెలుస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. ఆమె శనివారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా అభిమానులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. తెలంగాణ ప్రజలు తెలివైన వాళ్లని, ఈ ప్రయాణం వారితోనే కలిసి సాగుతోందని, వారి ఆశీర్వాదంతో బిఆర్ఎస్ 95 నుంచి 105 స్థానాల్లో గెలుస్తుందన్నారు. హంగ్‌కు ఎలాంటి ఆస్కారం లేదని, 2018లోనూ వాళ్లు ఇదే ట్రిక్ ప్లే చేశారని, ఇలా చాలా సర్వేలను ప్రజల ముందుకు తెచ్చారని, కానీ బిఆర్ఎస్ అఖండ విజయం సాధించిందన్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై మీ సమాధానం ఏమిటీ? అని ఓ నెటిజన్ అడగగా... ఈ వయస్సులో ఆయనకు అలా జరగడం దురదృష్టకరమని, ఆయన కుటుంబం పడుతున్న బాధను తాను అర్థం చేసుకోగలనన్నారు. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నానన్నారు. తాను మెగాస్టార్ చిరంజీవికి అభిమానిని అని కవిత పేర్కొన్నారు. ఆ తర్వాత అల్లు అర్జున్‌కు అభిమానిని అన్నారు. ఢిల్లీ మద్యం కుంభ కోణంలో తన పాత్ర ఏమీ లేదని, బిఆర్ఎస్, బిజెపిల మధ్య ఎలాంటి డీల్ లేదన్నారు. కెసిఆర్ తర్వాత తనకు ఇష్టమైన రాజకీయ నేత పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ అని చెప్పారు.

# విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

## ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి గోపాలరావు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎన్పీడీసీఎల్) సిఎండి ఎ గోపాలరావు సూచించారు. అప్రమత్తంగా ఉండి సబ్ స్టేషన్ లైన్లను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. విద్యుత్ భవన్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు వేగవంతం చేయాలని చెప్పారు. అధికారులతో సమన్వయం చేసుకుని ఫీడర్ నష్టాలను తగ్గించాలన్నారు. వ్యవసాయ విద్యుత్ విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్వరితగతిన కొత్త సేవా అనుమతులను సులభతరం చేయడం వంటి వాటి ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. అలాగే వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం, బిల్లింగ్ చేయడం, వర్క్ ఆర్డర్లను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎనర్జీ ఆడిట్‌ను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో చీఫ్ జనరల్ మేనేజర్లు, 16 మంది జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన చంద్ర గ్రహణం

- దేవాలయాల మూసివేత
- తూర్పు, ఉత్తరాది రాష్ట్రాల్లో సంపూర్ణం, దక్షిణాది రాష్ట్రాల్లో పాక్షికం
- అర్థరాత్రి 1.05 గంటలకు మొదలై 2.22 గంటలకు ముగిసిన గ్రహణం.. వీక్షించిన ఔత్సాహికులు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం శనివారం అర్థరాత్రి కనువిందు చేసింది. భారత్ సహా ఆసియా దేశాల్లో పాక్షికంగా కనిపించిన ఈ చంద్ర గ్రహణం అర్థరాత్రి 1.05 గంటలకు మొదలుకాగా ఔత్సాహికులు నల్ల కళ్లద్దాలతో వీక్షించారు. కాగా పాక్షిక చంద్ర గ్రహణం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలన్నీ శనివారం మధ్యాహ్నం నుంచే మూతపడ్డాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, యాదగిరి గుట్ట సహా అన్ని ముఖ్య దేవాలయాలు ఆగమ శాస్త్రం ప్రకారం శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పూజలు నిర్వహించి తలుపులు మూసివేయగా తిరిగి ఆదివారం ఉదయం సంప్రోక్షణ తరువాత తెరు చుకోనున్నాయి. కాగా ఈ చంద్ర గ్రహణం పశ్చిమ పసిఫిక్ మహా సముద్రం, అట్లాంటిక్ సముద్రం, ఆస్ట్రేలియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా, ఆసియా దేశాల సహా భా రత్‌లోని తూర్పు, ఉత్తరాది రాష్ట్రాలలో సంపూర్ణంగా కనిపించగా భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలు, శ్రీలంక సహా మరికొన్ని దేశాల్లో పాక్షికంగా కనిపించింది. కాగా ఈ చంద్ర గ్రహణం కుమార పౌర్ణమి రోజున ఏర్పడుతున్నందున ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరి ఆలయంతో పాటు రాహువు, కేతువులు పూజలందుకునే చిత్తూరులోని శ్రీకాళహస్తి భక్తుల సందర్శనార్థం తెరిచి వుంచారు. ఈ రెండు చోట్ల శనివారం రాత్రి నుంచి ప్రత్యేక పూజలు మొలయ్యాయి. భారత్‌లో కనువిందు చేసిన చంద్ర గ్రహణం ఔత్సాహి కులతో పాటు శాస్త్రవేత్తలను అలరించింది.

ఆకాశంలో శనివారం రాత్రి మరో ఖగోళ అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం ఔత్సాహికులతో పాటు శాస్త్రవేత్తలను గంటన్నర పాటు కనువిందు చేసింది. వైధిక ధర్మానుసారం కుమార పౌర్ణమి నాడు ఏర్పడిన ఈ చంద్ర గ్రహణాన్ని మేష, కర్కాటక, సింహరాశుల వారితో పాటు అశ్విని నక్షత్రంలో జన్మి ంచిన వారు దీనిని చూడరాదని ప్రముఖ ఆగమ పండితులు శేషం రామచంద్రాచార్య తెలిపారు. ఈ మూడు రాశుల వారికి మినహాయించి మిగతా రాశుల వారికి ఈ పాక్షిక చంద్ర గ్రహణం మేలు చేస్తుందని ఆయన తెలిపారు. అర్థరాత్రి ఒంటి గంట ఐదు నిమిషాలకు గ్రహణం మొదలయ్యింది. 1.24కు గ్రహణం మధ్యకాలంలో వుండ గా 1.44 గంటలకు పట్టుకాలంగా ఆయన తెలిపారు. ఈ సమయంలోనే గ్రహణం స్పష్టంగా కనిపించడం గమనార్హం. అర్థరాత్రి 2.01 నిమిషాలకు మొదలై 2.22 గం టలకు గ్రహణం పూర్తిగా విడిచింది. గ్రహణం ముగిసిన సమయంలో కూడా స్పష్టంగా కనిపించింది. తూర్పు, ఉత్తరాది రాష్ట్రాలలో సంపూర్ణంగా కనిపించిన గ్రహణం ద క్షిణాది రాష్ట్రాలలో 60 శాతం మేకకే కనిపించింది. ఇంతకు ముందు సూర్య, చంద్ర గ్రహణాలు ఏర్పడిన సమయంలో ఆకాశంలో మబ్బులు వుండడం, అప్పట్లో వర్షా కాలం కావడంతో ఎవరూ వీక్షించలేక పోయారు. అప్పట్లో ఉత్తరాది రాష్ట్రాలలో కొన్నిచోట్ల వీటిని వీక్షించే అవకాశం కలిగింది. అయితే శనివారం అర్థరాత్రి సమయంలో ఏర్పడ్డ చంద్ర గ్రహణాన్ని దేశ వ్యాప్తంగా అనేకచోట్ల లక్షల సంఖ్యలో ప్రజలు వీక్షించారు. తాజా చంద్ర గ్రహణం ఏర్పడిన సమయంలో ఆకాశంలో మబ్బులు వగైరా లే కపోవడంతో అందరు వీక్షించేందుకు అవకాశం కలిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల ప్రజలు అర్థరాత్రి వేళ ఇళ్లపైన చేరి నల్ల కళ్లద్దాలు ధరించి పాక్షిక చంద్ర గ్రహణాన్ని వీక్షించారు.

# మోసానికి మారుపేరు కాంగ్రెస్

## రూ. 50 కోట్లు ఎవరికిచ్చారో చెప్పాలి

## బిఆర్ఎస్‌కు కంచుకోట ఘన్‌పూర్: మంత్రి హారీశ్‌రావు

**చిల్పూర్(స్టేషన్‌ఘన్‌పూర్), అక్టోబరు 28 ప్రభాత వార్త :** ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గ ప్రజలు పెద్దసంఖ్యలో చూడటం చాలా సంతోషం గా ఉందని, కడియం శ్రీహరికి లక్ష మెజార్టీ పక్కా అని మంత్రి హారీశ్‌రావు అన్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. ముందుగా మంత్రి హరీశ్ రావు ఆదిలాబాద్ నుంచి నేరుగా స్టేషన్‌ఘన్ పూర్‌కు హెలిప్యాడ్ ద్వారా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చేరుకోగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య స్వాగతం పలికారు. ఈసందర్భంగా పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కడియం శ్రీహరి టీడీపీ హయాంలో దేవాదుల మొదలుపెట్టాడని, హరీష్‌రావు పూర్తి చేశారన్నారు. రాజయ్య తన ప్రజలను, కార్యకర్తలను కాపాడుకోవాలని తెలిపారు. కడియం శ్రీహరి గెలుపుకోసం పనిచేస్తారని, కడియంను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధితో నిండుకుండలా అయ్యిందని, అధిష్టానంకు కట్టుబడి నావంతుగా గెలిపిస్తానన్నారు. నా ఒంట్లో ఊపిరి ఉన్నంత వరకు నియోజక వర్గానికి కేటాయిస్తానన్నారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గం దేవాలయం లాంటిదని, ప్రజలే నాదేవుళ్లు అని, నాకు బీఫామ్ ఇచ్చి సీఎంకేసీఆర్ ఆశీర్వదించారని, నా రాజకీయ జీవితం నియోజకవర్గానికి కేటాయించానని తెలిపారు. గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు పర్చుకున్నామని, కాంగ్రెస్‌ను గ్రామాలలో నిలదీయాలన్నారు. కేసీఆర్ బ్రహ్మాండమైన మేనిఫెస్టోను విడుదల చేశారని, కేసీఆర్ నాయకత్వాన్ని కాపాడుకోని మద్దతు తెలుపాలన్నారు. మనిద్దరం జోడెద్దుల్లా పనిచేద్దామన్నారు. నియోజకవర్గంలో ఆరువేల ఇండ్లు మంజూరు చేయిస్తానని, 2100 దళిత బంధు యూనిట్లు వస్తాయన్నారు. నేను, రాజయ్య, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి దళితబంధు, ఇండ్లు మంజూరు గురించి చర్చిస్తామన్నారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ పార్టీలో అందరికి మంచి ప్రాధాన్యం ఉంటుందని, కార్యకర్తలు బేధాభిప్రాయాలు లేకుండా పనిచేయాలని, ఉమ్మడి వరంగల్‌లో అత్యధికంగా ఓట్లు రావాలన్నారు.



శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట తరువాత నాకు ఇష్టమైన కార్యకర్తలు ఘన్‌పూర్‌లో ఉంటారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట స్టేషన్‌ఘన్‌పూర్ అని ఎమ్మెల్యే రాజన్నతో చర్చించినట్లు, రాజన్నతో ఉన్న కార్యకర్తలకు తగిన మద్దతు కూడా ఉంటుందన్నారు. మోసానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని, పట్టపగలు దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి పీసీసీ పదవిని 50కోట్లు పెట్టి కొన్నారని ఆ పార్టీకి చెందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డినే బహిర్గతం చేశారన్నారు. అది తప్పు అయితే రాహుల్‌గాంధీ చర్యలు తీసుకోవాలి కదా అన్నారు. కాగా, పార్టీ టికెట్లను ఐదుకోట్లకు అమ్ముకుంటున్నారని, ఇలాంటి వారి చేతిలో కాంగ్రెస్ పార్టీ ఉందని, వారికి అభ్యర్థులు దొరకక రిజెక్టు చేసిన వారిని చేర్చుకుంటున్నారని ఆరోపించారు. నియోజక వర్గాలో పోటీచేసే దిక్కులేని కాంగ్రెస్‌కు గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటలో పోటీచేస్తారట అని ఎద్దేవా చేశారు. మోసానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని, నాటకాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్‌పార్టీ అని దుయ్యబట్టారు. గురుకులాల్లో ఇప్పటికే సన్నబియ్యం ఇస్తున్నామని, ఇకనుంచి పెద్దలకు కూడా సన్నబియ్యం ఇస్తామన్నారు. రైతుబీమా మాదిరిగా ఐదులక్షల బీమా కోటి కుటుంబాలకు చేయబోతున్నట్లు తెలిపారు. అసైండ్ ల్యాండ్స్‌కు పూర్తి హక్కులు ఇవ్వబోతున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 15లక్షల చికిత్స ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌ను నిండుకుండలాగా మార్చింది సీఎం కేసీఆర్ అని మహిళలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందన్నారు.

# బిఆర్ఎస్ గెలుపు కోసం ఎన్నారైలు కలిసి రావాలి

## వివిధ దేశాల ఎన్నారైలతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** బిఆర్ఎస్ గెలుపు కోసం ఎన్నారైలు కలిసి రావాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. శనివారం వివిద దేశాల్లో ఉన్న ఎన్నారై శాఖల ప్రతినిధులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రవాస భారతీయులు కలిసి రావాలని కోరారు.

ఉద్యమ కాలం నుంచి కెసిఆర్‌తో కలిసి కదం తొక్కి తెలంగాణ సాధించుకొని... తెలంగాణ నిర్మాణంలోనూ అనేక పర్యాయాలు, అనేక సందర్భాలు కలిసి నడిచిన ఎన్నారైలు ఈ కీలక సందర్భంలోనూ మరింత చురుగ్గా పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత అద్భుతంగా అన్ని రంగాల్లోనూ ప్రగతి పథంలో తీసుకెళుతున్న కెసిఆర్ నాయకత్వం మరోసారి తెలంగాణకు అవసరమనే విషయాన్ని తమ తమ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

# పదవి ఆశించని వాడివి సీటు కోసం కాంగ్రెస్‌లో ఎలా చేరావు? : తుమ్మలపై పువ్వాడ ఫైర్

**ఖమ్మం, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లాలో ఇద్దరు నాయకులు పార్టీకి ఏమీ చేశారు అనేది సీఎం కేసిఆర్ శుక్రవారం పాలేరులో జరిగిన ఆశీర్వాద సభలో స్పష్టంగా చెప్పారని, మీరు పార్టీకి చేసిన మేలు ఏమిటి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ధ్వజమెత్తారు. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ .. పదవుల కోసం నీచ స్థితికి పోతున్నారని, కేసిఆర్‌పై మాట్లాడడం సిగ్గుచేటని, ఉద్యమ సమయంలో నువ్వు లేవని, నీ మీద ఆధారపడి ప్రభుత్వం రాలేదని, అసలు జై తెలంగాణ అని ఎప్పుడైనా అన్నావా అని మండిపడ్డారు.

ముఖ్యమంత్రికి తుమ్మల మంత్రి పదవి ఇప్పించారు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో నువ్వు మంత్రిగా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నా తెచ్చావా .. నువ్వు జిల్లాకు చేసింది శూన్యమని అన్నారు. ఇప్పటికైనా నీ అహంకారం తగ్గించుకో అని అన్నారు

# కాంగ్రెస్‌లో కష్టపడే వాళ్లకు న్యాయం లేదు

## రాష్ట్ర మహిళా నాయకురాలు రామసహాయ మాధవిరెడ్డి

**ఖమ్మం, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేశాను, పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశాను. కార్యకర్తలకు కష్టం వచ్చిందని తెలిస్తే రెక్కలు కట్టుకుని వాలిపోయాను. కాని మహిళగా నాకు దక్కాల్సిన న్యాయం దక్కలేదు.. అంటూ బోరున విలపించారు రాష్ట్ర మహిళ నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డి. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండో జాబితాలో పాలేరు టిక్కెట్‌ను ఆశిస్తున్న మాధవి రెడ్డి పేరు లేపోవడంతో కలత చెందిన ఆమె తన అభిమానులతో శనివారం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇస్తే ఇంటింటికి తిరిగి రైతులకు వివరించామన్నారు. డిజిటల్ సభ్యత్వం నమోదులో రాష్ట్రంలోనే కూసుమంచి మండలం మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

# పవర్ గ్రిడ్ కార్పొరేషన్ రూ.5,700 కోట్ల సమీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా 5,700 కోట్ల రూపాయల మేర నిధులను సమీకరించాలని నిర్ణయించింది. ఇందుకు బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు ఆమోదం తెలిపారు. ఇదే విషయాన్ని స్టాక్ మార్కెట్ ఎక్స్చేంజీలకు తెలియ చేస్తూ ఒక లెటర్ పంపించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో విడతల వారీగా ఈ నిధులను సమీకరించనున్నారు. నికర ఆదాయానిన పవర్ గ్రిడ్ భుజ్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్, పవర్ గ్రిడ్ ఖేత్రీ ట్రాన్స్‌మిషన్, పవర్ గ్రిడ్ మెదినీపూర్ జీరత్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లిమిటెడ్, పవర్ గ్రిడ్ వారణాసి ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని నాలుగు అనుబంధ సంస్థలకు ఇంటర్ కార్పొరేట్ రుణాలను అందించడానికి, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఈ నిధులను ఉపయోగించనున్నారు.

# ఆ '19'పై ఇంకా ఆశలు

## తొలగని అనిశ్చితి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక సస్పెన్స్ థ్రిల్లర్ సీరియల్‌గా కొనసాగుతోన్నది. ఇప్పటికి రెండు దఫాలుగా జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ తొలుత 55 అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా శుక్రవారం 45 మంది అభ్యర్థులను ఖరారు చేసి ప్రకటించింది. వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో బరిలో నిలిపే మల్లయోధులను సిద్ధం చేసింది. మిగిలిన 19 అసెంబ్లీ స్థానాలపై అనిశ్చితి కొనసాగుతోన్నది. వామపక్షాలకు నాలుగు సీట్లు కేటాయించినా ఏ అసెంబ్లీ నియోజకవర్గాలో ఇంకా నిర్ధారించలేదు. మొత్తంగా కాంగ్రెస్ జాబితా ప్రకటించడానికి 19 నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఎవరనేది తేల్చలేక మల్లాగుల్లాలు పడుతున్నారు. టికెట్ల జాబితా విడుదలతో గుట్టుగా సాగే గాంధీభవన్ సంసారం బజారుకెక్కుతూ పరువు తీస్తున్నది. టికెట్లు దక్కనివారు హైకమాండ్‌పై ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తున్నారు. కొంతమంది పార్టీని వీడి ఎలాగైనా సహచర అభ్యర్థిని ఓడించే ప్రణాళికలు సిద్ధం చేసకుంటున్నారు. ఈలాంటి ద్వేషపూరిత పోటి వాతావర్ణంలో కాంగ్రెస్ అదిష్ఠానం 19 మంది అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నది. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం కోసం దామోదర్‌రెడ్డి,పటేల్ రమేష్‌రెడ్డి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. పటేల్ రమేష్‌రెడ్డిని రేవంత్ రెడ్డి బుజ్జగిస్తున్నట్లు సమాచారం. సూర్యాపేట్ టికెట్టు నిర్ణయం రాహుల్ తీసుకుంటున్నారని ప్రచారం చేస్తున్నారు. తుంగతుర్తి కొత్తగా చేరిన మోత్కుపల్లి నర్సింహులుకు ప్రియాంకవధేరా ఆశిస్సులు వున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అదే జరిగితే అద్దంకి దయాకర్ ఆయనకు సహకరిస్తారా అనేది ప్రశ్న తలెత్తుతోన్నది. మునుగోడు ఎన్నికల బహిరంగసభలో ఆయన కొమటిరెడ్డి బ్రదర్స్‌పై నోరు పారేసుకోవడంతో నర్సింహులుకు టికెట్టు తప్పక వచ్చే అవకాశం వుందని చర్చిస్తున్నారు. వామపక్షాలకు ఇచ్చే నియోజకవర్గాలను గుర్తించడంలో కూడా సస్పెన్స్‌కొనసాగుతోన్నది. మిర్యాలగూడ సిపిఎం చెన్నూరు సిపిఐ పై కూడా ఇంకా సందిగ్థత తొలిగిపోలేదు. చెన్నూరు నుంచి వివేక్ వెంకటస్వామిని బరిలో దింపే ఆలోచన వుందని ప్రచారం జరుగుతోంది. చార్మినార్ అలీమస్కతి,నిజామాబాద్ ధర్మపురి సంజయ్ మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీ పేర్లు పరిశీలిస్తున్నారు. కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి కెసిఆర్‌పై, సిరిసిల్లలో ఉత్తమ్ కుమార్ బరిలో వుండే అవకాశం వుందని ప్రచారం జరుగుతోంది. వైరాలో సిపిఎం కేయటాయించాలని అదిష్ఠానం కానీ స్థానిక కాంగ్రెస్ నేతలు మాకే కావాలని పట్టుబడుతున్నారు.కొత్తగూడెం సిపిఐకి కేటాయించినా కాంగ్రెస్ శ్రేణులు సహకరించే అవకాశంలేదు. బాన్సువాడలో కాసుల బాలరాజు, ఏనుగు రవీందర్‌రెడ్డి, జుక్కల్ గంగారం తోట లక్ష్మీకాంతారవు, పటాన్‌చెరువు నీలం మధు, కాటాశ్రీనివాస్‌గౌడ్ పేర్లు పరిశీలనలో వున్నాయి. కరీంనగర్‌లో సంతోష్‌కుమార్ పురుమల్లశ్రీనివాస్ కొత్తజైపాల్ రెడ్డి మధ్య సీటు దోబుచూలాడుతున్నది. సంతోష్, శ్రీనివాస్‌ల ఎవరికో ఒకరికి టికెట్టు ఇస్తే మున్నూరు కాపు ఓట్లు చీలి పోతాయని భావిస్తున్నారు. ప్రధానపార్టీల అభ్యర్థులు అంతా ఒకే సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించేవారు మాత్రమే ఉంటారు. పురుమల్ల శ్రీనివాస్‌కు మున్నూరు కాపులతో పాటు ముస్లిం ఓటర్లు గణీయంగా మద్దతు తెలిపే అవకాశం కూడా ఉంది. ఇల్లందు టికెట్టు జడ్పీచైర్మన్ కోరం కనుకయ్యకు ఇవ్వాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టుబడుతున్నారు. ఇక్కడ శంకర్‌నాయక్, డాక్టర్ రవి అభ్యర్థిత్వం కూడా పరిశీలనలో వుంది. భట్టీవిక్రమార్క రేణుకా చౌదరిలు ఒక్కొక్కరు ఒకరికి మద్దతు తెలుపుతున్నారు. డోర్నకల్ రామ్‌చంద్రనాయక్, సత్తుపల్లి మట్టారాగమయి, మానవతారాయ్ నారాయణ్‌ఖేడ్ సరేష్ షెట్కర్ సంజీవరెడ్డి అశ్వారావుపేట తాటి వెంకటేశ్వర్లు జారే ఆదినారాయణలు పేర్లు పరిశీలనలో వున్నాయి. ఏదీ ఏమైనా మూడో జాబితా ప్రకటించేందుకు మరో మారు సమావేశం ఏర్పాటు చేయబోమని బుజ్జగింపులతో అందరిని సముదాయిస్తామని హైకమాండ్ ధీమాతో వుంది.

# నాకు ఎక్కడ కాంట్రాక్టులు ఇచ్చావో చెప్పు?

## సిఎం కెసిఆర్‌కు పొంగులేటి సవాల్

**ఖమ్మం, ప్రభాతవార్త :** 2014 తర్వాత నాకు కేసీఆర్ ఎక్కడ కాంట్రాక్టులు ఇచ్చారో నిరూపించాలని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపద్దర్మ ముఖ్యమంత్రి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన సభలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కొందరు డబ్బు మదంతో, అహంకారంతో వస్తున్నారనే పదం వాడారని పాలేరు సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నాకు కాంట్రాక్టులు ఇచ్చినట్లు కేసీఆర్ మాట్లాడారని ఈ విషయంలో ఏ ప్రమాణానికైనా సిద్ధమని అన్నారు. ఏ గుడికి వెళ్దామో చెప్పాలి.. నేను వస్తాను భగవంతుడి సమక్షంలో నాకు కాంట్రాక్టులు ఇచ్చినట్లు ప్రమాణం చేయాలన్నారు. తమకు వ్యాపారాలు, వ్యవసాయం ఉందన్నారు. కష్టపడి వ్యాపారం చేసి ట్యాక్స్‌లు కట్టి మిగిలిన సొమ్ము మాత్రమే మేము రాజకీయాల్లో ఖర్చు చేస్తున్నామని, మరి కేసీఆర్ ఎలా డబ్బు సంపాదించి రాజకీయాలు చేస్తున్నారో తెలియజేయాలన్నారు. ఆయన ఇండస్ట్రియలిస్టా, ఆయన నాన్న,తాత ఇండస్ట్రియలిస్ట్ లా అని ప్రశ్నించారు. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన ప్రజాధనంతో రాజకీయాలు చేసే కేసీఆర్ మీరు ఏ వ్యాపారం చేసి లక్షల కోట్లకు అధిపతులయ్యారో చెప్పాలన్నారు. మీ ప్రక్కన ఉన్నాయన 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో గెలిస్తే మీ వద్ద ఉన్న ఎమ్మెల్యేలు సరిపోరని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా 2018 ఎన్నికల్లో మీరు ఆయనకు టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. మాది మొదటి నుండి వ్యాపారస్తుల కుటుంబమే అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

### గోవిందాపురంలో కాంగ్రెస్, సిపిఎం కార్యకర్తల మధ్య పరస్పర దాడులు

మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్)లో దుర్గమ్మ ఊరేగింపు సందర్భంగా కాంగ్రెస్, సీపీఎం కార్యకర్తల మధ్య ఏర్పడిన ఘర్షణ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గురువారం రాత్రి ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో సీపీఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. దీంతో గ్రామంలో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు.

# అర్జున్ చక్రవర్తి- జర్నీ ఆఫ్ యాన్ అన్‌సంగ్ చాంపియన్ ... ఫస్ట్‌లుక్

రాబోయే చిత్రం అర్జున్ చక్రవర్తి. జర్నీ ఆఫ్ యాన్ అన్‌సంగ్ చాంపియన్.. ప్రస్తుతం వార్తల్లో నిలుస్తోంది. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రానికి శ్రీని గుబ్బల నిర్మాత నటుడు విజయ రామరాజు, సిజారోజ్ ఈచిత్రంలో ప్రధానపాత్రలు పోషిస్తున్నారు.. అజయ్, దయానంద్‌రెడ్డి, అజయ్‌ఘోష్ , దుర్గేష్ తదితరులు నటిస్తున్నారు. అర్జున్ చక్రవర్తి చిత్రం 1980ల్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించిన కబడ్డీ అటగాడి నిజ జీవిత కథ ఆధారంగా రూపొందుతోంద.. ఇది ఒక క్రీడాకారుడి జీవితంలోని కష్టాలను, విజయాలను సహజంగా కళ్లకు కట్టినటుట చూపిస్తూ సాగేచిత్రమిది.. తాజాగా శనివారం ఈచిత్రం నుంచి విజయ రామరాజు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఫస్ట్‌లుక్‌లో అర్జున్ చక్రవర్తి స్టేడియం మధ్యలో చేతిలో పతకంతో ముఖంలో అనుకున్నది సాధించానన్న గర్వంతో కన్పించటం చూడవచ్చు.. భారత కబడ్డీపై అర్జున్ చక్రవర్తి ప్రభావం, 1980లో భారత క్రికెట్‌పై కపిల్‌దేవ్ ప్రభావం స్థాయిలో ఉంటుంది అంటూ రాసిన అక్షరాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి.. అలాగే అర్జున్ స్ఫూర్తి_దాయకమైన కథ గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని రేకెత్తిస్తోంది. త్వరలోనే వెండితెరపై ఈ అద్భుతమైన కథను చూడబోతున్నామని తెలిపారు. క్రీడాకారుడి పాత్ర కావటంతో భారీ కసరత్తులు చేసి విజయరామరాజు తన దేహాన్ని ఎంతో దృఢంగా మలిచారు. ఈసినిమా కోసం మంచి సాంకేతిక బృందం పనిచేస్తోందని మేకర్స్ తెలిపారు. నిర్మాత శ్రీని మాట్లాడుతూ, అర్జున్‌చక్రవర్తి అనేది కేవలం సినిమా మాత్రమే కాదని, సవాళ్లను అధిగమించి, మనందరికీ స్ఫూర్తినిచ్చే వ్యక్తులకు నివాళి అని అన్నారు.. ఒక టీమ్‌గా మేం ఇప్పటి వరకు సాధించిన దాని పట్ల చాలా గర్వంగా ఉన్నామని, ఈ కథకు జీవం పోయటంతో నటీనటులు, సాంకేతిక నిపుణులు ఇలా చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరి నుంచి మాకు లభించిన మద్దతుకు రుణపడిఉంటామన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, అర్జున్ చక్రవర్తి చిత్ర దర్శకుడిగా ఈ స్ఫూర్తిదాయకమైన చిత్రానికి దర్శకత్వం వహించటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కథకు జీవం పోసే ప్రయాణం అపురూపమైనదని అన్నారు. అర్జున చక్రవర్తి పాత్రను విజయ్‌రామరాజు నిజంగా అద్భుతంగా పోషించారని, అర్జున్ చక్రవర్తి పాత్రకు ప్రాణం పోయటం కోసం ఆయన చూపించిన అంకితభావం, నిబద్ధత తెరపై స్పష్టంగా కన్పిస్తుందని అన్నారు.



# 'టిల్లు స్క్వేర్' విశేషాలు

కల్ట్ బ్లాక్‌బస్టర్ డీజే టిల్లులో టిల్లు వంటి గొప్ప వినోదాత్మక పాత్రలో స్టార్‌బాయ్ సిద్ధు అలరించారు.. సిద్ధుని టిల్లు పాత్రలో మరోసారి చూడాలని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..సిద్ధు, సితార ఎంటర్‌టైన్ మెంట్స్ కలిసి డిజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిం చాలని నిర్ణయించారు. వారు రెట్టింపు ఉత్సాహం, వినోదం మస్తాతో డిజే టిల్లు సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్' ప్రకటించారు.. ఎందరో ప్రేక్షకులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకుని, ఆస్తిగా ఎదురుచూస్తున్నందున, మేకర్స్ హడావుడి చేయకుండా, ఒరిజినల్ కు ఏమాత్రం తగ్గకుం డా పూర్తి వినోదాత్మకంగా మలచటానికి తమ సమయాన్ని వెచ్చిస్తున్నారు. నిర్మాత సూర్యదే వర నాగవంశీ మాట్లాడుతూ, టిల్లు స్క్వేర్ కల్ట్ స్టేటస్‌ను అందుకుందని, ఆ దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇపుడు ఈసినిమాను 2024 ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సిద్ధమవుతున్నా మన్నా రు.. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తున్నారు. డిజే టిల్లులో నేహాశెట్టి పోషించిన రాధిక పాత్ర తరహాలో ఈ పాత్ర కూడ గుర్తుండిపోయేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే ఈసినిమా ప్రచార చిత్రాల్లో అనుపమ కన్పిస్తున్న తీరు పెద్ద చర్చనీయాంశమైంది.. మల్లిక్ రామ్ ఈచిత్రానికి దర్శకుడు.. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య సహనిర్మాతగా వ్యవహరిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.



# 'డిటెక్టివ్ తీక్షణ' ఫస్ట్‌సాంగ్ రిలీజ్

యాక్షన్ క్వీన్ డాక్టర్ ప్రియాంక ఉపేంద్ర 50వ చిత్రంగా డిటెక్టివ్ తీక్షణతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఇటీవలే ట్రైలర్ చిత్రంపై మంచి అంచనాలను పెంచేసింది.. త్రివిక్రమ్ రఘు దర్శకత్వంలో నిర్మాతలు గుత్తా ముని ప్రసన్న, ముని వెంకట చరణ్, పురుషోత్తం బి.కోయురు, ఈవెంట్ లింక్స్ ఎంటర్ టైన్‌మెంట్ , ఎస్‌డిసిసి సినీ క్రియే షన్స్ బ్యానర్లపై ఖర్చుకి వెనుకాడకుండా నిర్మించారు.. భయంకరమైన హత్యల నేపథ్యంలో డిటెక్టివ్ తీక్షణ గా ప్రియాంక ఉపేంద్ర ఈ కేసును సాల్వ్ చేయ టానికి ఎంట్రీ ఇస్తుంది.. థ్రిల్లింగ్, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ మేళవింపుతో తెరకెక్కింది.. యాక్షన్ సన్నివేశాల్లో కూడ ప్రియాంక ఉపేంద్ర తన స్టంట్స్‌తో మెప్పిం చారు. తాజాగా శనివారం టీం ఈచిత్రం నుంచి ఫస్ట్‌సింగిల్ రేజ్ ఆఫ్ తీక్షణను విడుదల చేసింది. పాన్‌ఇండియా సినిమాగా తెరకెక్కిన డిటెక్టివ్ తీక్షణను కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, బెంగాలీ, ఒరియా, వంటి ఏడు భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



# సత్యం రాజేష్ 'టెనెంట్' టైటిల్ గ్లింప్స్

కమెడియన్‌గా, నటుడిగా అందివచ్చిన అవకాశాలతో , టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తిం పును , ఇమేజ్‌ను సొంతం చేసుకున్న నటుడు సత్యం రాజేష్, ఇపుడాయన హీరోగా నటించిన మా ఊరి పోలిమేర2 చిత్రం ఈ నవంబర్ 3న గ్రాండ్‌గా విడుదల కాబోతుండగా, తాజాగా ఆయన నటించిన మరో చిత్రం టెనెంట్ టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.. మహాతేజ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపుదిద్దుకుంటున్న ఈ టెనెంట్ చిత్రం మన చుట్టూ జరిగే సంఘటనలకు దగ్గరగా ఉండే ఒక సింపుల్ ఫ్యామిలీ ఎమోసన్ మర్డర్ మిస్టరీ కథగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఆడవాళ్లు తప్పకుండా చూడాల్సి న సినిమా అన్నారు. అద్భుతం చిత్రాన్ని నిర్మించిన మొగుళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇపుడు కాక ఇంకెపుడు చిత్రానికి దర్శకత్వం వహించిన వై.యుగంధర్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తూ, స్క్రీన్‌ప్లే సంభాషణలను కూడ అందించారు. త్వరలోనే మరిన్ని వివరాలను మేకర్స్ తెలియజేయనున్నారు.





న్యూ ఫొటో షూట్
రుహాని శర్మ

# సినిమాలను బతికించండి: దిలీప్ రాజా

మన సినిమాలను మనమే చనిపోయేలా చేస్తున్నామని దర్శకుడు , 'మా ఎపి' వ్యవస్థాపకుడు దిలీప్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు.. అందకే సినిమాలను థియేటర్లకు వెళ్లి చూసి సినిమాలను బతికించాల్సిందిగా ఆయన ప్రేక్షకులకు కోరారు.. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఎపి కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు.. అరచేతిలో సినిమా ఆనందం సెల్‌ఫోన్ల ద్వారా దొరుకుతుంటే సినిమా థియేటర్లకు వెళ్లేప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు.. యువతను మినహాయిస్తే కుటుంబ సభ్యులను వెంటపెట్టుకుని థియేటర్లకు వచ్చి సినిమాలు చూసేవారి సంక్య అధికశాతం కనుమరుగు అవుతున్నారని ఆయన అన్నారు.. 20 మంది ప్రేక్షకులతో సినిమాను ప్రదర్శిస్తే కరెంటు చార్జీలు కూడ రావటం లేదని ఆవేదన చెందారు. పెద్ద హీరోల సినిమాలను ఆయా హీరోల అభిమానులు బతికిస్తున్నారని అన్నారు. ఒకపుడు వెయ్యి రోజులు ఒకే థియేటర్లలో ప్రదర్శించిన సినిమాలు ఉన్నాయని ప్రస్తుతం వారం రోజులు సినిమా ప్రదర్శనకు ఉంటే ఆయా నిర్మాతలు పోయిన జన్మలో చేసుకున్న అదృష్టమేనని వ్యాఖ్యానించారు. చివరకు ఓటిటి కూడ చిన్న సినిమాలను తీసుకోవటానికి నిరాకరిస్తున్నాయని అన్నారు. కథ, కథనం ప్రేక్షకుల ఆదరణ మాత్రమే సినిమాలను పాన్‌ఇండియా స్థాయికి ప్రేక్షకులు పంపిస్తారు కాబట్టితీసిన ప్రతిసినిమాకు పాన్‌ఇండియా బ్రాండింగ్ చేయటం తగదని సూచించారు. అలా కొందరు నిర్మాతలు ప్రచారంచేసుకోవటం ఆత్మ వంచనే అవుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సినిమా పరిశ్రమ అభివృద్ధికి గ్యారెంటీ లేదని అన్నారు. సమావేశంలో నటులు మిలటరీ ప్రసాద్, అమీర్ చౌదరి తది తరులున్నారు.



# 'చిత్రం చూడర' టీజర్

హీరో వరుణ్ సందేశ్ ప్రస్తుతం ఆర్‌ఎస్ హర్షవర్ధన్ దర్శకత్వంలో ధనరాజ్, కాశీ విశ్వనాధ్ ఇతర పాత్రల్లో సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం చూడర. చేస్తున్నారు.. బిఎం సినిమాస్ బ్యానర్‌పై శేషు మారంరెడ్డి బోయపాటి భాగ్యలక్ష్మి నిర్మిస్తున్న ఈసినిమాలో శీతల్ భట్ హీరోయిన్‌గా నటిస్తోంది.. స్టార్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇంటి గోడపై కూర్చున్న వరుణ్ సందేశ్, కాశీవిశ్వనాథ్‌ల సస్పెన్స్ ఫేస్‌లను ప్రజెంట్ చేయటంతో టీజర్ ప్రారంభమవుతుంది.. వరుణ్‌సందేశ్, పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్‌కు వీరాభిమానిగా కన్పించారు.. ధన తుమ్మల సహనిర్మాతగా వ్యవహరి స్తున్నారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు. అల్లరి రవిబాబు, తనికెళ్ల భరణి, రాజా రవీంద్ర, మీనాకుమారి, అన్నపూర్ణమ్మ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# 'అంతరాత్మ' ప్రారంభం

లాండ్ మార్క్ మూవీస్, హైదరాబాద్ టాకీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం అంతరాత్మ. ఈచిత్రం శనివారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నటుడు ఆలీ, ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్‌రెడ్డి, ఎసిపి బాలకృష్ణరెడ్డి, మురళీమోహన్, వినయ్, ఏలూరు దుర్గారెడ్డి, భవాని రెడ్డి పాల్గొన్నారు. కాటసాని



క్లాప్ ఇవ్వగా, బాలకృష్ణరెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఆలీ స్క్రిప్టును అందించారు. ఈసందర్భంగా ఎం.నాగరాజశేఖర్ మాట్లాడుతూ, నలుగురు అమ్మాయిల మధ్య సాగే సస్పెన్ థ్రిల్లర్ అన్నారు. వచ్చేవారం నుంచి షూటింగ్ స్టార్ట్ చేసి సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ కంప్లీట్ చేయాలని ప్లాన్‌చేశామని తెలిపారు. ఎలీనా, లాస్యస్మలీ, తన్వి, శశిరేఖ, జయక్రిష్, సమీర్, అర్జున్, మల్లిక్‌బాబు నటిస్తున్నారు.

# విక్రమ్.. 'తంగలాన్' రిలీజ్ డేట్

చియాన్ విక్రమ్ నటిస్తున్న కొత్త సినిమా తంగలాన్.. ప్రముఖ దర్శకుడు షా రంజిత్ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. పార్వతీ, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్ధ సంఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈసినిమా రూపొం దుతోంది... షా రంజిత్ నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు.. ఈసిని మాను జనవరి 26న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ శనివారం తెలిపారు. పాన్‌ఇండియ స్థాయిలో హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో చియాన్ విక్రమ్ పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్నారు.. విక్రమ్ రా అండ్ రస్టిక్ క్యారెక్టర్‌లో తన నటనతో సర్‌ప్రైజ్ చేయబోతున్నట్టు పోస్టర్ ద్వారా తెలుస్తోంది.. నవంబర్ 1న తంగలాన్ సినిమా టీజర్‌ను రిలీజ్ చేయబోతున్నట్టు యూనిట్ తెలిపింది.



# హరీశ్ శంకర్‌చే 'ప్రేమకథ' ఫస్ట్‌లుక్

కిశోర్ కెస్‌డి , దయా సితెపల్లి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ప్రేమకథ.. ఈచిత్రానిన టాంగా ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి, సినీ వ్యాలీ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. విజయ్ మట్టపల్లి, సుశీల్ నాజపిల్లి, శింగమనల కళ్యాణ్ నిర్మాతలు.. ఉపేందర్ గౌడ్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. శివశక్తి రేడ్ డీ దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రేమకథ సిని మా ఫస్ట్ లుక్‌ను స్టార్ డైరెక్టర్ హరీశ్ శంకర్ రిలీజ్ చేశా రు. ఫస్ట్‌లుక్ బాగుందని, సినిమా సూప ర్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. వైవిధ్యమైన లవ్‌స్టోరీతో నేటితరం యువ ప్రేక్షకులకు నచ్చేలా ఈసినిమాను రూపొందిస్తున్నారు.. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'లింగడు' ప్రేక్షకులకు నచ్చుతుంది

సుధా అర్జున, అంబికా వాణి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం లింగడు. కెఎస్ రవీంద్ర నాయక్ రచన, దర్శకత్వం వహిస్తుండగా, పెండ్లి ప్రభాకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. లింగడు చిత్రం టైటిల్ పస్ట్‌లుక్‌ను ఇటీవల ప్రముఖ నటుడు శ్రీకాంత్ చేతులమీదుగా విడుదల చేసిన సంగతి తెలి సిందే.. ఈచిత్ర దర్శకుడు కెఎస్ రవీంద్ర మాట్లాడారు.. లింగడు చిత్రం మాస్ అంశాలతోపాటు లవ్ ట్రాక్ చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. అవుట్‌పుట్ మాసినిమను కొంతమందికి చూపించటం జరిగిందని, వారి దగ్గర నుంచి చాలా స్పందన వచ్చిందన్నారు.. హీరోహీరోయిన్లు చాలా నాచురల్‌గా నటించారని అన్నారు. నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు.. అవుట్‌పుట్ కూడ చాలా బాగుందన్నారు.



# ఆ కెపాసిటీ ఉందని నమ్ముతున్నా

**సత్యం రాజేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల జంటగా నటిస్తున్న చిత్రం 'మా ఊరి పోలిమేర 2'. గెటప్ శ్రీను, రాకేందు మౌళి, బాలాదిత్య , సాహితీ దాసరి, రవిశర్మ చిత్రం శ్రీను తదితరులు నటిస్తునానరు. గౌరు గుణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందిస్తున్నారు. అనిల్ విశ్వనాథ్ దర్శకుడు.. నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ఈచిత్రం విశేషాలను హీరోయిన్ డాక్టర్ కామాక్షి భాస్కర్ల మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

ఈ చిత్రం పార్ట్1 చూడకపోతే వెంటనే హాట్‌స్టార్‌లోచూడండి.. ఓటిటిలో చూసినవారంతా నవంబర్ 3న థియేర్లలో విడుదల కానున్న మా ఊరి పొలిమేర 2 చూసి కచ్చితంగా ఆశ్చర్యపోతారు.. పార్ట్2లో ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నతంగా ఉంటాయి.. అలాగే క్యాస్టింగ్ కూడా.. ఇది సీక్వెల్ అనగానే కొంతమందికి డౌట్స్ ఉన్నాయి..అయిడే డౌట్ పడనక్కర్లేదు.. ప్రతి 15 నిముషాలకు ఒకసారి థ్రిల్ చేస్తూ ఉంటుంది.. నేను ఇందులో నటిగా చేస్తూనే అసిస్టెంట్ డైరెక్టగా చేశా.. డైరెక్షన్ పాయింట్ ఆఫ్ వ్యూలో నుంచి చూసినపుడు నేను కూడ ఈసినిమా థియేటర్లలో విడుదల చేస్తే బాగుంటుందని అని, అలాంటి కంటె ంట్ ఇందులో ఉందని చెబితే అనిల్‌గారు అంతగా తెలిసిన ఫేస్‌లు ఇందులోలేవు.. రిస్క్ఎందుకని అన్నారు. పార్ట్1ని చూసుకుని పార్ట్2ని థియేటర్లలో రిలీజ్ చేద్దామని అన్నారు. అలా ముందే అనుకున్నాం. మొదటి పార్ట్‌లో చాలా ఓర్పుగా ఉండే పాత్రచేశాను.. అయితే నా పాత్రకు అందులోనూ అన్ని రకాల ఎమో షన్స్ పండించే స్కోప్ ఇచ్చారు.. ఇందులో ఇంకాస్త అగ్రేసివ్‌గా కన్పిస్తాను.. నా పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. డాక్టర్ నుంచి యాక్టర్ అయ్యారని చాలా మంది అంటున్నారు. కానీ నేను యాక్టర్‌ని, డైరెక్టర్‌ని అవ్వాలని అనుకోలేదు.. సైన్స్ అండ్ ఆర్ట్స్ అంటే నాకు ఇష్టం.. క్లాసికల్ డ్యాన్స్ నేనేర్చుకున్నాను.. ఆర్ట్స్‌లో భాగంగా కొన్ని థియేట్రికల్ ఆర్ట్స్ చేయటం జరిగింది.. అపుడు నేను ఇంకో పర్సన్‌లా కూడ చేయగలననే థాట్‌తో యాక్టింగ్‌లోకి వచ్చాను.. నాకు రైటింగ్ చాలా ఇష్టం.. చలంగారి ప్రభావం నాపై ఎక్కువగా ఉంటుంది.. ఇదే ప్రొఫెషన్‌ను కంటిన్యూ చేస్తాను.. నాకు ఆ కెపాసిటీ ఉందని నమ్ముతున్నాను.. ఫీమేల్ డైరెక్టర్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. భవిష్యత్తులో డైరెక్షన్ కూడ నేను చేయవచ్చు. కె.విశ్వనాథ్‌గారి సినిమాలు ఎక్కువగా చూస్తాను. బుక్స్ ఎక్కువగా చదువుతాను.. ఆ బుక్స్ రాసిన వారందరినీ అలాగే ఫీలవుతాను.. కానీ వాళ్లను నేను చూడలేదు.. నాకు తెలిసి అమ్మే నాకు ఇన్‌స్పిరేషన్.. తను నా కోసం చాలా చేసింది.. ఇద్దరం చాలా ఫ్రెండ్లీగా ఉంటాం.. ఈసినిమాకు తను కోప్రొడ్యూసర్‌గా కూడ చేశారు. తదుపరి ప్రాజెక్టుల విషయానికొస్తే, మాన్షన్ హౌస్ మల్లేష్, దూత వంటి సినిమాల్లో చేస్తున్నాను..





# ప్రేమతో వారిని మార్చుకోవాలి

కొంత మంది చిన్నారులు ఇంటికెవరైనా బంధువులు, స్నేహితు లొచ్చినప్పుడు ప్రవర్తన మారుతుంది. అందరి ఎందుట అమ్మని ఎంత మాటైనా వెనుకాడకుండా అనేస్తారు. ఈ మార్పు వారిలో ఎందుకొస్తుందో గుర్తించాలి అంటున్నారు నిపుణులు. ఎదుటివారి ముందు ఎలా ప్రవర్తించాలో, ఎలా మాట్లాడాలో నేర్పించాలి. వీటిని అలవరచాలంటే వారిపట్ల పెద్దవాళ్లు ప్రేమగా, సున్నితంగా ప్రవర్తించాలంటున్నారు.

**చూసి నేర్చుకుంటే..** తోటి పిల్లలు, ఇంట్లో తోబుట్టువులు లేదా తల్లిదండ్రుల ప్రవర్తన చూసి పిల్లలు చాలా నేర్చుకుంటారు. చూసి నేర్చుకోడం మాత్రమే తెలిసే బాల్యాన్ని మంచి అలవాట్లతో నింపే బాధ్యత తల్లిదండ్రులదే. వారెందుట పెద్దవాళ్లు ఒకరినొకరు మాటలతో నిందించుకోవడం, అవమానించుకోవడం వంటివి చేస్తే వారి మనసులో ఆయా వ్యక్తులపై కొన్ని స్థిరమైన అభిప్రాయాలను ఏర్పరుచుకుంటారు. ఎవరైనా వచ్చినప్పుడు తమ మాటల్లో వాటిని ఉపయోగిస్తారు. ఈ సందర్భాల్లో పిల్లలను దండించకూడదు. ఎదుటివారి ముందు వారిని అవమానించకూడదు. ముందుగా ఇంటి వాతావరణం పిల్లలకు అనువుగా ఉందా లేదా ఆలోచించాలి. వారి శారీరక ఎదుగుదల కోసం ఆహారాన్ని ఎలా తినిపిస్తామో, అలాగే వారి మానసికారోగ్యాన్ని పెంపొందించేలా వాతావరణాన్ని కల్పించాలి.

**భయపెట్టి...** కొందరు చిన్నారులేదైనా పొరపాటు చేస్తే క్రమశిక్షణ లేదంటూ వారిని భయపెట్టడానికి పెద్దవాళ్లు చూస్తారు. మరికొందరైతే మరోసారి ఇలా ప్రర్తించావంటే ఇంట్లోంచి గెంటేస్తా అని బెదిరిస్తారు. ఇవన్నీ చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. క్రమశిక్షణ మాట అటుంచి వారు మానసికంగా కుంగుబాటుకు గురవుతారు. ఇది పెద్దవాళ్లపై కోపంగానూ మారే ప్రమాదం ఉంది. దీంతో చదువులో వెనకబడటం, తోటి పిల్లలతో కలిసి ఆడకపోవడం లేదా ఎవరైనా వచ్చినప్పుడు వారి కోపాన్ని ప్రదర్శించడం వంటివి చేస్తారు. చిన్నచిన్న పొరపాట్లు చేసినప్పుడు పిల్లలను దండించడం, భయపెట్టడం కాకుండా ప్రేమగా దగ్గరకు తీసుకొని అది సరైనది కాదని నెమ్మదిగా చెబితే చాలు. క్రమేపీ వారిలో మార్పు కనిపిస్తుంది. ❑

# మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా..

**'భూగర్భ గనులు, తవ్వకాలంటే.. మగవాళ్లే గుర్తుకురావాలా? ఈ రంగంలో అమ్మాయి లెందుకు అడుగుపెట్ట కూడదు? పత్రికా ఇంటర్వ్యూలో ఓ మహిళా శాస్త్రవేత్త అన్నమాటలని ఆ అమ్మాయి మర్చిపోలేకపోయింది. ఆ మాటలే ఆమె కెరియర్‌ని మలుపు తిప్పాయి. కోల్ ఇండియాలో అంకం అఖిల సాహితిని మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా తీర్చిదిద్దాయి. ఆ అనుభవాలని గుర్చి మనం తెలుసుకుందాం.**



అబ్బాయిలకు మాత్రమే.. 2019 వరకూ భూగర్భగనుల్లో ఉద్యోగావకాశాల ప్రకటనలు ఇలానే ఉండేవి. ఇప్పుడిప్పుడే అమ్మాయిలు ఈ రంగంలోకి అడుగుపెడుతూ చరిత్ర సృష్టిస్తున్నారు. మాది జగిత్యాల జిల్లా కొదద కొడిమ్యాల మండలం. నాన్న జనార్దన్ ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ పద్మ.. కొడిమ్యాల మాజీ ఎంపిటిసి సభ్యురాలు. కరీంనగర్‌లో ఇంటర్ అయ్యాక.. కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్‌లో ఇంజినీరింగ్ చదివా. 2022లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ కూడా చేశా. ఇంట్లో వాళ్లని ఒప్పించి ఈ రంగంలోకి రావడానికి కారణం ఓ ఇంటర్వ్యూ.

**ఆమె స్ఫూర్తితో...** చంద్రాని వర్మ ప్రసాద్.. మన దేశంలో మొదటి మహిళా మైనింగ్ ఇంజినీర్‌ఆమె. వాళ్ల నాన్న మైన్ మేనేజర్. దాంతో ఆసక్తి కొద్దీ ఈ రంగంలో డిప్లొమా చేసినా, మహిళ అన్న కారణంతో క్షేత్రస్థాయిలో పనిచేయడానికి అప్పట్లో తనకి అవకాశం ఇవ్వలేదు. దానికోసం ఆమె పెద్ద పోరాటమే చేశారు. ఆ తర్వాత సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైన్స్ అండ్ ఫ్యూయల్ రిసెర్చ్ సెంటర్‌లో సీనియర్ శాస్త్రవేత్తగా స్థిరపడ్డారు. ఆమె ఇంటర్వ్యూ చూసి, నేనూ మైనింగ్‌పై ప్రేమను పెంచుకున్నా. ఇంట్లో చెబితే ఒప్పుకోలేదు. అమ్మాయిలు అడుగుపెట్టని రంగం ఎలా ఉంటుందోనని కంగారు పడ్డారు. కానీ నా ఉత్సాహం చూసి కాదనలేకపోయారు. వేసవిలో ఒకేషనల్ శిక్షణలో భాగంగా బీటెక్ రెండు, మూడు సంవత్సరాల్లో సింగరేణి ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లో 45 రోజుల చొప్పున శిక్షణ అందుకున్నా. ఆ తర్వాత చేస్తే అక్కడే పని చేయాలన్నంత పట్టుదలగా ఉండేదాన్ని. కానీ అప్పటికి దక్షిణాది నుంచి భూగర్భ గనుల్లో పనిచేసే అమ్మాయిలే లేరు. మా ప్రొఫెసర్ల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపించింది.

**కోల్ ఇండియాలో ఉద్యోగం....** ఎంటెక్ చివరి ఏడాది చదువుతుండగానే గేన్‌వెల్ కోమోసేల్స్ సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఆ వెంటనే టాటా స్టీల్‌లో. దాంతో టాటా సంస్థలో చేరి నాలుగు నెలలు పనిచేశా. ఆ తర్వాత కోల్ ఇండియాలో అవకాశం వచ్చింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ సంస్థలో ఉద్యోగం సాధించిన మొదటి అమ్మాయిని. ఇందులో ఎనిమిది విభాగాలు ఉంటాయి. అందులో వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ కంపెనీ ఒకటి. ఇందులో చేరిన మొదటి మహిళా ఇంజినీర్‌ని నేను. ప్రస్తుతం మహారాష్ట్రలోని బల్లార్షాలో భూగర్భ గనుల్లో పనిచేస్తున్నా. నిత్యం సవాళ్లు నిండిన పని ఇది. రోజూ భూగర్భ గనుల్లోకి 3కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలి. మగవాళ్లతో కలిసి పనిచేయాలి. ఎప్పుడైనా ప్రమాదకర వాయువులు వెలువడే అవకాశం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొనే పనిచేసుకోవాలి. కానీ మేమెంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తి. అందుకే సవాళ్లకు వెనుకడుగు వేయను. జనవరిలో నిర్వహించిన కర్మయోగా ప్రారంభ్ కార్యక్రమంలో భాగంగా మాపై చిత్రీకరించిన వీడియోను ప్రధాని నరేంద్రమోడీ ఎదుట ప్రదర్శించారు. అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు కూడా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. మైనింగ్‌లో మన దేశంతోపాటు విదేశాల్లోనూ అమ్మాయిలకు మంచి ఉద్యోగావకాశాలున్నాయి. ❑



# బ్రిస్క్ వాక్ చేస్తున్నారా..



**బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు** ఎలా నడుస్తున్నారన్నది చాలా ముఖ్యం. 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' (సిడిసి) నిబంధన ప్రకారం నిమిషానికి 100 అడుగులు ఉండేలా బ్రిస్క్ వాక్ చేయాలి. దీన్ని కన్నా ఎక్కువ అడుగులతో బ్రిస్క్ వాక్ చేస్తే తప్పుగా బ్రిస్క్ వాకింగ్ చేస్తున్నారని గమనించుకోవాలి.

- నడిచేటప్పుడు చేతులను ఎక్కువగా ఊపుతూ నడుస్తుంటారు. అలా చేస్తే బ్రిస్క్ వాకింగ్ సరిగా చేయడం లేదని అర్థం. చేతులను ఎక్కువగా ఊపడం వల్ల నడక వేగం ఏమీ పెరగదు. అందుకే మీ శరీరం సెంటర్ లైన్‌ని చేతుల కదలికలు దాటకుండా చూసుకోవాలి. బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మోచేతులను 90 డిగ్రీల పొజిషన్‌లో ఉంచాలి. చేతులను బిగదీసినట్టు ఉంచకుండా రిలాక్సిం‌గ్‌గా ఉంచాలి.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు నడుమును అటు ఇటు తప్పుతుంటారు. ఫాస్ట్ రన్నింగ్ చేసేటప్పుడు అలా సహజంగా జరుగుతుంది. కానీ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మాత్రం అలా నడుమును ఇష్టమొచ్చినట్టు అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు తల వంచుకుని నడిస్తే అటు ఇటు ట్విస్టు చేయకూడదు.
- బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు వెన్నుముకను నిటారుగా ఉంచామా లేదా అన్న దానిపై దృష్టిపెట్టాలి. వీపుగూనిగా పెట్టి ముందుకు వంగుతూ నడవొద్దు.
- బ్రిస్క్ వాక్‌లో కాళ్ల కదలికలు కూడా ముఖ్యమే. బొటనవేళ్లు ముందుకుపడేలా అడుగులు వేయాలి. కాలుపైకి ఎత్తి ముందుకు వేస్తూ హిప్ భాగం వద్ద తొడలు ఫ్లెక్సిబుల్‌గా పెట్టుకోవాలి.
- ఏటవాలు ప్రాంతంలో బ్రిస్క్ వాక్ చేసేటప్పుడు పాదాలను బ్యాలెన్స్ చేసుకోవాలి. వీపు భాగం నిటారుగా ఉంచాలి. చిన్న చిన్న అడుగులు వేస్తూ నడక వేగం తగ్గించాలి. మోకాళ్లను కొద్దిగా ముందుకు వంచాలి. ఇలా చేయడం వల్ల కీళ్లపై తక్కువ ప్రభావం పడుతుంది.

బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తు పెట్టుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. ❑


### చెలి చిట్కా



గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# దేవుడికి తగిన సమయాన్ని ఇస్తున్నామా?

'యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాల మంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను' (కీర్తన 27:4). దావీదు మహారాజు రాసిన ఈ కీర్తనలో దేవుడి మందిరంపట్ల ఆయనకున్న ఆసక్తిని, ఆరాధన భావాన్ని మనం గ్రహించవచ్చు. దావీదు ఒక రాజు. ఎన్నో బాధ్యతలు కలిగి ఉండేవి. నిత్యం ప్రజల యోగక్షేమాల్ని చూస్తూ ఉండాలి. శత్రువుల నుంచి తన దేశాన్ని, ప్రజల్ని కాపాడుకోవాలి. ఎన్నో పనుల ఒత్తిడిలు ఉంటాయి. అయినా ఇవేవీ దేవుడి ఆలయానికి వెళ్లేందుకు కానీ, ఆయనను ఆరాధించేందుకు కానీ అడ్డుగా మారలేదు. అవును నిజంగా మనం దేవుడి సన్నిధికి వెళ్లాలి, ఆయనను ఆరాధించాలి అనే దృఢమైన మనసు ఎవరికైతే ఉంటుందో వారు ఆయన సన్నిధికి పరుగులుతీస్తూ వెళ్తారు. ఎన్ని పనులున్నా, పరిస్థితులు అనుకూలించకపోయినా సరే దేవుడి సన్నిధికోసం తపిస్తుంటారు. మనం దేవుడిని ఎంతగా ఘనపరుస్తామో దేవుడు మనల్ని అంతగా ఘనపరుస్తాడు. మనం దేవుడిపై ఎంతటి భయభక్తులు కలిగి ఉంటామో ఆయన కూడా మనపై అంతటి ఆసక్తిని చూపిస్తాడు. 'ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని వణకు ...చుండు ...నో వానినే నేను దృష్టించుచు న్నాను' (యెషయా 66:2). దేవుడి కనుదృష్టి మనపై ఉండాలంటే మనం కూడా ఎప్పుడూ దీనమనసుతో దేవుడిని సేవించడం అలవర్చుకోవాలి. ఆయన వాక్యాన్ని ధ్యానించాలి. 'వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి' (అపొ 2:42).



దేవుడిని విశ్వసించిన మనం నిత్యం ఈ నాలుగు విధానాల్లో ఉన్నప్పుడే మన ఆధ్యాత్మిక జీవితం బాగుంటుంది. తద్వారా దేవుడిని అన్నివిధాలుగా సేవించగలం. ప్రస్తుతం అపవాది మనల్ని దేవుడి సన్నిధిలో ఎక్కువ సమయం గడపకుండా అనేక పనుల భారాన్ని మనపై వేసి, సమయం లేనివిధంగా చేస్తున్నాడు. కాబట్టి దేవుడికి తగిన సమయాన్ని కేటాయించి, ఆయనను సేవిద్దాం. దేవుడు మనకందరికీ అట్టి కృపను దయచేయును గాక..

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# టిక్కా.. టిక్కా.. రుచులు

**రేష్మి, తోపు, కాసుంది ముర్గ్, ముల్తానీ పనీర్.. ఇలా టిక్కాల్లో ఎన్ని వైరైటీలో! దేన్ని చూసినా నోరూరుతుంది. కానీ పెద్ద ప్రహసనంలా ఎక్కువ సమయం పడుతుందంటే.. చేసేందుకు కొంచెం వెనకాడతాం. అందుకే.. సులువుగా పూర్తయ్యే ఈ టిక్కా రకాలు చేసి ఆస్వాదించండి!**


## రాజ్‌మా గలౌటి



**కావలసినవి :...** రాజ్‌మా బీన్స్-కప్పు, బంగాళదుంపలు-2, బ్రెడ్ ముక్కలు-3 చెంచాలు, ఉల్లిపాయ-1, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, పచ్చిమిర్చి-2, పసుపు-అర చెంచా, కాశ్మీరీ రెడ్ చిల్లీ పౌడర్-రెండు చెంచాలు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా-చెంచా చొప్పున, మిరియాల పొడి-అరచెంచా, పుదీనా ఆకులు-కొద్దిగా, కొత్తిమీర తరుగు-చారెడు, వెన్న-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందు రోజు రాత్రి నానబెట్టిన రాజ్‌మా గింజలు, బంగాళదుంపలను ఉడికించాలి. రాజ్‌మాలో నీటిని తీసేసి గ్రైండ్ చేయాలి. బంగాళదుంపల పొట్టు తీసి మెదపాలి. కడాయిలో నూనె కాగాక.. ఉల్లిపాయ ముక్కలు, పుదీనా ఆకులు, అల్లం వెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, మిరియాల పొడి, కారం-వరుసగా వేయాలి. అవి కొంచెం వేగాక గ్రైండ్ చేసిన రాజ్‌మా, బంగాళదుంపల ముద్ద, బ్రెడ్ ముక్కలు వెన్న వేసి రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి దించేయాలి. కాస్త చల్లారనిచ్చి.. కొత్తిమీర తరుగు వేసి మెత్తగా అయ్యేలా కలిపి.. ఆ మిశ్రమంతో గలౌటీలు చేసి, ప్యాన్‌లో వేయిస్తే సరిపోతుంది.

## ఇడ్లీతో..



**కావలసినవి :** ఇడ్లీ పిండి-పావు కిలో,కొత్తిమీర తరుగు-చారెడు, క్యారెట్ తురుము, సన్నగా తరిగిన బీన్స్, పచ్చి బఠాణీలు - ఒక్కో కప్పు చొప్పున, జీలకర్ర పొడి, కారం-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, గరంమసాలా-అరచెంచా, నూనె, ఉప్పు-తగినంత.

**తయారీ :** ఆవిరి మీద ఉడికించి తీసిన ఇడ్లీలు చల్లారాక.. చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అందులో కొత్తిమీర, క్యారెట్ తురుము, బీన్స్ ముక్కలు, ఉడికించిన బఠాణీలు, కారం, ఉప్పు, పసుపు, గరంమసాలా, జీలకర్ర పొడి-వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని నిమ్మకాయ పరిమాణంలో తీసుకుని టిక్కాలుగా చేసకోవాలి. చేతులకు నూనె రాసుకుని చేస్తే.. అతుక్కోకుండా ఉంటాయి. ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి దోరగా వేయించాలి. వాటిని తిరగేసి రెండోవైపు కూడా వేయిస్తే సరి.. ఇడ్లీలు విసుగనిపించినప్పుడు ఇలా చేస్తే అంతా ఇష్టంగా తింటారు.

## మష్రూమ్స్‌తో..



**కావలసినవి :** యోగర్ట్-కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - చెంచా, కాశ్మీరీ కారప్పొడి-రెండు చెంచాలు, గరం మసాలా-చెంచా, మెంతి ఆకుల పొడి-చెంచా, వెన్న-చెంచా, నిమ్మరసం-అర చెంచా, బటన్ మష్రూమ్స్-16, రెడ్ క్యాప్సికం-3, గ్రీన్ క్యాప్సికం-3, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందుగా మష్రూమ్స్‌ను కడిగి సిద్ధం చేసుకోవాలి. రెడ్, గ్రీన్ క్యాప్సికం కొంచెం పెద్ద ముక్కలుగా కోసుకోవాలి. ఒక పాత్రలో యోగర్ట్, అల్లం వెల్లుల్లి ముద్ద, కాశ్మీరీ కారప్పొడి, గరం మసాలా, మెంతి ఆకుల పొడి, ఉప్పు, నిమ్మరసం, మష్రూమ్స్, క్యాప్సికం ముక్కలు వేసి బాగా కలపాలి. అరగంట నానబెట్టి.. మష్రూమ్స్, రెడ్, గ్రీన్ క్యాప్సికంలను పుల్లలకు గుచ్చిర అవెన్‌లో బేక్ చేయాలి. పది నిమిషాల తర్వాత బయటకు తీసి, బ్రష్‌తో కొంచెం వెన్న అద్దితే సరిపోతుంది. ఇవి గ్రీన్ చట్నీతో చాలా బాగుంటాయి.

## పనీర్‌తో...



**కావలసినవి :** బంగాళ దుంపలు-3, పనీర్-కప్పు, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా, జీలకర్ర పొడి, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్, కారం-చెంచా చొప్పున, పుదీనా ఆకులు-చారెడు, కత్తిమీర తరుగు అరకప్పు, మొక్కజొన్న పిండి-అరకప్పు, నిమ్మరసం-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** బంగాళ దుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లులి ముద్ద, పసుపేఉ, కారం, ఉప్పు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ఛాట్ మసాలా, పుదీనా ఆకులు, కొత్తిమీర తరుగు, మొక్కజొన్న పిండి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చిన్న ఉండలుగా తీసుకుని టిక్కాలు చేసి బంగారు రంగు వచ్చేదాకా రెండు వైపులా వేయిస్తే సరి. ఘుమఘుమలాడే పనీర్ టిక్కా రెడీ!

## కాశ్మీరీ పాలక్ మలై ..

**కావలసినవి :** యోగర్ట్, మలై- పావుకప్పు చొప్పున, కాశ్మీరీ కారప్పొడి-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద, మిరియాలపొడి-అర చెంచా, పచ్చిమిర్చి-3, గరం మసాలా-పావు చెంచా, జీలకర్ర పొడి-అరచెంచా, కస్తూరి మెంతి-చెంచా, మొక్కజొన్నపిండి-చెంచా, ఉల్లిపాయ-1, క్యాప్సికం-2, పనీర్-12 క్యూబ్స్, నూనె, ఉప్పు.

**తయారీ :....** మలై, యోగర్ట్, నిమ్మరసం, అల్లం వెల్లుల్లి ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కాశ్మీరీ కారప్పొడి, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి, మెత్తగా నలిపిన కస్తూరి మెంతి, మొక్కజొన్న పిండి, వెన్న, ఉల్లి, క్యాప్సికం ముక్కలు వేసి కలపాలి. అందులో పనీర్ కూడా వేసి చితకకుండా కలిపి అరగంట పాటు నాననివ్వాలి. తర్వాత ఉల్లి, క్యాప్సికం, పనీర్.. ముక్కలను పుల్లలకు గుచ్చి ప్యాన్‌లో కొద్ది నూనెతో వేయించాలి. అంతే వహ్వా అనిపించే కాశ్మీరీ పాలక్ మలై సిద్ధం. ❑



# పెట్రోలియం జెల్లీతో..

చర్మ సంరక్షణలో భాగంగా అనేక సౌందర్య సాధనాలు వాడుతాం. అయితే పెట్రోలియం జెల్లీ రెండు మూడు రకాలుగా ఉపయోగపడుతుంది. మేకప్ తొలగించేందుకు, కనుబొమలను అందంగా మలచుకునేందుకు, పర్ఫ్యూమ్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు పెట్రోలియం జెల్లీని వాడవచ్చు. అదెలాగంటే..

- పెట్రోలియం జెల్లీ పర్ఫ్యూమ్ ప్రైమర్‌గా పనిచేస్తుంది. ఇది పర్ఫ్యూమ్ అణువులను పట్టి ఉంచి ఎక్కువ సమయం పరిమళం నిలిచి ఉండేలా చూస్తుంది. ఫ్లస్ పాయింట్ల 'చెవుల వెనుక, మెడపై భాగం, ముంజేతి) మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసుకున్న తరువాత పర్ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి.
- కళ్ల మీది నల్లటి వలయాలు పోవాలంటే కాటన్ బాల్ లేదా మేకప్ రిమూవర్ ప్యాడ్ మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసి కళ్ల మీద 10 నిమిషాలు ఉంచాలి. దాంతో ఐషాడో కరిగి తొలగించడం సులభం అవుతుంది. అంతేకాదు కళ్ల కింద గీతలు ఏర్పడకుండా చూస్తుంది.
- కాటుక సరిపడా లేనప్పుడు పెట్రోలియం జెల్లీతో కనురెప్పలను అందంగా మార్చేయవచ్చు. క్యూటిప్ అంత పెట్రోలియం జెల్లీ తీసుకొని కాటుక మాదిరి కనురెప్పల మీద దిద్దుకుంటే సరి. ❑



## నేడు ఇంగ్లాండ్‌తో

# భారత్ ఢీ

### లక్నో వేదికగా 2గంటలకు మ్యాచ్ ప్రారంభం

**లక్నో:** 2023 వరల్డ్‌కప్‌లో టీంఇండియా దూసుకుపోతుంది. అడిన 5మ్యాచ్‌లల్లో అన్నింటిలోనూ గెలిచి విజయకేతనం ఎగురవేసింది. ఇక తర్వాతి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లాడ్‌తో నేడు తలపడనుంది. లక్నోవేదికగా మధ్నాహ్నం 2గంటల నుంచి ఈమ్యాచ్ జరగనుంది. ఓటమి ఎరుగకుండా తన ఫామ్‌ను కొనసాగిస్తున్న చేస్తున్న టీమిండియా ఇంగ్లాండ్‌పై గెలుపుకోసం కన్నెసింది. వరోవైపు భారత్‌పై గెలిచి తమసత్తానిరూపించుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తుంది. ఇదిలా ఉంటే ..గాయం కారణంగా ఈమ్యాచ్‌కు కూడా టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా దూరమయ్యాడు. దీంతో ఆతని స్థానంలో సూర్యకుమార్‌ను ఆడించాలనే ఆలోచనతో టీంమేనెజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే .న్యూజిలాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్య ఏమాత్రం ప్రభావం చూపలేదు. అయితే ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో టీంఇండియా ఒకేమార్పుతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. మహ్మద్‌సిరాజ్ ఆడే అవకాశాలు లేకపోవడం..లోక్నోలో స్పిన్‌కు ఎక్కువగా అనుకూలం ఉండటం కారణంగా అతని స్థానంలో వెటరన్ స్పిన్నర్ రవించంద్రన్ అశ్విన్‌ను ఆడించనున్నట్లు తెలుస్తుంది.

# పోరాడి ఓడిన న్యూజిలాండ్



## ఉత్కంఠ పోరులో 5పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ధర్మశాల:** వన్డేప్రపంచకప్‌లో భాగంగాన్యూజిలాండ్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియా ఐదు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టు 49.2ఓవర్లలో 388పరుగులకు ఆలౌటైంది. ఈలక్ష్యచేధనలో కివీస్ నిర్ణీత 50ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 383 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (108: 82బంతుల్లో 8ఫోర్లు, 5సిక్స్‌లు ) సెంచరీ వృధా అయ్యింది. డారిల్ మిచెల్ (54: 51బంతుల్లో 6ఫోరున్ల ,1సిక్స్)తో ఆఫ్‌సెంచరీ చేశాడు.

చివర్లో జేమ్స్ నీషమ్ (58: 39బంతుల్లో 3ఫోర్లు, 3సిక్స్‌లు ) దూకుడుగా ఆడినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. డేవాన్ కాన్వే (28), విల్‌యంగ్ (32), టామ్ లేథమ్ (21), గ్లెన్ పిలిప్స్ (12) మిచెల్ శాంట్నర్ (17) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఆస్ట్రేలియా బోలర్లలో ఆడమ్ జంపా 3, హేజిల్‌వుడ్ 2, కమిన్స్ 2, మ్యాక్స్‌వెల్ ఒకవికెట్ తీశారు. అసీజ్‌కు ఇదిది వరుసగా నాల్గోవ విజయం కాగా .న్యూజిలాండ్‌కు రెండో ఓటమి.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టులో ఓపెనర్ ట్రావిస్‌హెడ్ (109: 67బంతుల్లో 10ఫోర్లు ,7సిక్సులు) సెంచరీ సాధించాడు. కేవలం 59బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి వేగవతంమైన సెంచరీ చేసిన ఓపెనర్‌గా రికార్డు సృష్టించాడు. డేవిడ్ వార్నర్ (81: 65బంతుల్లో 5ఫోర్లు, 6సిక్స్‌లు )మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరూ కలిసి మొదటివికెట్‌కు 175 పరుగులు జోడించారు.

అయితే కివీస్ బౌలర్లు పుంచుకుని వికెట్లు తీయడంతో అసీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. కానీ చివర్లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ (41: 24బంతుల్లో 5ఫోర్లు ,2సిక్స్‌లు), కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (37: 14బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సులు )దూకుడుగా ఆడారు. ఇంగ్లీష్ (38), మిచెల్ మార్ష్ (36) పర్వాలేదనిపించారు. స్టీవ్ స్మిత్ (18), మార్నస్ లబుషేన్ (18) విఫలమయ్యారు. కివీస్‌బౌలర్లలో బౌల్ట్ 3, గ్లెన్ పిలిప్స్ 3, మిచెల్ శాంట్నర్ 2, మ్యాట్ హెన్రీ, జేమ్స్ నీషమ్ చెరో వికెట్ తీశారు.

# ప్రపంచకప్‌లో మరో సంచలనం

### బంగ్లాదేశ్‌పై నెదర్లాండ్స్ గెలుపు

### 87 పరుగుల తేడాతో ఘనవిజయం



**కలకత్తా:** భారత్ వేదికగా జరుగుతన్న వన్డే ప్రపంచకప్ సంచలనాలకు నెలవుగా మారింది. ఈమెగా టోర్నిలో నెదర్లాండ్స్ మరోజట్టుకు షాకిచ్చింది. మొన్న సౌతాఫ్రికాను ఓడించిన నెదర్లాండ్ నేడు బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. శనివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్‌వేదికగా జరిగిన మ్యాచ్‌లో 87పరుగుల తేడాతో విజయం సాధించింది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ జట్టు 42.2 ఓవర్లలో 142పరుగులకు ఆలౌటైంది. బంగ్లా బ్యాటర్లలో మెహిదీ హసన్ మిరాజ్ (35: 40బంతుల్లో 5ఫోర్లు, 1సిక్స్ )ఫర్వాలేదనిపిచ్చాడు. మమ్మాదుల్లా (20), ముస్తాఫిజుర్ రెహమాన్ (20), మహేదీ హసన్ (17), తాంజిద్ హసన్ (15) రెండు అంకెల స్కోరు సాధించారు. లిటన్‌దాస్ (3), నజ్ముల్ హుస్సేన్ శాంటో (9), కెప్టెన్ షకీబ్ అల్ హసన్ (5), ముష్పికర్ రహీమ్ (1)లు విఫలం కావడంతో బంగ్లాదేశ్‌జట్టుకు ఓటమి తప్పలేదు. నెదర్లాండ్స్ బౌలర్లలో పాల్‌వాన్ మీకెరెన్ నాలుగు వికెట్లు తీశాడు. బాస్‌లీడే రెండు వికెట్లు పడగొట్టాడు. లోగాన్ వాన్‌బీక్, అర్యన్ దత్, కోలిన్ అకెర్మాన్ తలా ఒక వికెట్ తీశారు.

**రాణించిన కెప్టెన్ స్కాట్‌ఎడ్వర్డ్స్...**

టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ నిర్ణీత 50ఓవర్లలో 229 పరుగులలకు ఆలౌటైంది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (68: 89బంతులోన్ల 6ఫోర్లు)తో హాఫ్ సెంచరీ చేశాడు. వెస్లి బరేసి 41, సిబ్రాండ్ ఎంగెల్‌బ్రెచ్ట్ 35, లోగాన్‌వాన్ బీక్ 23పరుగులు చేశారు. అయితే నెదర్లాండ్ బ్యాటింగ్ మొదట్లో స్వల్ప వ్యవధిలోనే రెండు షాకులు తగిలాయి. 4పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో అకెర్మాన్ (15)తో జట్టుకట్టిన బరేసి నిలకడగా ఆడి ఇన్నింగ్ చక్కదిద్దాడు. ఈక్రమంలో హాఫ్‌సెంచరీ దిశగా సాగుతున్న బరేసిని ముస్తాఫిజుర్ పెవిలియన్‌కు పంపాడు. తరువాతి ఓవర్‌లోనే షకీబ్‌బౌలింగ్‌లో అకెర్మాన్ ఔటయ్యాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహమాన్, షోరిపుల్ ఇస్లాం, మహేదీ హసన్, తస్కిన్ అహ్మద్‌లు తలా రెండు వికెట్లు తీశారు. కెప్టెన్ షకీబ్ ఓవికట్ పగగొట్టాడు.

# 'మాకు రూ.20 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం'..

### ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు

**ముంబై, అక్టోబరు 28:** ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు రావడం కలకలం రేపింది. అంబానీ కంపెనీకి చెందిన ఓ ఇ-మెయిల్ ఐడికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. 'మా దగ్గర మంచి షూటర్లున్నారు. రూ.20కోట్లు ఇవ్వకపోతే చంపేస్తాం' అని ఆ మెయిల్‌లో ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో, ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన ముంబై గాయ్‌దేవీ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. షాదాబ్ ఖాన్ అనే వ్యక్తి నుంచి ఆ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతేడాది కూడా అంబానీ కుటుం బానికి ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హార్‌కిసాన్ దాస్ ఆసుపత్రికి బెదిరింపు ఫోన్ వచ్చింది. ఆసుపత్రిని పేల్చేస్తామని, అంబానీ కుటుంబాన్ని చంపేస్తామని నిందితుడు బెదిరించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.



2021లో అంబానీ నివాసం ఆంటిలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓ స్కార్పియో కారును నిలిపి ఉంచడం సంచలనం సృష్టించిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన వారం రోజులకే స్కార్పియో యజమాని మన్‌సుఖ్ హీరేన్ అనుమానాస్పద రీతిలో చనిపోయారు. ఈ కేసులను తొలుత ఇన్‌స్పెక్టర్ సచిన్ వాజే దర్యాప్తు చేపట్టగా, తర్వాత ఆయనే ప్రధాన సూత్రధారిగా తేలడం విశేషం. దీంతో ఎన్ఐఏ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ ఘటన తర్వాత నుంచి ముఖేష్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వమే భద్రత కల్పిస్తోంది.

# ఐపిఒకు 'హోసనా కన్జుమర్' లిమిటెడ్

**ముంబై, అక్టోబరు 28:** ఇటీవల వరుస ఐపిఒలకు కొద్దిగా విరామం వచ్చింది. అయితే ఈ గ్యాప్ తర్వాత మార్కెట్లోకి కొత్త కంపెనీ ఐపిఒ ఈ నెలలో ప్రారంభం అవుతోంది. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్ల కన్ను ఇప్పుడు దీనిపై పడింది. వినియోగదారులకు నేరుగా ఉత్పత్తులను విక్రయించే మామాఎర్త్ మాతృ సంస్థ హోసనా కన్జుమర్ లిమిటెడ్ తన ఐపిఒతో ఈ నెల మార్కెట్లోకి వచ్చేస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఈ ఐపిఒ అక్టోబరు 31న తెరవబడుతోంది. నవంబరు 2న ఐపిఒ క్లోజ్ అవుతున్నప్పటికీ అక్టోబరు 30న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడనున్నట్లు సెబి ఫైలింగ్స్ ప్రకారం వెల్లడైంది. ఈ ఐపిఒలో రూ.365 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఫ్రెష్ ఇష్యూ ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఇదే క్రమంలో 41.25 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఇది గతంలో విక్రయించాలనుకున్న 46.82 మిలియన్ షేర్ల కంటే తక్కువ కావడం విశేషం. ఐపిఒ కోసం కంపెనీ మార్కెట్ రెగ్యులేటరీ సెబీ వద్ద డిసెంబరు 2022లోనే ముసాయిదా సమర్పించినప్పటికీ, ఆగస్టు 2023లో దీనికి సంబంధించిన అనుమతులు వచ్చాయి. కంపెనీ తన షేర్ల



ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని నిర్ణయించింది. కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్ లిస్టింగ్ నవంబరు 10నఉంటుందని తెలిసింది. ఈ కంపెనీని 2016లో భార్యాభర్తలు వరుణ్-గజల్ అలఘ్ కలిసి స్థాపించారు. అయితే 2022లో కంపెనీ యూనీకార్న్‌గా గుర్తింపుపొందింది. తాజా ఐపిఒ ద్వారా చాలా మంది పెట్టుబడి దారులు కంపెనీలో తమ వాటాలను విక్రయించాలని చూస్తున్నారు. తాజా ఐపిఒలో కంపెనీతన ఉద్యోగులకు కోటి రూపాయలు విలువైన షేర్లను రిజర్వ్ చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే బ్యూటీ, బేబీకేర్, స్కిన్‌కేర్ ఉత్పత్తులను తయారుచేసి నేరుగా వినియోగదారులకు విక్రయిస్తోంది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, అక్టోబరు 28:** బంగారం ధరలు భగ్గున మండిపోతున్నాయి. ప్రపంచ పరిస్థితులతో అనూహ్యంగా యూటర్న్ తీసుకున్న గోల్డ్ ధరలు భారతీయ కొనుగోలుదారులను నిరాశకు గురిచేస్తున్నాయి. 22 క్యారెట్ల పసిడి ధరలు శనివారం 10 గ్రాములకు రూ.600 పెరిగాయి. దీంతో దేశంలోని ప్రధాన



నగరాల్లో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,550, ముంబైలో రూ.57,400, ఢిల్లీలో రూ.57,550, కోల్‌కతాలో రూ.57,400, కేరళలో రూ.57,00, పుణెలో రూ.57,400, వడోదరలో రూ.57,450, జైపూర్‌లో రూ.57,550, కోయంబత్తూరులో రూ.57,550, నాసిక్‌లో రూ.7,430, మైసూర్‌లో రూ.57,400, గురుగామ్‌లో రూ.57,550, బళ్లారిలో రూ.57,400, నోయిడాలో రూ.57,550 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములకు రూ.660 మేర పెరిగింది. దీంతో చెన్నైలో రూ.62,780, ముంబైలో రూ.62,620, ఢిల్లీలో రూ.62,770, కోల్‌కతాలో రూ.62,620, కేరళలో రూ.62,620, పుణెలో రూ.62,620, వడోదలో రూ.62,670, జైపూర్‌లో రూ.62,770, కోయంబత్తూరులో రూ.62,780, నాసిక్‌లో రూ.62,650, మైసూరులో రూ.62,620, గురుగామ్‌ల రూ.62,770, బళ్లారిలో రూ.62,620, నోయిడాలో 62,770 రూపాయలుగా ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర 57,400 రూపాయలు, 24 క్యారెట్ల గోల్డ్ రేటు 62,620 రూపాయల వద్ద కొనసాగాయి. ఇక వెండి ధరలు కేజీకి 77,500 రూపాయలుగా ఉంది. ప్రస్తుతం ఉన్న స్థితిలో చాలా మంది బంగారం కొనాలా, వాయిదా వేసుకోవాలా అనే అయోమయంలో ఉన్నారు. యుద్ధ భయాలు కొనసాగుతున్న వేళ మరింత కాలం బంగారంలో పెట్టుబడులకు సరైన సమయం కాదని తెలుస్తోంది.

# '70 పని గంటల' వ్యాఖ్యను స్వాగతించిన జిందాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పనిచేయాల్సి న అసవరం ఉందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వ్యక్తం చేసిన అభిప్రాయంపై పలువురు ప్రముఖులు స్పందిస్తున్నారు. జెఎస్ డబ్ల్యూ చైర్మన్ సజ్జన్ జిందాల్ నారాయణమూర్తి అభిప్రాయానికి సాను కూలత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని రోజుకు 14 నుంచి 16 గంటలు పనిచేస్తారని వెల్లడించారు. 'నారాయణ మూర్తి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఆయన మాట్లాడింది అంకితభావం గురించి. మనమంతా గర్వపడేలా 2047లో భారత్‌ను సూపర్‌పవర్‌గా మార్చాలి. వేగంగా అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశానికి వారానికి ఐదు రోజుల పని విధానం అవసరం లేదు. మన ప్రధాని మోడీ రోజూ 14 నుంచి 16 గంటలు పనిచేస్తున్నారు. నా తండ్రి రోజుకు 12 నుంచి 14 గంటలు సంస్థ ఎదుగుదలకు కేటాయించేవారు. నేను 10 నుంచి 12 గంటలు పనిచేస్తున్నా' అని జిందాల్ అన్నారు. మోడీ గతంలో చెప్పిన విషయాన్ని ఉదహరించారు. 'మన పనలో ఆనందాన్ని, దేశ అభివృద్ధిని చూడాలి. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన పరిస్థి తులు, సవాళ్లు భిన్నమైనవి. ఆ దేశాల ప్రజలు వారానికి నాలుగు నుంచి ఐదు రోజులు పనిచేస్తున్నారు. వారి ముందు తరాలు సుదీ ర్ఘంగా పనిచేయడమే అందుకు కారణం. అందుకే వేరే దగ్గరి వర్క్ వీక్‌ను మనకు ప్రమాణంగా చూడలేం. భారత్‌కున్న అతిపెద్ద సానుకూలత యువతే. అందుకే భారత్‌కు సూపర్ పవర్ హోదా కోసం యువత విశ్రాంతి కంటే పనికే ప్రాధాన్యత ఇవ్వాలి. మనం పురోగతి చెందుతుంటే, వాటంతట అవే సౌకర్యాలు కూడా వస్తాయి. 2047 నాటికి దేశ యువత మన త్యాగాల ప్రయోజనాలను పొందుతారు' అంటూ అధిక పనిగంటల ప్రాముఖ్యతను జిందాల్ వివరించారు.



## వాణిజ్యం

# ప్రైవేటు బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశం

**ముంబై, అక్టోబరు 28:** బోర్డులో ఎండీ, సిఇఒతోపాటు ఇద్దరు హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రైవేటు బ్యాంకులు, విదేశీ బ్యాంకుల సబ్సిడరీలను ఆర్‌బిఐ కోరింది. వారసత్వ బదిలీకి వీలుగా ఈ సూచన చేసింది.



బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న సంక్లిష్టతల నేపథ్యంలో ప్రస్తుత, భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా సమర్థవంతమైన సీనియర్ మేనేజ్‌మెంట్ బృందం అవసరమని గుర్తు చేసింది. 'ఇలాంటి సమర్థవంతమైన బృందాన్ని ఏర్పాటుచేయడం వల్ల నాయకత్వ బదిలీకి కూడా సాయపడుతుంది. ఎండీ, సిఇఒలకు సంబంధించి గరిష్ట వయసు నిబంధనల అమలుకు వీలు కల్పిస్తుంది' అని ఆర్‌బిఐ తన తాజా ఆదేశాల్లో పేర్కొంది. కార్యకలాపాల స్థాయి, వ్యాపారం, సంక్లిష్టతలు, ఇతర అంశాల ఆధారంగా బోర్డులో గరిష్టంగా ఎంత మంది హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండాలనే అంశాన్ని బ్యాంకుల బోర్డులు నిర్ణయించుకోవచ్చని పేర్కొంది. హోల్‌టైమ్ డైరెక్టర్లకు సంబంధించి ప్రస్తుత బ్యాంకు బోర్డులు కనీస అవసరాలకు అనుగుణంగా లేవంటూ, ఇక్కడినుంచి నాలుగునెలల్లోగా హోల్ టైమ్ డైరెక్టర్ల నియామకం విషయమై ప్రతిపాదనలను సమర్పించాలని కోరింది.

# వన్‌ప్లస్, రెడ్‌మీ స్మార్ట్‌టివిల విక్రయాలు బంద్!

**ముంబై, అక్టోబరు 28:** చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలు వన్ ప్లస్, రెడ్‌మీలు భారత్‌లో తమ స్మార్ట్‌టివిల ఉత్పత్తి, అమ్మకాలను నిలిపి వేయనున్నట్లు ఒక నివేదిక పేర్కొంది. దీనికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే కంపెనీల అధికారులు ఈ విషయంపై ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. పరిశ్రమ వర్గాలు పేర్కొన్న దాని ప్రకారం, ఇండియాలో స్మార్ట్ టెలివిజన్ విభాగంలో ఈరెండు కంపెనీలు కూడా మంచి మార్కెట్‌ను కలిగి ఉన్నాయి. అయి నా కూడా తమ ఉత్పత్తి, అమ్మకాలను నిలిపివేయాడానికి నిర్ణయించుకున్నాయని తెలిపాయి. మొదటగా భారత్‌లో స్మార్ట్ ఫోన్ విభాగంలో అడుగుపెట్టిన వన్‌ప్లస్, రెడ్‌మీ కంపెనీలు స్మార్ట్‌టివి విభాగంలోకూడా బాగారాణిస్తున్నాయి. 2022లో కౌంటర్ పాయింట్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం, వన్‌ప్లస్ గత సంవత్సరం వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌టివి బ్రాండ్‌లలో ఒకటి. మరోవైపు షావోమీ కూడా 2022లో దేశంలో స్మార్ట్‌టివిల మార్కెట్లో మెరుగైన స్థానంలో ఉంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్ వంటి స్ట్రీమింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ టివిలకు కూడా ఎక్కువగా గిరాకీ ఉంది. ఈ సమయంలో రెండు కంపెనీలు కూడా భారత్‌నుంచి నిష్క్రమించడం అతి పెద్ద విషయం.



స్మార్ట్‌టివిల విభాగంలో భారత్ నుంచి వైదొలగిన ప్పటికీ స్మార్ట్‌ఫోన్ల విభాగంలో మాత్రం ఉత్పత్తి, అమ్మకాలను కొనసాగించనున్నాయని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.